సమావేశము – VII
వాల్యూము – 2
నెం. 1

వెల : రూ. 28-00
18 మార్చి, 2017
శనివారం,
(శక సం. 1938,
ఫాల్గుణం – 27)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

I. ప్రశ్నోత్తరాలు ... 1

II. సభా కార్యక్రమం : ... 18
1. ప్రత్యేక ప్రస్తావన

III. సాధారణ చర్చ :
1. 2017-18 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ. ... 19
2. 2017-18 సంవత్సరపు బడ్జెట్ పై సాధారణ చర్చకు ఆర్థిక మంత్రి గారి ప్రత్యుత్తరం. ... 50

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఏడవ సమావేశము – ఆరవ రోజు)

## శుక్రవారం, మార్చి 18, 2017

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. ప్రశ్నోత్తరాలు

మిస్టర్ ఛైర్మన్: సభకు నమస్కారం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం. క్వశ్చన్ నెం.2062ను సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది.

### హైదరాబాదు నగరంలో కల్తీ పాలు

ప్రశ్న నెం 1886 (32)

డా. పల్లా రాజేశ్వర రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) హైదరాబాదు నగరంలోని సాధారణ పౌరులకు కల్తీ పాలు సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ కల్తీని నియంత్రించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి) :– (అ) లేదండీ.

(ఆ) ఎఫ్ఎస్ఎస్ చట్టంలోని నిబంధనల క్రింద విశ్లేషించడం కోసం గత మూడు సంవత్సరాలుగా వివిధ బ్రాండులకు సంబంధించిన మొత్తం **123** నమూనాలను సేకరించడమయింది. అందులో **16**నమూనాలు ఎఫ్ఎస్ఎస్ చట్టం క్రింద ఉన్న ప్రమాణాలను అనుసరించడం లేదని కనుగొనడమయింది. **2006**, ఎఫ్ఎస్ఎస్ చట్టంలోని నిబంధనల క్రింద కేసులను నమోదు చేయడమయింది.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం–వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, 2006 Food Safety and Standardization Authority of India యాక్ట్ ప్రకారం కాకుండా దానికి భిన్నంగా భారతదేశంలో పాలు మరియు పాల ఉత్పత్తులలో 68 శాతం కల్తీ జరుగుతున్నాయి. హైదరాబాదులో కూడా పాల కల్తీ 68 శాతం వరకు జరుగుతోంది. బిడ్డ పుట్టినది మొదలు చనిపోయే దాకా ఈ పాలను ఉపయోగిస్తాము. అంతటి ప్రాముఖ్యం ఉన్న పాలను కల్తీ చేయడం సమంజసం కాదు. ఈ పాలలో కెమికల్స్ మొదలగు వాటిని కలపడం ద్వారా పాలు చాలా ప్రమాదకరమైనవిగా మారాయి. ఆ కల్తీని కనిపెట్టడానికి అధునాతన యంత్రాలు మన దగ్గర లేవు. పార్లమెంట్ సమావేశాలలో 40 నిమిషాలలో పాల కల్తీని కనిపెడుతున్న అధునాతన యంత్రాలు వచ్చాయని చెప్పారు. అలాంటి యంత్రాలను మనం కూడా సమకూర్చుకోవడం జరిగిందా? మన రాష్ట్రంలోనే కాకుండా ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా, బెంగాల్ రాష్ట్రాలలో దాదాపు 87 శాతం పాల కల్తీ జరుగుతుంది. అందువల్ల వారు కొత్త చట్టాలను రూపొందించుకున్నారు. ఒక వ్యక్తి పాల కల్తీ జరిగిందని సుప్రీంకోర్టులో కేసు వేస్తే అన్ని రాష్ట్రాలలో కూడా ఇప్పుడు ఉన్న చట్టాలు పనికిరావడం లేదని, అవసరమైతే జీవిత ఖైదు విధించే విధంగా కొత్త చట్టాలను రూపొందించుకోమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అటువంటి కొత్త చట్టాలను మన రాష్ట్రం రూపొందించిందా? రూపొందించే ప్రయత్నం చేస్తోందా? డిమాండ్‌కు తగినట్లు సప్లై లేని కారణంగా కల్తీ చర్యలకు పాల్పడుతున్నారు. కాబట్టి, పాడి అభివృద్ధి కోసం పాడి రైతులకు చెందే విధంగా రూ.4ల సబ్సిడీని ఇస్తోంది. ప్రభుత్వం, పశు సంవర్ధక శాఖకు సంబంధం ఉంది పాడి అభివృద్ధి కోసం ఎటువంటి ప్రయత్నాలను చేపడుతోంది. వాటికి సంబంధించిన వివరాలను తెలపాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, పాల కల్తీ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు

తెలియజేస్తున్నాను. మానవులు తినే ఆహార పదార్థాలలో పాలకు అత్యంత ప్రాధాన్యం ఉంది. పాలు పిండిన వెంటనే 3 గంటలలో వాడకం జరగాలి. అలా కాకపోతే చెడిపోతాయి. పాలు చెడిపోకుండా ఉండటానికి అనేక రకాల ప్రిజర్వేటివ్స్‌ను కలపడం జరుగుతుంది. ఈ ప్రిజర్వేటివ్స్ రెండు రకాలు. ఒకటి పర్మిట్ ప్రిజర్వేటివ్స్, రెండు పర్మిషన్ లేని ప్రిజర్వేటివ్స్. పాలలో వెన్న, మీగడ తీసివేసి మరలా కెమికల్స్‌తో కూడిన వాటిని కలిపే ప్రయత్నం చేస్తూ ఉంటారు. ఇండియాలో Food Safety and Standardization Authority of India యాక్ట్ ప్రకారం పాలు ఏ విధంగా ఉండాలి, ఎంత శాతం వెన్న ఉండాలి, ఎంత శాతం మీగడ ఉండాలి మొదలగు నిబంధలను తెలుపుతుంది. పాలను చిన్న పిల్లలు, పెద్దవారు, స్త్రీలు అందరూ వాడుతారు కాబట్టి పాలను కల్తీ చేయరాదు. స్టాండర్స్ ప్రకారం పాలను సరఫరా చేయాలి. పాలు లేకుండా గడవని రోజు ఉండదు. దానిని బేస్ చేసుకొని కల్తీ పాలను విక్రయిస్తున్నారు. కల్తీని కనిపెట్టడానికి కొంత మంది Food Inspectors, శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ ఉంటారు. అధునాతన పరికరాలను ఉపయోగించి కల్తీని కనిపెట్టాలి. అదే విధంగా తనిఖీ అధికారులకు ప్రత్యేకంగా శిక్షణను ఇప్పించాలి. గ్రామాల నుండి పాలు పట్టణాలకు సప్లై చేసేటప్పటికి చెడిపోతాయి కాబట్టి, కోల్డ్ స్టోరేజ్‌లు ఉండే విధంగా వాహనాలను తయారు చేయించుకొని వాటి ద్వారా పాలను సరఫరా చేయాలి. కల్తీ చేసేవారిని పీడీ యాక్ట్ క్రింద జైలుకు పంపించాలని కోరుతున్నాను.

శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయ నియోజకవర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, పాలను ప్రతి కుటుంబం తప్పనిసరిగా ఉపయోగిస్తుంది. పాలతోపాటు నిత్యావసర వస్తువులైన కారం, పసుపు, అల్లంపేస్టు, మసాల పౌడర్స్, గోధుమపిండి మొదలగు అన్ని పదార్థాలలో కల్తీ జరుగుతోంది. దీని మీద ముఖ్యమంత్రిగారు స్పెషల్ ఫోకస్ పెడితేనే దీనిని నియంత్రించడం జరుగుతుంది. కొత్తగా చట్టాలను రూపొందించి కల్తీ చేసిన వారి మీద కఠిన చర్యలు ఉండేటట్లుగా అంటే జీవితాంతం జైలులోనే ఉండే విధంగా చట్టాలను తీసుకురావాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య. గతంలో కూడా దీని మీద చర్చ జరిగింది. మార్కెట్లో కల్తీ పాలు, కల్తీ కారం ఈ విధంగా కల్తీ లేని వస్తువులను ఏరుకునే పరిస్థితులు ఉన్నాయి. కల్తీ నిరోధక చట్టం ప్రకారం అందరూ సభ్యులు చెప్పినట్లుగా ఒక ఏకగ్రీవ తీర్మానం చేసి, దానిని క్యాబినెట్‌లో పెట్టి కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని సరిచేసి కఠినతరంగా శిక్షలు ఉండేటట్లుగా చేస్తే తప్ప ఈ ప్రమాదం నుండి బయటపడలేము. తప్పు చేస్తే డైరెక్ట్‌గా జైలుకు వెళ్లే విధంగా చట్టాలను తీసుకురావాలి. హోం మినిస్ట్రీ, హెల్త్ మినిస్ట్రీ, 5 రకాల శాఖల వారితో, నిపుణులతో అందరూ ఆలోచించి తగిన విధంగా కేంద్ర, రాష్ట్ర చట్టాలలో మార్పులను తీసుకొచ్చి ప్రజలను కాపాడాలని కోరుతున్నాను.

డా.సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ చెప్పింది వాస్తవం. 2006 Food Safety and Standardization Authority of India యాక్ట్ కఠినతరంగా లేదన్నది వాస్తవం. చట్టాన్ని కఠినతరంగా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. నివేదికలను తయారు చేసి వాటిని కేంద్రప్రభుత్వానికి కూడా పంపించే ఏర్పాట్లు చేస్తామని తెలియజేస్తున్నాను. తగిన మార్పులు చేసేటట్లుగా చూస్తామని తెలియజేస్తున్నాను. తనిఖీ నిరోధక అధికారుల సంఖ్య తక్కువగా ఉంది. 23 మంది తనిఖీ అధికారులను భర్తీ చేయడానికి తగు ప్రయత్నాలు చేస్తున్నాము. వారిని నియమిస్తే ఈ సేవలను అందించడం సులభతరమవుతుంది. గౌరవ డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పినట్లుగా అధునాతన యంత్రాలను కూడా తెప్పించే ఏర్పాట్లు చేస్తామని తెలియజేస్తున్నాను. సప్లై తక్కువగా ఉండి కల్తీలకు పాలుపడుతున్నారన్న విషయాన్ని అడిగారు దీనికి సంబంధించి పాడి రైతులకు చెందే విధంగా రూ.4ల సబ్సిడీలను ఇవ్వడం జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలలో పాడి రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చే విధంగా డెయిరీ పరిశ్రమలను ప్రోత్సహించడం జరుగుతోంది. గౌరవ సభ్యులందరూ చెప్పినట్లుగా ఇది చాలా ముఖ్యమైన సమస్య. కొన్ని చోట్ల కల్తీ జరుగుతుందని తెలిసి తనిఖీలు చేయడం జరిగింది. అవి పాజిటివ్ రిపోర్ట్సు వచ్చాయి. అయితే కల్తీ చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించడానికి, చట్ట పరంగా కొన్ని మార్పులు తీసుకురావడానికి మా శాఖ పరంగా కూడా చర్యలు చేపడతామని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న నెం. 1865ని సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది. ప్రశ్న నెం. 2090 హోం మంత్రిగారు, సభ్యులు వచ్చిన తరువాత టేకప్ చేయడమవుతుంది. ప్రశ్న నెం. 2066ని సభ్యుల కోరిక మేరకు వాయిదా వేయడమైనది.

## DIALYSIS UNITS IN GOVERNMENT HOSPITALS

Q.No.1997 (36)

Sri Bodakunti Venkateswarlu, MLC, Sri Balasani Laxminarayana, MLC, Sri Vullolla Gangadhar Goud, MLC:- Will the Minister for Medical & Health be pleased to state:

(a) Whether it is a fact that all Government hospitals in the State have been provided with dialysis Units; and

(b) If so, the details thereof?

HON'BLE MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE (DR. C. LAXMA REDDY):- (a) No.

The Government has permitted for establishment of 34 New Dialysis Centres under PPP mode in identified TVVP hospitals, Already 7 dialysis centres are running under PPP mode.

(b) Details at Annexure- I

**ANNEXURE – I**

At present Dialysis Units are functioning under PPP mode at following hospitals under Telangana State.

1. Osmania General Hospital, Hyderabad (M/s B. Brown India Pvt. Ltd)

2. Gandhi General Hospital, Secunderabad (M/s B. Brown India Pvt. Ltd)

3. MGM Hospital, Warangal (M/s B. Brown India Pvt. Ltd)

4. Government General Hospital, Nizamabad (M/s B. Brown India Pvt. Ltd)

5. District Hospital, King Koti, Hyderabad (M/s Bhagwan Mahavir Jain Relief Foundation Trust)

6. District Hospital, Khammam (M/s Nephro Care Health Services Pvt. Ltd.)

7. District Hospital, Mahaboobnagar (M/s B. Brown India Pvt. Ltd)

Government in G.O.R.T. No. 803, HM & FW (B2) Dept., dt. 18.12.2015 has permitted the TVVP for establishment of Dialysis Units in 20 identified hospitals as mentioned below;

1. District Hospital, Tandur, Vikarabad/ RR District

2. Area Hospital, Vanasthalipuram, Shamshabad Dist.

3. District Hospital, Sangareddy, Sangareddy District.

4. Area Hospital, Siddipet, Siddipet District.

5. Area Hospital, Medak, Medak District.

6. Area Hospital, Mancherial, Mancherial District.

7. Area Hospital, Nirmal, Nirmal District.

8. RIMS, Adilabad.

9. CHC, Utnoor, Adilbad District.

10. District Hospital, Nalgonda, Nalgonda District.

11. Area Hospital, Suryapet, Suryapet District.

12. Area Hospital, Bhadrachalam, Bhadradri Kothagudem District.

13. CHC, Eturunagaram, Professor Jayashankar District

14. Area Hospital, Mahaboobabad, Mahaboobabad District.

15. District Hospital, Karimnagar, Karimnagar District.

16. Area Hospital, Jagityal, Jagityal District.

17. Area Hospital, Gadwal, Gadwal District.

18. Area Hospital, Nagarkurnool, Nagarkurnool District.

19. Area Hospital, Wanaparthy, Wanaparthy District.

20. Area Hospital, Kamareddy, Kamareddy District.

Further, the Government in G.O. Ms. No. 525, HM & FW (B2) Dept., dt. 11.08.2016 has permitted the TVVP for establishment of Dialysis Units in 14 identified hospitals as mentioned below;

1. Area Hospital, Sircilla, Rajanna Sircilla District

2. Area Hospital, Godavarikhani, Peddapalli District

3. Area Hospital, Jangaon District

4. CHC Narsampet, Warangal Rural District

5. Area Hospital, Kothagudem, Bhadradri Kothagudem District

6. CHC, Sathupalli, Khammam District

7. Area Hospital, Miryalguda, Nalgonda District

8. Area Hospital, Huzurnagar, Suryapet District

9. CHC, Vikarabad, Vikarabad/ R.R. District

10. CHC, Maheshwaram, Shamshabad District

11. Area Hospital, Malakpet, Hyderabad

12. Area Hospital, Zaheerabad, Sangareddy District

13. Area Hospital, Banswada, Kamareddy District

14. Area Hospital, Bodhan, Nizamabad District

Tenders were called by TSMSIDC, Hyderabad for establishment of Dialysis Units from manufacturers associated with service providers. But no bidder has participated in the bid with above conditions and only Service Providers have directly quoted the Bid. A Writ Petition was filed by M/s Nephro Care Health Services Pvt. Ltd, Hyderabad in the Hon'ble High Court requesting permission to Service Providers to participate in the bid. The Hon'ble High Court has made the final judgment directing the Service Providers to participate in the bid duly getting authorization from the manufacturers of Dialysis Unit. Accordingly Government was addressed for necessary amendments to the terms and conditions issued in the G.O's mentioned above.

Government in G.O. Rt. No. 41, HM & FW (B2) Dept., dt. 18.01.2017 has issued the amendments to the G.Os and directed the MD, TSMSIDC, Hyderabad to call for tenders. Tenders were floated on 3-platform basis by TSMSIDC, Hyderabad and bids received. Technical Committee members are called to attend the meeting on 10.03.2017 in order to determine the preliminary technical evaluation report of participated bidders and finalize the contract for establishment of Dialysis Units in TVVP Hospitals.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, వైద్యశాఖ మంత్రిగారు డయాలసిస్ వివరాలను పూర్తిగా తెలిపారు. గతకాలంలో ఈ డయాలసిస్ సౌకర్యం లేకరోగులు ఇబ్బంది పడుతుండేవారు. గతంలో కేవలం ఏడు ఆసుపత్రులలోనే ఈ సౌకర్యం ఉండేది. దానిని ఇప్పుడు 34 సెంటర్లలో ఏర్పాటు చేస్తారని చెప్పడం చాలా సంతోషం. గౌరవ ముఖ్యమంత్రిగారికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా యొక్క నియోజక వర్గమైన చేర్యాలలో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి అక్కడి ఆసుపత్రులలో కూడా ఈ సెంటర్‌ను ప్రారంభించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ (స్థానిక సంస్థలు-ఖమ్మం) : అధ్యక్షా, ఈ డయాలసిస్ సెంటర్స్‌ను అన్ని ఏరియా ఆసుపత్రులలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. పబ్లిక్, ప్రయివేటు భాగస్వామ్యంలో ఉస్మానియా, గాంధీ ఆసుపత్రి, ఖమ్మం మొదలగు చోట్ల 7 సెంటర్లను ఏర్పాటు చేశారు. ఇంకా 17 సెంటర్లకు అనుమతించామని చెప్పారు. కానీ ప్రారంభించినట్లు చెప్పలేదు. ఇది చాలా ముఖ్యమైన అంశం. పేదలకు సంబంధించిన అంశం. ఏరియా, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో గానీ, ముఖ్యమైన ప్రాంతాలలో ప్రారంభిస్తే బాగుంటుంది. అనుమతించిన సెంటర్లలో ఎన్ని సెంటర్లు ప్రారంభించారు, వీటిని నిర్వహించడానికి ఎన్ని ప్రయివేటు సంస్థల వారు ముందుకు వచ్చారు మొదలగు విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, గతంలో కిడ్నీ వ్యాధి బాధితులు డయాలసిస్ కోసం హైదరాబాదు దాకా రావలసి ఉండేది. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దాదాపు 34 కేంద్రాలలో సెంటర్స్‌ను ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన పరీక్షలు చేయించుకునే దాకా ఆ వ్యాధి బయటపడటం లేదు. పేద, మధ్యతరగతి వర్గాలకు సహాయపడే విధంగా క్యాన్సర్‌కు సంబంధించిన కీమో థెరపీని కూడా ప్రభుత్వ ప్రధాన కేంద్రాలలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. గతంలో 7 డయాలసిస్ సెంటర్లు మాత్రమే ఉండేవి. డయాలసిస్ చేయించుకునే రోగులు చాలా ఇబ్బందులకు గురయ్యేవారు. వారానికి 3 సార్లు డయాలసిస్ చేయించుకోవాలి. వారు సుదూర ప్రాంతాల నుండి వచ్చి చేయించుకొని వెళ్లాలంటే చాలా ఇబ్బందులకు గురయ్యేవారు. ఆ సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు ఇంకా అదనంగా 34 సెంటర్లను ఏర్పాటు చేయడానికి నిర్ణయాలు తీసుకున్నారు. వాటికి సంబంధించి టెండర్లను పిలవడం జరిగింది. 23వ తారీఖు ఆ టెండర్లు వేయడానికి చివరి తేదీ. అన్ని ప్రాంతాలలో, అన్ని ఆసుపత్రులలో వీటిని ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఫేజ్-1లో 34 సెంటర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాము. సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు చేర్యాలలో డయాలసిస్

సెంటర్‌ను ప్రారంభించమని అడిగారు. తదుపరి ఫేజ్‌లో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము. చేర్యాలతోపాటు పెద్ద పెద్ద నగరాలలో ఎక్కడ అవసరం ఉన్నా సర్వే చేయించి తప్పకుండా అవసరమైన చోట్ల సెంటర్లను ఏర్పాటు చేస్తాము. సభ్యులు శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్‌గారు అడిగిన దానికి సమాధానంగా – క్యాన్సర్ వ్యాధిని ప్రారంభంలో కనుగొనటానికి కావలసిన స్క్రీనింగ్ టెస్ట్ సెంటర్స్ లేక చాలా మంది ఇబ్బందిపడుతున్నారు. హైదరాబాదులోని మహాత్మాగాంధీ ఆసుపత్రిలోనే ఈ సౌకర్యం ఉంది. అన్ని జిల్లాలలో కూడా దీనిని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. 3 జిల్లాలలో స్క్రీనింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ ప్రాంత ప్రజలకు ఈ పరీక్షలు చేస్తున్నారు. అన్ని జిల్లాలలో వీటిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: (శాసనసభ నియోజకవర్గం) అధ్యక్షా, 34 డయాలసిస్ సెంటర్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఎప్పటి నుండి ఆ సెంటర్స్‌ను ప్రారంభిస్తారు? ఈ యొక్క సెంటర్స్‌లో డాక్టర్స్, నర్సులు, పారా మెడికల్ ఆఫీసర్స్‌ని రిక్రూట్‌మెంట్ చేయకుండా మిషన్స్‌ను పంపిస్తే లాభం ఏమిటని మంత్రిగారిని కోరుతున్నాను.

**10.20 ఉ.** దానితోపాటు, ప్యారామెడికల్ సిబ్బంది, బ్లడ్ టెస్ట్ చేయడానికి అవసరమైన సిబ్బంది కావలసిందే. ఈ 34 యూనిట్లు ఎప్పటిలోగా మొదలుపెడతారో తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఇప్పుడే చెప్పడం జరిగింది 34 కేంద్రాలను ఏర్పాటుచేయడానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించాము. కాంట్రాక్టరు కోర్టుకివెళ్లడం వలన కొంచెం ఆలస్యం జరిగింది. ఈ నెల 23వ తేదీ టెండర్ వేయడానికి ఆఖరు తేదీ. అది అయితేనే ఈ 34 సెంటర్లలో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇది PPP విధానం కాబట్టి, అవసరమైన సిబ్బంది రిక్రూట్‌మెంటు కూడా సమస్య కాదు. రెండు నెలల లోపు ఈ 34 డయాలసిస్ కేంద్రాలు పనిచేయడం జరుగుతుంది.

## ఇందిరాసాగర్ మరియు రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుల ముందస్తు ముగింపు

ప్రశ్న నెం 1837 (37)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:–గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) ఖమ్మం జిల్లాలోని జ్యోతిరావు ఫూలే దుమ్ముగూడెం-నాగార్జునసాగర్ సుజల స్రవంతి అనుసంధాన కాలువ ప్రాజెక్టు ముందస్తు ముగింపుపై ప్రభుత్వం నిపుణుల కమిటీని నియమించిన విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, సీతా రామ సాగునీటి ప్రాజెక్టు పేరుతో ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ యొక్క పునరాకృతి/ ముందస్తు ముగింపు నిమిత్తం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా**?**

(ఇ) సదరు ప్రాజెక్టులపై ఏజెన్సీలు ఏవేని కేసులను దాఖలు చేశాయా?

(ఈ) అయితే, ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు) :- (అ) దుమ్ముగూడెం–ఎస్.ఎస్ టెయిల్‌పాండ్ ప్రాజెక్టు ఒప్పందాలన్నింటిని ముందస్తుగా ముగించింది. అయితే, ఒప్పందాల ముందస్తు ముగింపు వల్ల ఏర్పడిన సమస్యలను పరిశీలించడానికి 9–8–2016 తేదీగల సాగునీరు సిఏడి (ప్రాజెక్టులు.III) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.54 ద్వారా ఒక కమిటీని ఏర్పాటు చేయడమయింది.

(ఆ) ముందస్తు ముగింపు ఫలితంగా, కాంట్రాక్టరు/ శాఖ ద్వారా ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ ప్రాజెక్టుల ముందస్తు ముగింపు వల్ల ఏర్పడిన సమస్యలను పరిశీలించడానికి 9–2–2017 తేదీగల సాగునీరు సిఏడి (ప్రాజెక్టులు.III) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.11ద్వారా ప్రభుత్వం ఒక నిపుణుల కమిటీని నియమించింది.

(ఇ) వ్యాట్ మున్నగు వాటి వసూలు వంటి కాంట్రాక్ట్ బాధ్యతలకు సంబంధించి కొన్ని ఏజెన్సీలు కేసులు దాఖలు చేశాయి. అయితే ప్రాజెక్టులపై ఏజెన్సీలు ఎటువంటి కేసులను దాఖలు చేయలేదు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం మనకు రావలసినవి ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ఉద్యమ నినాదానికి ట్యాగ్‌లైన్ అయిన " మన నీళ్లు, మన నిధులు, మన నియామకాలు" వాటిని సాధించడం కొరకు అనేక త్యాగాలు, ఆత్మబలిదానాలు జరిగాయి. విద్యార్థులు ప్రాణత్యాగాల ఫలితంగా మనకు రాష్ట్రం ఏర్పడింది. గౌరవ ఇరిగేషన్ మంత్రిగారిని ఈ సందర్భంగా నేను కోరేది ఏమిటంటే ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ ప్రాజెక్టులను pre-closure ఎందుకు చేయవలసి వచ్చింది? ఆ అవసరం ఎందుకొచ్చిందనేది నా ప్రశ్న. అదే ఇంజనీర్లు, అదే డిజైనింగ్

సంస్థలు డిపిఆర్‌లను రూపొందించి, ఈ రెండు ప్రాజెక్టులకు నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టు కొరకు తయారు చేశారు. ఇందులో ముఖ్యంగా మూడు అంశాల గురించి నేను సమాచారం అడిగాను.

ఒకటి..దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ ఇష్యూలో పది ప్యాకేజీలు, రెండవది ఇందిరా సాగర్, మూడు రాజీవ్ సాగర్. ఈ మూడింటికి మూడు కూడా pre-closure. దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ క్లోజర్‌తో మన రాష్ట్రానికి నష్టం. ఆ రోజు మేమందరం కూడా దీనిని వ్యతిరేకించడం జరిగింది. సమాచార శాఖ నుండి నేను సమాచారం సేకరించాను. ఇప్పటికీ కోర్టులో ఒక కేసు పెండింగ్‌లో ఉంది. సంబంధిత ఏజెన్సీలు ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడం వలన మేము idleగా ఉన్నాము, మాకు ఇంత ఖర్చయిందని ఆరోపిస్తున్నాయి. మొబిలైజేషన్ అడ్వాన్సులు మంటుకు తీసేసుకున్నారు. ప్రభుత్వం వారికి బ్యాంకు గ్యారెంటీలు ఎందుకు వాపసు ఇచ్చిందని అడుగుతున్నాను. మనకు ఉన్న సెక్యూరిటీయే అది. వాళ్లకు పనులూ కావాలి, బ్యాంకు గ్యారెంటీలు వెనక్కు కావాలి. కాని కోర్టులో మాత్రం కేసులు వెనక్కు తీసుకోరు. కాబట్టి ఎన్ని ఏజెన్సీల మీద కేసులు పెండింగ్‌లో ఉన్నాయనేది చెప్పవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక ఇందిరాసాగర్ విషయానికి వస్తే ఇప్పటికి రూ.893.93 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. మొత్తం రూ.1143 కోట్ల అగ్రిమెంటు అమౌంట్‌లో, 7 ప్యాకేజీలు, ఎస్కలేషన్ ఎమౌంట్‌తో సహా, రూ.893.93 కోట్లు.

రాజీవ్‌సాగర్ ప్రాజెక్టు క్రింద రూ. 871.80 కోట్లు. రెండింటికి కలిపి దరిదాపు రూ.1,700 కోట్లు ఖర్చుపెట్టిన నేపథ్యం ఉంది. రిజర్వు ఫారెస్టులున్నాయి, అటవీ అనుమతుల ఇబ్బంది ఉంది అని చెప్పారు. ఇప్పుడు పాలమూరుకి కూడా అదే ఇబ్బంది వచ్చింది. ఏ ప్రాజెక్టుకయినా సిస్టంలో అలాంటి ఇబ్బందులు వస్తుంటాయి. ఆ కారణాలు చూపి, ఇందిరాసాగర్‌ను ఎందుకు క్లోజ్ చేశారు? ఒకవైపు సీలేరు పోయింది. మన హక్కులు కాలరాసి, పోలవరం కడుతున్నారు. వంద గ్రామాలు మునిగిపోతాయని మన ప్రభుత్వం NGTలో పిటిషన్ పెట్టింది. భద్రాచలం, దుమ్ముగూడెం, మణుగూరు ప్రాంతాలు ముంపుకి గురవుతాయి. ఇది రాష్ట్ర ప్రయోజనాలతో ముడిపడిన చాలా తీవ్రమైన సమస్య. శబరి నీటిపై కూడా మనం హక్కులు కోల్పోతున్నాము. ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ప్రాజెక్టులకు సెక్యూరిటీ ఉంది. మనకై మనమే ఎందుకు విత్‌డ్రా చేసుకోవాలని అడుగుతున్నాను. పవర్‌ప్లాంట్ జనరేట్ చేసే అవకాశం ఉంది. రెండు ప్రాజెక్టులని వారు రీ-డిజైనింగ్ పేరుతో సీతారామ సాగర్ చేశారు, ఓ.కే. కారణాలలోకి వెళ్లి, నేను డిబేట్ చేయదలచుకోలేదు. అదొక లఘు చర్చ, ఇంకొకటో అవుతుంది. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ పేర్లతో మొదలుపెట్టిన ప్రాజెక్టులను ఏ ఉద్దేశ్యంతో మార్చారు? దేవుడి పేరు పెట్టారు, సంతోషం. పెట్టిన వాళ్లు సీతారామ ఇందిరాసాగర్ అని పెట్టాల్సింది. ఇదే ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అష్యూరెన్సు ఇచ్చారు. దయచేసి ఆ అంశం కూడా పరిశీలించి, ఎందుకు pre-closure చేశారు? Finance Department, Law Department, Irrigation Department అధికారులతో ఒక Expert Committe వేసి, విషయాన్ని పరిశీలించమని నేను ఒక రెప్రజంటేషన్ కూడా ఇచ్చాను.

దుమ్ముగూడెం టెయిల్‌పాండ్ గురించి కమిటీ వేసారు. సంతోషం. We welcome it. ఇందిరాసాగర్‌లో నిరుపయోగంగా ఉన్న పైపులు తీసుకువచ్చి భక్తరామదాసు ప్రాజెక్టులో పెట్టామని ఆన్ రికార్డు వారే చెబుతారు. అక్కడా బిల్లు తీసుకుంటారు. ఇక్కడా భక్తరామదాసు ప్రాజెక్టులో డబ్బు క్లెయిమ్ చేస్తారు. ఒకే ఏజెన్సీకి రెండు సార్లు బిల్లు చెల్లించారా? అనేది నా అనుమానం. ఇది ప్రజల సొమ్ము. మరోపక్క ఏజెన్సీల బ్లాక్‌మెయిలింగ్. మూడు సంవత్సరాలకి మాకు మెయింటెనెన్స్ చార్జీలు కావాలని డిమాండ్ చేస్తున్నారు. అనేక అవతవకలకి పాల్పడుతున్నారు. ఎవరి హయాంలో పనులు అప్పగించినా, ప్రజా ధనాన్ని కాపాడే ప్రయత్నం చేయాలి. సీతారామసాగర్‌కి ఎక్సెస్ బూస్టప్ చేసి, టెండర్లు వేసారు. నేను కంప్లయింట్ చేస్తే, వెంటనే రెవ్యూ చేసి, రూ.900 కోట్లు తగ్గించి, మళ్లీ రీ-టెండర్లు పిలిచారు. మా దృష్టికి వచ్చిన సమస్యలు అవకతవకలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాము. constructive cooperation అందించడానికి మేము ఎప్పుడూ సిద్ధమే. మేము ఊరికే ఎవరినీ తప్పు పట్టడం లేదు. ఈ విషయంలో ఒక ఇంజనీర్‌ను కూడా బదిలీ చేశారు. కాబట్టి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడానికి మీరు తీసుకున్న చర్యలేమిటి, ప్రాజెక్టులకు తొలగించిన పేర్లు పెట్టే అవకాశం తప్పకుండా పరిశీలించండి. మీకు magnanimity ఉంటుంది.

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో గోదావరి పైన ఇందిరాసాగర్ మరియు రాజీవ్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రుద్రమకోట అనే ప్రాంతంలో టేకప్ చేయడం జరిగింది. రుద్రమకోట దగ్గర ఇందిరాసాగర్ అని పేరు పెట్టారు. దానికి మొదటి నుండి ఫీజిబిలిటీ లేదని మేము చెబుతూ వస్తున్నాము. అయినా సరే వినలేదు. రూ.800 కోట్ల రూపాయల వరకు ఖర్చు పెట్టారు. చివరికి అది ఆంధ్రప్రాంతానికి వెళ్లిపోవడం, ఆ తరువాత 2014లో

మన ప్రభుత్వం వచ్చిన తరువాత నిపుణుల కమిటీ వేసి, రెవ్యూ చేసినందుకు నేను ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను. ఈ ప్రాజెక్టులు రిజర్వు ఫారెస్టులో ఉన్నందువల్ల, వాటి డిజైన్ మార్చి, ఇప్పుడు సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా తీసుకువచ్చినందుకు అభినందిస్తూ, మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో, ఆ నాడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కేవలం సర్వే పేరు చెప్పి, సుమారు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఈ సుధాకర్‌రెడ్డిగారు కూడా ఆ నాడు మాతో కలిసి వచ్చారు. ఫీజిబిలిటీ లేదు కాబట్టి, రద్దు చేయాలని చెప్పినప్పటికీ, వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. ఏ సర్వే జరగలేదు, పిడికెడు మట్టి కూడా తీయలేదు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ టెయిల్‌పాండ్‌ని రద్దుచేసినందుకు అభినందిస్తూనే, పెట్టినటువంటి ఖర్చులో ఎంతవరకు రికవరీ చేసారో తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (స్థానిక సంస్థలు-నల్గొండ) : అధ్యక్షా, పొంగులేటి సుధాకర్ రెడ్డిగారుగాని, బలసాని లక్ష్మీనారాయణగారు గాని చాలా విషయాలు చెప్పారు. నేను అంత డీప్‌గా పోదలచుకోలేదు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టుని రద్దు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని నేను అభినందిస్తున్నాను. లక్ష్మీనారాయణగారు చెప్పినట్లు డిజైన్ పేరు మీద, ఒక తట్టెడు మట్టి తీయకుండా, ఏమీ సర్వే చేయకుండా, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా, ప్రతి ప్యాకేజీలో కూడా పర్సెంటేజీలు తీసుకున్నారు. కొన్ని ప్యాకేజీల్లో 2.5 పర్సెంటేజి, కొన్నింటిలో 3.5 పర్సెంటని ఆ రోజు ఎస్టిమేషన్లో పెట్టించుకున్నారు. అసలు పనేమీ చేయకుండా, డిజైన్ పేరు మీద బిల్లులు మాత్రం దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు క్లెయిమ్ చేసారు. నిజంగా ఎంత దుర్మార్గం అధ్యక్షా? ప్రజల సొమ్ము కాంట్రాక్టర్ల చేతిలోకి వెళ్లిపోయింది. మొబిలైజేషన్ అడ్వాన్సుల విషయంలో బ్యాంకు గ్యారంటీ ఉంది. వాళ్ల లాభనష్టాల గురించి కోర్టుకి వెళ్లవచ్చు. అదొక విషయం. కాని ఏ పని చేయకుండా, డిజైన్ పేరు మీద, ఇన్వెస్టిగేషన్ పేరు మీద తీసుకున్న వెయ్యి కోట్ల రూపాయలని వసూలు చేయాలని తమ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డిగారు చాలా విషయాలు చెప్పారు. ఈ pre-closure ఎందుకు చేయవలసి వచ్చిందని కూడా అడిగారు.

ఈ దుమ్ముగూడెం tail-pondని మనం ఎందుకు రద్దు చేసామంటే మన తెలంగాణ ప్రాంతానికి అన్యాయంచేసే విధంగా పోలవరం ప్రాజెక్టు ద్వారా 80 టిఎంసిలు, దుమ్ముగూడెం ప్రాజెక్టు ద్వారా 165 టిఎంసీలు, మొత్తం 225 టిఎంసీల గోదావరి జలాలను రాయలసీమకు తరలించే విధంగా అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పుడే టిఆర్ఎస్ పార్టీ గాని, కాంగ్రెస్‌లో ఉండే కొంతమంది తెలంగాణవాదులుగానీ దీనిని చాలా తీవ్రంగా వ్యతిరేకించి, దీనివలన తెలంగాణ ప్రాంతం శాశ్వతంగా ఒక ఎడారిలా మారిపోతుంది, మాకు సమాధి కట్టే కుట్ర జరుగుతున్నదని చెప్పి, ఈ ప్రాజెక్టుని మొదలుపెట్టకూడదని మేము ఆ రోజుల్లోనే చాలా తీవ్రంగా పోరాడాము. ఏది ఏమైనా, అప్పటి ప్రభుత్వం టెండర్లు పిలిచింది, మా అభ్యంతరాలని పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయింది. కాని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన కొద్ది మాసాల్లోనే ఈ ప్రాజెక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడ్డం జరిగింది.

ఇక రెండవ విషయం.. రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌లను ఎందుకోసం రద్దు చేసారని వారు అడగడం జరిగింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రాష్ట్రంలో ప్రజల అవసరాలు, నీటి లభ్యత, భవిష్యత్ అవసరాలు, అలాగే భవిష్యత్తులో మహారాష్ట్ర, కర్ణాటక చేపడుతున్న ప్రాజెక్టులు మొదలైన అంశాలన్నింటినీ కూడా బాగా అధ్యయనం చేసి, కొన్ని ప్రాజెక్టులను re-engineering చేయవలసి వచ్చింది. ఖమ్మం జిల్లా పరిస్థితి ఎలా ఉందంటే, పక్కనుండే గోదావరి పారుతున్నా, దుమ్ముగూడెం ప్రాజెక్టు ఉన్నా, ఖమ్మం జిల్లాలో కూడా కరువు ప్రాంతాలు ఉన్నాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువకి మూడు సంవత్సరాల నుండి నీళ్లు రావడం లేదు. ఆ పక్కనుండే గోదావరిలో 300 రోజులు నీళ్లు పారుతుంటాయి. వైరా ప్రాజెక్టుదీ అదే పరిస్థితి. లంకాసాగర్ ప్రాంతంలో రైతులు ఇబ్బంది పడుతుంటారు. పాలేరు, తిరుమలాయ పాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం రూరల్ ప్రాంతాలు ఇటు రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌లో కవర్ కాలేదు. రాజీవ్‌సాగర్‌లో 18 కి.మీ. వైల్డ్ లైఫ్‌ను పెట్టడం జరిగింది. రాజీవ్‌సాగర్‌కి టెండర్లు పిలిచి, ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా,ఆ 18 కి.మీ. వైల్డ్ లైఫ్ అనుమతుల కొరకు దరఖాస్తు మన రాష్ట్రం నుండి ఢిల్లీ దాకా కూడా పోలేదు.

ఇక ఇందిరాసాగర్ విషయానికి వస్తే గౌరవ సభ్యులు వారే చెప్పారు. అంతర్ రాష్ట్ర సమస్యలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడడం, తరువాత మన మండలాలు వాళ్లు తీసుకోవడం, అక్కడ ఉండవలసిన పంపింగ్ సిస్టం పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్లిపోయింది. ఈ పరిస్థితుల్లో మేము బాగా ఆలోచించి నిర్ణయం తీసుకున్నాము. రెండు ప్రాజెక్టులకి కలిపి నాలుగు లక్షల ఎకరాలు అన్నారు కాని, అందులో

కూడా కొంత ఆయకట్టు ఆంధ్రప్రదేశ్ లోపల ఉంటుంది. తెలంగాణకు చెందినది కేవలం 3.24 లక్షల ఎకరాలు. మన ముఖ్యమంత్రిగారు ఏం ఆలోచించారంటే ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం కావాలి, దుమ్ముగూడెం దగ్గరనుండే అన్ని నీళ్ల సముద్రంలోకి పోతుంటాయి, కాని ఖమ్మం జిల్లాకి కరవు ఉండడమేమిటి, NSP ఆయకట్టు ఎండిపోవడమేమిటి అని ఆలోచించారు. అక్కడ రెండు ప్రాజెక్టులకి కలిపి పది పంపింగ్ స్టేషన్లు ఉన్నాయి. కాని ఇప్పుడు సీతారామ ప్రాజెక్టు కేవలం ఐదు పంపింగ్‌లకే పరిమితం చేసాము. అంటే పంపింగ్ స్టేషన్లు తగ్గాయి, ప్రెజర్ తగ్గింది, అదే విధంగా ఆయకట్టు పెరిగింది, స్టెబిలైజేషన్ పెరిగింది, అటవీ సమస్యలను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా మనం ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ రద్దు చేసుకుని, సీతారామసాగర్ ప్రాజెక్టుని టేకప్ చేసాము. సీతారామసాగర్ వల్ల దాదాపు 65,000 ఎకరాల ఆయకట్టు పెరిగింది. కరవు ప్రాంతాలకు నీటి లభ్యత ఏర్పడుతుంది. అదే విధంగా 2.23 లక్షల ఎకరాలు ఉన్న NSP, సీతారామసాగర్ ద్వారా, పైన కృష్ణానది ద్వారా నీళ్లు రాకపోయినా, NSP నీటిని అందించి, రెండు పంటలు పండించుకునే అవకాశం ఏర్పడుతుంది.

అదే విధంగా వైరా, పాలేరు, బయ్యారం, లంకాసాగర్ వంటి మైనర్ ఇరిగేషన్ చెరువులన్నీ కూడా స్టెబిలైజేషన్ చేసుకునే అవకాశం కూడా ఈ సీతారామసాగర్ ద్వారా ఏర్పడుతుంది. అందువల్లనే మనం రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌ల నుండి, సీతారామసాగర్ ప్రాజెక్టుకి మారడం జరిగింది. ఈ రోజు భక్త రామదాసు ప్రాజెక్టుని రికార్డు సమయంలో పూర్తిచేసి, కరవు ప్రాంతాలకు నీటిని ఇవ్వడం జరిగింది. ఇది చాలా అద్భుతంగా మనం చెప్పుకోవచ్చు. ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. అక్కడ ఏజెన్సీలకు డబుల్ పేమెంటు జరిగిందా అని గౌరవ సభ్యులు అడిగారు. ఆ విధంగా జరగలేదు. వాస్తవానికి భక్త రామదాసు ప్రాజెక్టుకి ప్రభుత్వం ఖర్చుపెట్టినది రూ.129 కోట్లు. ఇందులో పనులు చేయడానికి రూ.83 కోట్లు, భూసేకరణకు రూ.16 కోట్లు, సబ్ స్టేషన్ల నిర్మాణానికి రూ.30 కోట్లు. రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టులకు సంబంధించి రూ.166 కోట్ల విలువగల పైపులు, మోటర్లను ఈ సీతారామ సాగర్ కొరకు వాడుకోవడం జరిగింది.

అదే విధంగా ఏజెన్సీలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని, ప్రజా ధనాన్ని కాపాడాలని కూడా గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం అటువంటి ఒత్తిడులకు తలఒగ్గదు. రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ప్రతి పైసా కూడా, వడ్డీతో సహా వసూలుచేసే విధంగా, రాష్ట్రప్రయోజనాలను కాపాడే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుంది. అలాగే శ్రీ బలసాని లక్ష్మీనారాయణగారు మొబిలైజేషన్ అడ్వాన్సుల రికవరీ ఏమైనా చేస్తున్నారా అని అడిగారు. మిత్రులు రాజగోపాల్‌రెడ్డిగారు కూడా అదే ప్రశ్న అడిగారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంత దుర్మార్గంగా, ఎంత అన్యాయంగా మొబిలైజేషన్ అడ్వాన్సులు తీసుకున్నారనే విషయాన్ని వారు ప్రస్తావించారు.

**10.40 ఉ.** దుమ్ముగూడెం, నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ ప్రాజెక్టుకి సంబంధించి గత ప్రభుత్వ హయాములో ఎంత దుర్మార్గంగా, ఎంత అన్యాయంగా కాంగ్రెస్ పార్టీ చేసిందో వారు కాంగ్రెస్ పార్టీ సభ్యులైనప్పటికీ ఇంత గట్టిగా ప్రశ్నిస్తున్నందుకు నేను రాజగోపాల్ రెడ్డి గారిని అభినందిస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి : అధ్యక్షా, నేను కౌన్సిల్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి చూస్తున్నాను. ఏదైనా ప్రభుత్వానికి మంచి సలహా ఇద్దామంటే కూడా తీసుకోవడం లేదు. ఎంతసేపూ కాంగ్రెస్ పార్టీపై దుమ్మెత్తి పోయడం తప్ప మరొక పని లేదు. ఆనాడు జరిగిన చిన్న చిన్న పొరపాట్లను హైలైట్ చేస్తున్నారే తప్ప కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి పనులను ఏరోజైనా మంత్రిగారు కానీ, ఈ ప్రభుత్వం కానీ మెచ్చుకున్నారా? మొబిలైజేషన్ అడ్వాన్సెస్ ఒకవేళ ఇచ్చినా సరే, వాటిని బ్యాంకు గ్యారంటీకి అగైనెస్ట్‌గా ఇచ్చి ఉంటారు. ఆనాడు ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని రద్దు చేసినా మేము అభినందిస్తున్నాం. కానీ డిజైన్స్ అండ్ ఇన్వెస్టిగేషన్స్ పేరు మీద, ఒక తట్ట మట్టి తీయకుండా తీసుకున్న డబ్బును రాబట్టే విధంగా కఠినంగా వ్యవహరించమని ప్రభుత్వానికి సూచన ఇచ్చాను.

శ్రీ టి. హరీష్‌రావు : రాజగోపాల్‌రెడ్డి గారు వాస్తవమే చెప్పారు. తట్టెడు మట్టి తీయకుండా, రూపాయి పని చేయకుండా, మొబిలైజేషన్ అడ్వాన్సెస్ పేరు మీద అడ్డగోలుగా డబ్బులు ఎత్తారు. గతంలో మా ప్రభుత్వంలో ఆవిధంగా జరిగితే జరిగింది కానీ మీరన్నా దాన్ని రికవరీ చేసి రాబట్టండని వారన్నారు. నేను కూడా అదే చెప్పాను కదా! దుమ్ముగూడెం, నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్‌కి సంబంధించి సర్వే అండ్ డిజైన్స్‌కి రూ.60.88కోట్లు ఐబియం లో పొందుపరచారు. కానీ టెండర్ అయిపోయిన తర్వాత ఐబియం నిబంధనలు సవరించుకొని, రూ.452కోట్లు సర్వే అండ్ డిజైన్స్ పేరు మీద వాళ్లు అడ్వాన్స్ తీసుకోవడం జరిగింది. అంటే రూ.392కోట్లు అదనం తీసుకున్న మాట వాస్తవం. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మనం ఏమి చేశామంటే – ఇక మొబిలైజేషన్ అడ్వాన్సెస్ పేరు మీద గానీ, సర్వే అండ్ డిజైన్స్ పేరు మీద ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, కొత్తగా వచ్చే

ప్రాజెక్టుల్లో దీన్ని పూర్తిగా తీసివేయడం జరిగింది. గతంలో వాళ్లు తీసుకున్న మొత్తాలను ఎలా రాబడుతారని అడిగారు. రెండు రకాలుగా ఉంటాయి, ఇయండి ఉంటుంది, బ్యాంకు గ్యారంటీ ఉంటుంది. ఎవరైతే కోర్టు కేసులు విత్‌డ్రా చేసుకొని, ఎక్కడైతే మొబిలైజేషన్ అడ్వాన్సెస్ వితిన్ లిమిట్స్‌లో ఉన్నాయో అటువంటి చోట మాత్రమే వాపసు ఇస్తాం. మిగతా చోట్ల కూడా పొందుపరచాము. అదనంగా తీసుకున్న చోట, పని చేయని చోట ఆ మొత్తాన్ని ఇంట్రెస్ట్‌తో సహా రాబట్టే విధంగా ప్రభుత్వం ఒక కమిటీ వేసింది. దానికి మేము కట్టుబడి ఉన్నాం. తప్పకుండా ప్రతి పైసా వాళ్ల నుంచి రాబడుతాం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : గౌరవ మంత్రివర్యులకు ఇరిగేషన్ అంశం మీద చాలా పట్టుంది. అది అందరికీ తెలిసిన విషయమే. మేము కూడా గతంలో చాలాసార్లు చెప్పాం. వారి ప్రభుత్వం వచ్చి ఇప్పటికే 34 నెలలు అయింది. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి గతంలో ఏ ప్రభుత్వంలోనైనా ఏదైనా తప్పు జరిగితే అది ఒక్క కాంట్రాక్టర్లదే కాదు, సంబంధిత అధికారుల మద్దతు లేకుండా కాంట్రాక్టర్లు ఏమీ చేయలేరు. ఎందుకంటే ఫైలు ప్రాసెస్ అంతా అధికారులు చేస్తారు. సంబంధిత ప్రాజెక్టు అధికారులందరూ ఈరోజు టాప్ పొజిషన్‌లో మీ ప్రభుత్వంలో కూర్చొని ఉన్నారు. మొత్తాలను రికవరీ చేస్తున్నపుడు ఆ అధికారులను ఎందుకు మరచిపోతున్నారు? వాళ్లకి ప్రమోషన్ల మీద ప్రమోషన్లు ఎందుకు ఇస్తున్నారు. వాళ్ల చేతులు కలపకపోతే ఈ అవకతవకలు ఎందుకు జరుగుతాయి? ఆ కాంట్రాక్టర్లకే పనుల మీద పనులు ఇస్తున్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు చేసిందని అంటున్నారు, వారొచ్చి 34 నెలలైంది.

శ్రీ టి. హరీశ్‌రావు : గౌరవ యల్ఓపి గారు చెప్పినట్లు మా ప్రభుత్వం వచ్చి 34 నెలలైంది కాబట్టే భక్త రామదాసు ప్రాజెక్టును పూర్తి చేసి అదే ఖమ్మం జిల్లాలో నీళ్లిచ్చి చూపించాం. అధ్యక్షా, షబ్బీర్ గారు కూడా మంత్రిగా పని చేశారు, వారు సీనియర్ లీడర్. అధికారులకు ప్రమోషన్స్ అన్నవి సిస్టంలో రావలసినవి వస్తాయి. కమిటీ రిపోర్టు వచ్చిన తర్వాత తప్పు చేసిన అధికారులుంటే తప్పకుండా వారి మీద చర్యలు తీసుకుంటాం. తప్పు చేసిన ఏజన్సీ ఉంటే వారి మీద చర్యలు తీసుకుంటాం. ఏ ఏజన్సీలైతే మొబిలైజేషన్ అడ్వాన్సుల రూపంలో డబ్బులు తీసుకొని పని చేయలేదో, వారి దగ్గర నుంచి మిత్తీతో సహా ప్రభుత్వం వసూలు చేస్తుందని తెలియజేస్తున్నాను.

## నిర్మాణ కార్మికుల కొరకు సంక్షేమ పథకాలు

ప్రశ్న నెం. 2090(34)

సర్వశ్రీ నారదాసు లక్ష్మణరావు, టి. భానుప్రసాదరావు, పురాణం సతీష్‌కుమార్, ఎమ్మెల్సీలు:– గౌరవనీయులైన హోం, కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలుతెలిపెదరా?

అ) రాష్ట్రంలోని భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

గౌ.నీ హోం, కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి):– అ) అవునండీ

ఆ) i. భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి పది సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నది.

ii. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ప్రధాన సంక్షేమ పథకాలలో లబ్ధిదారులకు చెల్లించే మొత్తాన్ని పెంచింది.

iii. 73,852 మంది భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు రూ.96,10,55,754ల మొత్తాన్ని పంపిణీ చేయడమైంది.

iv. కార్మిక శాఖ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల నమోదు, భద్రత మరియు ఆరోగ్య చర్యల కోసం క్రమబద్ధంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇప్పటి వరకు, హైదరాబాదులోని తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలిలో 987489 మంది భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులు నమోదు చేసుకున్నారు.

శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు (స్థానిక సంస్థలు–కరీంనగర్) : అధ్యక్షా, భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏయే పథకాలు అమలు చేస్తున్నదనే విషయాన్ని మంత్రిగారు తన సమాధానంలో స్పష్టంగా వివరించడం జరిగింది. శ్రమ జీవుల చెమట చుక్కలు ఆరకముందే శ్రమ ఫలితం చెల్లించాలన్నది ఈ ప్రభుత్వ లక్ష్యం కనుక పెద్దమొత్తంలో వాళ్ల సంక్షేమం కోసం ఈ పథకాలు అమలు చేస్తున్నది. కానీ భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికుల లెక్కలను లేబర్ డిపార్టుమెంటు సరిగ్గా సేకరించడం లేదు. ఈ

భవన కార్మికుల మెంబర్‌షిప్‌ని ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ చేయవలసి ఉంటుంది. ఆ రెన్యూవల్ కూడా సరిగ్గా చేయడం లేదు. భవన నిర్మాణ కార్మికులు ఏయే నిర్మాణాలలో పని చేస్తున్నారు, ఏయే అడ్డాలలో పని చేస్తున్నారో తెలుసుకొని వారి సంఖ్యను సరిగ్గా సేకరించి, మెంబర్‌షిప్ చేయించి ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ చేపడితే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వారందరికీ లభించి ఆ పథకాల ఫలితాలను అనుభవించే అవకాశం ఉంటుంది. ఈ భవన నిర్మాణ కార్మికుల సంఖ్యను లెక్కించడంలో కార్మిక శాఖ కార్మిక సంఘాల భాగస్వామ్యాన్ని తీసుకొని, కార్మికులను భాగస్వామ్యం చేసి, ఆ లెక్కలను సరిగ్గా సేకరించి, మెంబర్‌షిప్ ఇచ్చి ఐదేళ్లకోసారి రెన్యూవల్ చేయించి ఈ పథకాలు వారందరికీ సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఒక అపోజిషన్ లీడర్‌గా నేను మీతో మనవి చేసేదేమంటే ... మా సుధాకర్ రెడ్డి గారు అడిగిన క్వశ్చన్‌కి సంబంధించి, ఇంతకు ముందున్న పేరు మార్చి సీతారామసాగర్ ప్రాజెక్టు అని పేరు పెట్టినందుకు ....

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మాకు ప్రొటెస్ట్ చేసే హక్కుంది. మీరు ఇలా బుల్డోజ్ చేస్తే ఎలా? నేను లేచి రిక్వెస్ట్ చేసిన తర్వాత కూడా మాట్లాడడానికి అవకాశం లేకుండా చేస్తే ఎలా? ప్రొటెస్ట్ చేసే హక్కు మాకుంది. ప్రొటెస్ట్ చేయడానికి కూడా మాకు అవకాశం ఇవ్వకపోతే ఎలా?

మిస్టర్ ఛైర్మన్ : ఒకసారి క్వశ్చన్ అయిపోయిన తర్వాత తిరిగి అదే ప్రస్తావన తీసుకురావడం పద్ధతి కాదు. I am not allowing.

శ్రీ టి. హరీష్‌రావు : యల్ఓపి గారికి ఒకటే మనవి చేస్తున్నాను. మీకు ప్రొటెస్ట్ చేసే హక్కుంది. కానీ ఆ క్వశ్చన్ అయిపోయింది. ఆ క్వశ్చన్ అయిపోయి, ఇంకొక క్వశ్చన్ జరిగి దానికి రిప్లై కూడా ఇవ్వడం జరిగింది. దయచేసి కొత్త సంప్రదాయం నెలకొల్పొద్దు. You have every right. ఇంకొక ప్రశ్న ప్రారంభం కాక ముందు వారు ప్రొటెస్ట్ చేసి ఉంటే దానికి అర్థం ఉండేది. ఇప్పుడు చేస్తామంటే ఎలా? దయచేసి సభలో లేని సంప్రదాయం వద్దు. ఇంకొక ఫార్మ్‌లో రమ్మనమనండి, డిస్కస్ చేయమనండి, అప్పుడు కావాలంటే నిరసన వ్యక్తం చేయమనండి. వారి క్వశ్చన్ అయిపోయిన తర్వాత, ఇంకొక క్వశ్చన్ జరిగి రిప్లై ఇచ్చిన తర్వాత ఇప్పుడు వాకౌట్ చేస్తామంటే తప్పుడు సంకేతం వెళుతుంది. ఇలాంటి సంప్రదాయాలకు మన చట్టంలో, మన శాసనసభ రూల్స్‌లో ఎక్కడా కూడా అవకాశం లేదు.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు లేచి .. ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ ఛైర్మన్ : మీ క్వశ్చన్ ఇంతకు ముందే అయిపోయింది. మళ్లీ ఇదేమిటి ఇప్పుడు? ఇంకొక ఫార్మ్‌లో రండి, అవకాశం ఇస్తాను.

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి తమకు ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వాలని కోరారు.)

శ్రీ టి. భానుప్రసాదరావు (స్థానిక సంస్థలు-కరీంనగర్) : ఇది సభా సంప్రదాయాలకు విరుద్ధం. సభా సంప్రదాయాలను మంట కలిపే విధంగా వాళ్లు వ్యవహరిస్తున్నారు. వాళ్లకి తమ నాయకుల మీద ఉన్న ప్రేమ నిజంగా ప్రజల మీద, ప్రాజెక్టుల మీద ఉండి ఉంటే ఇప్పటికే అవి పూర్తయి ఉండేవి. ఆ పేర్ల గురించి ఆలోచించే దాంట్లో సగమైనా ఆలోచించి ఉంటే ఆ ప్రాజెక్టులు పూర్తి అయ్యేవి. ఎంతసేపూ తమ నాయకుల భజన తప్ప ప్రజలను, ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదు.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి : దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన నాయకుల పేర్లు మార్చి ఆ ప్రాజెక్టులకు వేరే పేర్లు ఎందుకు పెట్టవలసి వచ్చింది?

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి : మాకు ప్రొటెస్ట్ చేసే హక్కు కూడా లేదా? ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్ పేర్లను ఎందుకు మార్చారు? రాజకీయ దురుద్దేశ్యంతోటే ఈ పేర్లను మార్చారు. దానికి సంబంధించి గతంలో నేను నిరాహార దీక్ష కూడా చేశాను. మా సెంటిమెంటును, ప్రజా సెంటిమెంటుని గుర్తించండి.

మిస్టర్ ఛైర్మన్ : సభను శాసించుదామనుకుంటే అది పొరపాటు. దయచేసి వెళ్లి కూర్చోండి. Please go and sit.

(గౌరవ ఛైర్మన్ సూచన మేరకు వెల్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెళ్లి తమ తమ సీట్లలో ఆశీనులయ్యారు.)

శ్రీ టి. భానుప్రసాదరావు : అధ్యక్షా, తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి పథకంలో లబ్ధిదారులకు చెల్లిస్తున్న అమౌంటును పెంచినందుకు భవన నిర్మాణ కార్మికుల తరపున గౌరవ మంత్రివర్యులకు మరియు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికే 73,852 మందికి రూ. 96,10,55,754లు చెల్లించినట్లుగా మంత్రిగారు చెప్పారు. ఇది చాలా సంతోషంగా ఉంది. అయితే ఈ పథకం కేవలం హైదరాబాదు మహానగరంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులకే వర్తిస్తున్న సందర్భం ఉంది. ఇతర పట్టణాలు, జిల్లా కేంద్రాలలో పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఈ పథకం ద్వారా పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరడం లేదు. అక్కడ చాలా తక్కువగా రిజిస్ట్రేషన్స్ ఉన్నాయి. పూర్తిగా అందడం లేదని చెప్పడం కాదు కానీ అక్కడ రిజిస్ట్రేషన్స్ తక్కువగా ఉన్నాయి.

అక్కడ ఉన్న భవన నిర్మాణ కార్మికులను ఈ పథకంలో సభ్యులుగా చేర్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టవలసిన అవసరం ఉందని తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ పురాణం సతీష్‌కుమార్ (స్థానిక సంస్థలు-ఆదిలాబాద్) : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఇచ్చిన సమాధానంతో నేను సంతృప్తి చెందుతున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు - హైదరాబాద్) : అధ్యక్షా, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం రూ.10లక్షల విలువకు పైగా నిర్మాణాలు జరిగితే దాని మీద ఒకశాతం సెస్‌ని ప్రైవేటు కాంట్రాక్టర్స్ నుంచి, గవర్నమెంటు కాంట్రాక్టర్స్ నుంచి వసూలు చేస్తున్నాం. గవర్నమెంటు కాంట్రాక్టర్స్ నుంచి కరెక్టుగా వసూలు అవుతోంది కానీ ప్రైవేటు కాంట్రాక్టర్ల నుంచి మాత్రం వసూలు కావడం లేదు. అపర్ణ కన్‌స్ట్రక్షన్స్, మై హోం కన్‌స్ట్రక్షన్స్ లాంటి పెద్ద పెద్ద బిల్డర్స్ కోట్ల రూపాయలతో నిర్మాణాలు చేపడుతున్నారు కానీ ఒకశాతం సెస్ చెల్లించడం లేదు. ఆ సెస్‌ను వాళ్లనుంచి వసూలు చేయడానికి ఏదైనా ఒక మెకానిజం ఎవాల్వ్ చేస్తారా?

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుంచి మనకు రావలసిన రూ.400కోట్లు ఇప్పటి వరకు రాలేదు. దాని మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు, ఎప్పటిలోగా ఆ రూ.400కోట్లు మన రాష్ట్రానికి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారో చెప్పాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు నారదాసు లక్ష్మణరావు, భానుప్రసాదరావు మరియు ఇతర సభ్యులు మాట్లాడుతూ నేను ఇచ్చిన సమాధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నిజానికి తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత – ఈవిధంగా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి, వాళ్లకి సదుపాయాలు, బెనిఫిట్స్ దొరుకుతున్నాయి, మీరు మీ మీ ప్రాంతాలలో ఉన్న భవన కార్మికులను సరిగ్గా ఎడ్యుకేట్ చేసి వాళ్లందరూ లబ్ధి పొందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపి, జిల్లా పరిషత్ ఛైర్మన్‌కి నేను స్వయంగా లెటర్స్ రాశాను, దానికి ఒక కరపత్రం కూడా జతచేసి పంపించడం జరిగింది. ఈ మధ్యన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి పథకం వివరాలను రాష్ట్రప్రభుత్వానికి పంపడం జరిగింది. ఇదే గాకుండా ప్రతి సంవత్సరమూ తప్పకుండా లేబర్ డిపార్టుమెంటు ద్వారా కార్మికుల ఎన్‌రోల్‌మెంటు చేయడం జరుగుతోంది. ఆవిధంగా ఎన్‌రోల్‌మెంటు చేయడం వల్ల తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత బోర్డులో 2,92,653 మంది సభ్యులు నమోదయ్యారు. భవన నిర్మాణ కార్మికులను సెన్సిటైజ్ చేసి సభ్యత్వం కోసం ఎన్‌రోల్‌మెంటు కార్యక్రమం చేపట్టమని ఈ మధ్యన సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా వచ్చాయి. ప్రతి జిల్లాలో లేబర్ డిపార్టుమెంటు ద్వారా డెప్యూటీ కమిషనర్(లేబర్), అసిస్టెంట్ కమిషనర్(లేబర్) తమ సిబ్బందితో ఎన్‌రోల్‌మెంటు చేపడుతున్నారు. వాళ్లందరికీ కూడా ఈ బెనిఫిట్స్ అందేలా మండల హెడ్‌క్వార్టర్స్‌లో వాల్ పోస్టర్స్ వేసి పబ్లిసిటీ చేశాం.

**11.00 ఉ.** అంతే కాకుండా, ఈ, ఈ సదుపాయాలు పొందవచ్చని ఆర్టీసి బస్ స్టేషన్లలో, రైల్వే స్టేషన్లలో ప్రకటనలు ఇస్తున్నాము. ప్రతి కార్మికునికి తెలిసేవిధంగా ఈ కార్యక్రమం మీద కోట్ల రూపాయలు వెచ్చించి ఈ పథకంలో ఎన్‌రోల్ చేయించుకోవాలని చెబుతున్నాము. స్వయంగా నేను కూడా మా కమీషనర్ గారితో ఇంకా మిగతా అధికారులతో నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలకి వెళ్లి సదస్సులు పెట్టి కార్మికులందరూ వారి, వారి పేర్లు ఎన్‌రోల్ చేసుకుంటే ప్రభుత్వం తరపున ఈ, ఈ సదుపాయాలు పొందవచ్చని తెలియజేశాం. ఇప్పుడు 31 జిల్లాలయ్యాయి, వాటిలో కూడా సదస్సులు పెట్టివారిని తప్పకుండా ఎడ్యుకేట్ చేసేందుకు ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. భవన నిర్మాణ కార్మికుడు చనిపోతే గతంలో రూ.2లక్షలు మాత్రమే చెల్లిస్తుండేది. కానీ, దానిని ఇప్పుడు రూ.6లక్షలుగా పెంచడం జరిగింది. పూర్తిగా అంగవైకల్యం పొందితే రూ.5లక్షలు చేశాం, ఒకవేళ పాక్షికంగా అంగవైకల్యం పొందితే రూ.4లక్షలు ఇచ్చేటట్లుగా మార్పులు చేసి వారు బెనిఫిట్ పొందేటట్లుగా చేయడం జరిగింది. ఈ విధంగా అందరికీ న్యాయం జరిగేవిధంగా చేస్తున్నాం. ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లుగా అనిపిస్తే మా దృష్టికి తీసుకురావాలని తమద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తూ, ఒకవేళ అటువంటివి ఏమైనా వస్తే వెంబడే అధికారులతో చెప్పి రెక్టిఫై చేసేవిధంగా చర్యలు చేపడుతామని తెలియజేస్తున్నాను.

లేబర్ డిపార్టుమెంట్‌కి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో రూ.4.5కోట్లు ఉన్నాయి. ఆ నిధులు కూడా మన రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి లేఖ వ్రాయడం జరిగింది, త్వరలోనే ఆ నిధులు కూడా వస్తాయని తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక మండలి నుండి రాష్ట్రవాటా క్రింద రావాల్సిన సెస్ సొమ్ము మొత్తం దాదాపు రూ.435.55కోట్లు మనకు రావాల్సి ఉంది. ఇవన్నీ మన రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు మేము ప్రయత్నం చేస్తున్నాము.

భవన నిర్మాణ కార్మికులకు పూర్తిగా రక్షణ ఇచ్చే కార్యక్రమం మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ఈ వెల్ఫేర్ బోర్డు నుండి వీరికి న్యాయం చేసేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తున్నామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (మైకు లేకుండా) : అధ్యక్షా మాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ ఛైర్మన్ : మీకు క్వశ్చన్ అవర్ అయిపోయాక ఇస్తాను. క్వశ్చన్ అవర్ అయిపోనివ్వమని చెబుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీ టి.సంతోష్ కుమార్ మరియు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నుండి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఎల్.ఓ.పి.గా ఈ విధంగా చేయడం భావ్యం కాదు. చెబుతున్నాను కదా క్వశ్చన్ అవర్ అయిపోయాక మాట్లాడిస్తానని. అయిపోయిన క్వశ్చన్ మళ్లీ తీసుకోవడం వీలు కాదు. క్వశ్చన్ నెం.205(38).

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీ టి.సంతోష్ కుమార్ మరియు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వాకౌట్ చేయడం జరిగింది)

EVACUATION OF RESIDENTS OF DHACHARAM VILLAGE, SANGAREDDY DISTRICT

LCQ No. 2051 (38)

Given Notice of by Sri V. Bhoopal, MLC:- Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

a) Whether it is a fact that the Residents of Dacharam Village in Guddimadidala Mandal of Sangareddy District were evacuated as part of extension of Air Fore Academy ;

b) If so, the details of land allotted and the construction of houses taken up under Relief and Rehabilitation; and

c) The time by which the said works will be completed ?

Deputy Chief Minister (Revenue) (SRI MOHAMMED MAHMOOD ALI):- (a) Yes Sir,

(b) An amount of Rs.14.40 crores was sanctioned under rehabilitation & Resettlement purpose and Rs.7.20 cores was deposited by the Defence authourities with the collector of erstwhile Medak District on 30.03.2012. Certain Rehabiltation works have been to accommodate the villagers of Dacharam Village in the Government land to the extant of Ac.40.22 Gts. situated in Kistaipally Village of Jinnaram Mandal, Sangareddy District. A housing layout was prepared along with basic amenities and the work was entrusted to the Panchayat Raj Department for execution.

(c) Does not arise. As the Hon'ble High Court in its common order in WP Nos.32743, 33649 and 33651 of 2014, dated:31.02.2015 has ordered that the claim of the villagers is baseless, invalid and untrustful and further ordered that the amount of Rs.7.20 Crores deposited by the Defence authorities shall be returned.

శ్రీ వి. భూపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు - మెదక్) : అధ్యక్షా, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు చెప్పింది నిజమే. కానీ, 1400ఎకరాలు అక్వైర్ చేసిన తరువాత చెల్లింపులు చేసిన మాట వాస్తవమే. అందులో ఇప్పుడు మెదక్ జిల్లా క్రిందకు వస్తున్న మూడు సర్వే నెంబర్ల మీద 70 ఎకరాలకు పేమెంట్ కాలేదు. ఆ పేమెంట్ కాలేదన్న విషయం డి.ఆర్.డి.ఏ. వారు కూడా ఒప్పుకుంటున్నారు. కాబట్టి, అక్కడి భూ నిర్వాసితులకు సిసిఎల్ఏ ద్వారా కలెక్టర్ గారికి ఆదేశాలు ఇప్పించి వెంటనే పేమెంట్స్ చేయించాలని కోరుతున్నాను. కిష్టయ్యపల్లిలో ఫ్లాట్స్ ఇచ్చిన మాట కూడా వాస్తవమే. అక్కడ మొత్తం 380 ఫ్లాట్లు చేయగా 326ఫ్లాట్లు ఇచ్చారు, ఇంకా 54 ఫ్లాట్లవరకు ఇవ్వాల్సి ఉంది. దానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు. కానీ, ఏవైతే ఇండ్లను బుల్డోజ్ చేసినారో వాటి స్థానంలో ఇండ్లు కట్టిస్తారా అని తమ ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. అక్కడ ఫ్లాట్లు ఇవ్వడం జరిగింది, ఎమినిటీస్ ఇవ్వడం జరిగింది. కానీ, ఇండ్లు కట్టించి ఇవ్వకపోతే ఫ్లాట్లు ఇచ్చి, ఎమినిటీస్ ప్రొవైడ్ చేసి కూడా లాభం ఏమీ లేదు. లేదంటే, డబుల్ బెడ్ రూం ఇండ్లనైనా నిర్మించి ఇవ్వాలని తమ ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

آندھراپردیش کے اقتدار میں 1960-62 میں ایرفورس اکاڈمی قائم کرنے کے لئے Ministry of Defence نے ریاستی حکومت حیدرآباد، سنگاریڈی ضلع کے تیرہ گاؤوں میں 6,807.13 ایکڑ زمین حاصل کی تھی۔ اوارڈ کے مطابق متاثرین کو 1962 میں ہی اس زمین کا معاوضہ بھی ادا کیا گیا تھا۔ ایرفورس اکاڈمی نے اس زمین میں 5,000.15 ایکڑ زمین کی fencing کر لی تھی۔ مابا قی 1492 ایکڑ کی fencing نہیں کرنے پر گاؤں کے لوگوں کی ایک غلط فہمی تھی کہ یہ زمین ایرفورس کی نہیں گاؤں کی

ہے۔ 2014-15 میں Ministry of Defence کی طرف سے 1492.16 ایکڑ زمین اپنی ملکیت میں لے کر project open test range facility کے لئے DRDO کے حوالے کر دیا گیا۔ عوام کے شدید مطالبہ پر اور حالات کے پیش نظر rehabilitation and resettlement کے تحت Ministry of Defence نے 14.40 کروڑ منظور کرتے ہوئے اس کا 50% یعنی 7.20 کروڑ 30 مارچ 2012 کو ضلع کلکٹر میدک کے حوالے کیا۔ اس رقم سے واچارام گاؤں کی عوام کو بسانے کے لئے کشاپلی گاؤں میں سروے نمبر 166 میں 40 ایکڑ، 22 گنٹہ زمین کی نشاندہی حکومت کی جانب سے کی گئی۔ یہ کام محکمہ پنچایت راج کو سونپتے ہوئے تمام سہولت سے آراستہ 300 گز کے پلاٹ کا layout بنایا گیا۔ اس دوران واچارام کے چند خاندانوں نے ریاستی حکومت، DRDO اور ضلع کلکٹر کے خلاف غیر قانونی طور پر ان زمینوں کو حاصل کرنے اور معاوضہ نہ دینے کا الزام لگاتے ہوئے ان کے خلاف Hon'ble High Court of Andhra Pradesh میں Writ Petition No. 32743, 33649, 33650 and 33651 of 2014 کے تحت مقدمہ دائر کیا تھا۔ یہ لوگ موجودہ مارکٹ ریٹ کے مطابق اپنی زمینوں کا معاوضہ طلب کر رہے تھے۔ Hon'ble High Court نے اپنے Common Order dt. 31.3.2015 کو اس معاملہ میں فیصلہ سناتے ہوئے درخواست گزاروں کے الزام کو بے بنیاد قرار دیا۔ Ministry of Defence کی جانب سے جمع کردہ 7.20 کروڑ رقم واپس کرنے کا حکم دیا جس کے بعد راحت کاری کا کام رک گیا۔ Hon'ble High Court نے درخواست گزاروں کو ایک سہولت دی کہ آپ CCLA سے رجوع ہوں، CCLA آپ کے بارے میں اور بھی جو فیصلہ لے گا، اس کو قبول کیا جائے گا۔ تو ضرور ہمارے بھوپال ریڈی MLC صاحب نے جو کہا، یہ عوام ہماری اپنی عوام ہے، ہم ضرور کلکٹر سے بات کرتے ہوئے انہیں راحت پہنچانے کے لئے جو بھی راحت کا کام ہوگا، اسے ضرور پورا کریں گے۔

శ్రీ వి. భూపాల్‌రెడ్డి: అధ్యక్షా, అక్కడ ఇండ్లు కోల్పోయిన వారికి ఇండ్లు కట్టించి పునరావాసం చేయమని కోరుతున్నాను. ఒకటి-70 ఎకరాల మీద పేమెంట్ ఇవ్వాలా? లేదా పరిశీలించాలి. రెండవది-కాంపెన్‌జేషన్ క్రింద వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమా? లేదా ఏదైనా కాంపెన్‌జేషన్ ఇచ్చి వారినే ఇండ్లు నిర్మించుకోమంటారా తెలియజేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏదైతే 70 ఎకరాల్లో ఉన్నటువంటి ప్రజలు వారి ఇండ్లు కోల్పోయారో వారికి తప్పనిసరిగా న్యాయం చేస్తాం. ఇంకా ఆ అంశానికి సంబంధించిన వివరాలు ఏమైనా ఉంటే తదుపరి నాకు పంపిస్తే మెదక్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అక్కడి ప్రజలకు న్యాయం చెస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

(వాకౌట్ చేసిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, శ్రీ టి. సంతోష్‌కుమార్ మరియు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తిరిగి రావడం జరిగింది)

## సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం

ప్రశ్న నెం.1942(39)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, పొంగులేటి సుధాకర్ రెడ్డి, టి.సంతోష్ కుమార్, కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) అనేకమంది పోలీసు సిబ్బంది సివిల్ వివాదాలలో జోక్యం చేసుకుంటూ, సెటిల్‌మెంట్లు చేసి, ధనాన్ని కూడబెడుతున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) ఈ విషయంలో కొంతమంది పోలీసు అధికార్లు సస్పెండు అయిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, నియమవాలు, చట్టాలను, పోలీసులు అనుసరించేలా చూడటానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన హోంశాఖ మంత్రి (శ్రీ నాయిని నర్సింహారెడ్డి):- అ) కొంతమంది పోలీసు సిబ్బంది సెటిల్‌మెంట్లు చేయడానికి సివిల్ వివాదాలలో జోక్యం చేసుకుంటున్నట్లు కనుగొనడమయింది.

ఆ) అవునండీ. ఐదుగురు (5) పోలీసు అధికారులను సస్పెండు చేయడమయింది.

ఇ) పోలీసు అధికారులెవరూ సివిల్ వివాదాలలో జోక్యం చేసుకోకూడదనే స్థాయి గా సూచనలు ఉన్నాయి. సదరు సంఘటనలు గుర్తించినపుడు, చెడు ప్రవర్తన / ప్రమేయ తీవ్రత ఆధారంగా సంబంధిత పోలీసు అధికారులపై తగిన క్రమశిక్షణ చర్యను తీసుకోవడమయింది. అవసరమైనపుడు క్రిమినల్‌కేసులను కూడా నమోదు చేయడమవుతుంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకున్న కొంతమందిపై చర్యలు తీసుకున్నామని గౌరవ హోంశాఖ మంత్రివర్యులు చెబుతున్నారు. డిపార్టుమెంట్‌లో కలెక్షన్ చేయాలని బలవంతపెడుతున్నారని సిద్ధిపేట పట్టణంలోని రామకృష్ణా రెడ్డి అనే ఎస్.ఐ. అక్కడున్నటువంటి శ్రీధర్ గౌడ్, డి.ఎస్.పి. మరియు ఇన్‌స్పెక్టర్ మీద ఆరోపణ చేస్తూ ఒక సూసైడ్ నోట్ వ్రాసి సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే. నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఓపెన్‌గా అలాంటివి రెండు, మూడు కేసులు జరిగాయి. ఆ సంఘటనల్లో ప్రభుత్వం చర్యలు ఏమి తీసుకుందో తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే ఈ రామకృష్ణా రెడ్డి ఇచ్చిన సూసైడ్ నోట్‌లో ఇప్పటికే

రూ.15లక్షలు కలెక్ట్ చేసి ఇచ్చాను, ఇంకా రూ.15లక్షలు కలెక్ట్ చేసి ఇవ్వమని అంటున్నారని వ్రాయడం జరిగింది. ఆ విషయంలో ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు? దానికి కారణమైన శ్రీధర్ గౌడ్ గారిని అక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ చేస్తే సరిపోతుందా? వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, టాప్ లెవల్‌లో టెర్రరిస్టులని అదుపు చేయడంలో గానీ, కౌంటర్ ఇంటలిజెన్స్ మెకానిజంలో గానీ, సైబర్ కంట్రోల్ ఇంకా చేయాల్సి ఉంది. మొత్తంమీద దేశ పోలీస్ శాఖలో, గ్రేహౌండ్స్ మెకానిజంలో హైదరాబాద్ మరియు మన రాష్ట్రంలో పని చేస్తున్న పోలీసులందరికీ మంచి పేరు ఉంది. సివిల్ మ్యాటర్స్‌లో ఇన్‌వాల్వ్ కాకూడదు, ఠాణా తీర్పులు చేయవద్దు, సెటిల్‌మెంట్లు చేయవద్దు, ఒత్తిడులు చేయవద్దు, ఎలాంటి వసూళ్లు చేయవద్దని ప్రభుత్వం ద్వారా strict instructions ఉన్నప్పుడు, చెడు పేరు రావడానికి ఇంతపెద్ద అమృతం ఉన్నప్పటికీ, ఒక్క విషపు చుక్క చాలు. IG-Intelligence, DGP, Home Minister, Chief Minister లెవల్లో మానిటర్ చేసి స్ట్రిక్ట్‌గా ఒకమెస్సేజ్ పంపించవలసిన అవసరం ఉంది. ఎల్.ఓ.పి. గారు చెప్పినట్లు రామకృష్ణా రెడ్డి సంఘటనతో పాటు ఐదారు సంఘటనలు జరిగాయి. పోలీసులు ఎంతసేపటికీ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారమే చేయాలి తప్పితే, సివిల్ మ్యాటర్ అంశాల్లో జోక్యం చేసుకోకూడదు. రామకృష్ణా రెడ్డి ఆత్మహత్యల్లాంటి సంఘటనలు పునరావృతం అయితే ఇంతమంచి పేరున్నటువంటి పోలీస్ వ్యవస్థకు మచ్చ వచ్చే ప్రమాదం ఉంది. అందుకని పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, ఆ దిశలో చేపడుతున్న చర్యలేమిటని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, నయీమ్ విషయంలో Sub-Inspector స్థాయి నుండి DGP స్థాయివరకు చాలామంది పోలీస్ అధికారులకు నయీమ్‌తో సంబంధాలున్నాయని ఎన్నోసార్లు టీవీలల్లో, వార్తా పత్రికల్లో రావడం జరిగింది. ఈ విషయం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. నయీమ్ ఎన్‌కౌంటర్ అయిపోయి ఇన్ని రోజులు గడిచినప్పటికీ ఏదో చిన్న, చిన్నగా ఎం.పి.టి.సి., జడ్.పి.టి.సి.లపై పి.డి. యాక్టు క్రింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేస్తున్నారు. కానీ, డిజిపి స్థాయి అధికారులతో సంబంధాలున్నాయని, డైరీలో పేర్లు దొరికినప్పటికీ ఆయన ద్వారా వేల కోట్లు సంపాదించుకున్న పోలీస్ అధికారులెవ్వరి మీద ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయలేదు, వారినెవ్వరినీ అరెస్ట్ చేయలేదు. విషయం తెలిసినప్పటికీ అరెస్ట్ చేయడం లేదంటే మనం ప్రజలకి మెస్సేజ్ ఏమి పంపిస్తున్నాము? ఇలా అయితే అధికారులకి ఏవిధమైన భయం ఉంటుందో తెలియజేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**11.20 ఉ.** శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, నిన్న నేను ప్రస్తావించిన స్పెషల్ మెన్షన్‌లో హైదరాబాద్ సిటీలో హుమయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఒక ఏసిపి ఫిర్యాదు చేశారు. అఫీషియల్‌వాట్సప్‌లో అబ్జెక్షనబుల్ రిమార్క్స్ ఆ ఏసిపి పెట్టడం వల్ల క్యాస్ట్‌కు ఒక క్యాస్ట్‌కు hatred పెరుగుతున్నది. అక్కడ ఫిర్యాదు చేసి రెండు, మూడు రోజులవుతోంది. ఇప్పటి వరకు FIR కూడా ఫైల్ చేయలేదు, వారిపైన ఎలాంటి కేసు తీసుకోలేదు. Reservation Constitution question చేస్తూ, ఆ విధంగా వాళ్లు కామెంట్ చేయడం చాలా బాధాకరం, శోచనీయం. దయచేసి వారిపైన కఠిన చర్య తీసుకోవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, ఇంతకు ముందు రాజగోపాల్‌రెడ్డి గారు మాట్లాడారు. నయీం కేసుకు, ఈ ప్రశ్నకు సంబంధం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో పోలీసు బృందం ఉంది. నయీం కేసును సిట్ బృందం దర్యాప్తు చేస్తుంది. అందువల్ల ఆ ఇష్యూ గురించి చెప్పడం, క్లోజ్‌చేయడం సబబు కాదు. ఈ కేసుకు సంబంధించి 200 మంది మీద కేసు పెట్టి దాదాపు 160 మందిని అరెస్టు చేసి, వారిమీద సిట్ బృందం దర్యాప్తు చేస్తోంది. కాబట్టి అందులో interfere కావడం సమంజసం కాదు. దయచేసి దీనిగురించి సెపరేట్ క్వశ్చన్ వేయండి, తప్పకుండా దానికి సమాధానం మేము ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి : అధ్యక్షా, నయీం కేసుకు సంబంధించి పోలీసులు, మాఫియా కలిసి పెద్ద ఎత్తున చేశారు కాబట్టే నేను అడగడం జరిగింది. గౌరవ మంత్రిగారు ఈ కేసును సిట్ బృందం దర్యాప్తు చేస్తుందని చెప్పారు. ఇంతవరకు ఒక్కరి మీద కూడా FIR ఫైల్ చేయలేదు. పుణ్యకాలం 5 సంవత్సరాలు అయిపోతోంది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మేము చర్యలు తీసుకుంటామని అన్నారు. వారు ఎప్పుడు ఈ కేసు మీద చర్యలు తీసుకుంటారు? ఇంత వరకు ఒక పోలీసు అధికారినీ అరెస్టు చేయలేదు, ఒక ప్రజా ప్రతినిధి మీద కూడా ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, నయీం కేసులో ఇంకో ఫార్మ్‌లో రమ్మన్నారు. ఈ కేసులో నిందితులు ఎవరూ కూడా లేరని

వార్తా పత్రికల్లో వచ్చింది. ఈ కేసు విషయమై సిట్ బృందం దర్యాప్తు చేస్తున్నప్పుడు హైకోర్టులో అఫిడవిట్ ఇచ్చిన విషయం గురించి దయచేసి చెప్పవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : అందరూ కూర్చోండి. హోం మినిస్టర్ గారు సమాధానమిస్తారు.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, వారు వేసిన క్వశ్చన్‌ను, వారే డైవర్ట్ చేసుకుంటున్నారు. వారు వేసిన ప్రశ్న... ప్రైవేటు సెటిల్‌మెంట్లల్లో పోలీసులు కలుగజేసుకోవద్దని చెప్పారు, దానికి నేను సమాధానం పూర్తిగా చెప్పలేదు. వారు ఇందులో నయీం కేసును తీసుకొచ్చారు. నయీం కేసుకు సంబంధించి 200 మంది మీద కేసు పెట్టడం జరిగింది. అందులో 126 మందిని అరెస్టు చేయడం కూడా జరిగింది. సిట్ బృందం దర్యాప్తు చేస్తోంది. నిందితుడు ఎంత మొనగాడైనా ఈ కేసును వదిలి పెట్టే సమస్యే లేదు. రాజకీయ నాయకులు గాని, పోలీసు అధికారులు గాని ఎవరు ఉన్నా, ఏ పార్టీ ఉన్నా ఎవరినీ వదిలిపెట్టము. తప్పకుండా వారిమీద యాక్షన్ తీసుకుంటాము వారు ఎలాంటి ఆలోచన చేయాల్సిన అవసరం లేదు.

అలాగే సిద్ధిపేట జిల్లాలో రామకృష్ణారెడ్డి ఆత్మహత్య గురించి ఇందులో వారు ప్రస్తావించారు. దానిమీద ఎంక్వైరీ జరుగుతోంది. ఆరోజు రామకృష్ణా రెడ్డి ఆత్మహత్య గురించి వారి కుటుంబం వచ్చి నన్ను కలిసినప్పుడు నేను గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, డిఎస్పీ, సబ్ ఇన్‌స్పెక్టర్లు అందరిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఈ కేసు విషయమై ఉత్తమ కుమార్ రెడ్డి గారు కూడా నాతో మాట్లాడడం జరిగింది. నేను చనిపోయిన అతని కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ఎంక్వైరీ చేపిస్తున్నాము. ఆ దర్యాప్తు జరిగిన తరువాత ఆయన ఆత్మహత్య గురించి పూర్తి వివరాలు చెబుతాం.

సివిల్ తగాదాల విషయంలో ఎస్‌ఐలపై వేరు వేరు కేసుల విషయంలో దర్యాప్తు జరుగుతున్న విషయం వారికి తెలియజేస్తున్నాను. అందులో మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జీవన్ ప్రసాద్ అనే వ్యక్తి తరుపున సరూర్‌నగర్ క్రైమ్ ఎసిపి శ్రీరాముల్‌నాయక్‌ను పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ పి. సైదులు మరియు బాలనగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐ నర్సింగ్ రాఠోడ్‌లు ఒక సివిల్ తగాదాలో కల్పించుకొని ఆయన మీద వత్తిడి చేశారు. ఈ విషయంలో మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నాము. ఎసిపిని బదిలీ చేశాము. ఇద్దరు ఎస్‌ఐలను కూడా సస్పెండ్ చేశాము. వివిధ ఐపిఎస్ సెక్షన్ల క్రింద మరియు మనీ లాండరింగ్ యాక్ట్ సెక్షన్ల క్రింద కరీంనగర్ సిఐడి వింగ్‌లో డెప్యుటేషన్‌లో పని చేస్తున్న ఎఎస్‌ఐ మోహన్ రెడ్డి మరియు కానిస్టేబుల్ వారందరి పైన కేసు నమోదు చేశాం. వీరిపైన ఇతర కేసులు కూడా ఉన్నాయి. దర్యాప్తు కూడా జరుగుతోంది. వారిని సస్పెండ్ కూడా చేయడం జరిగింది.

మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా పని చేస్తున్న శ్రీనివాస్ రావు ఒక సివిల్ తగాదాలో జోక్యం చేసుకున్నాడని సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా క్రిమినల్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నాము. ఇతన్ని కూడా సస్పెండ్ చేయడం జరిగింది. పోలీస్ అధికారుల పనితీరును సివిల్ అధికారులచే నిశితంగా పరిశీలించడమే కాకుండా, కఠినమైన వైఖరిని అవలంభించడం జరుగుతుంది. సివిల్ తగాదాల విషయంలో Standard Operation Procedure ను అవలంబించడం జరుగుతుంది.

సివిల్ తగాదాల్లో కల్పించుకున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. Non-focal posts, transfer, voluntary retirement లో పెట్టడం, సస్పెండ్ చేయడం కూడా జరుగుతుంది. అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా పెడుతున్నాము. సివిల్ తగాదాలో కల్పించుకొని పోలీస్ సిబ్బందిపై ఫిర్యాదులు చేయడానికి వెనుకాడవొద్దని బాధితులను, ప్రజలను చైతన్య పరుస్తున్నాము. ఈ Standard Operation Procedure ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని పోలీస్ సిబ్బంది, ఇట్టి సివిల్ తగాదాలకు సంబంధించి ఒకే విధంగా స్పందించడం జరుగుతుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. సివిల్ తగాదాలకు పోలీసులు పోకూడదు. ఈ సివిల్ తగాదాల విషయంలో..... నా దగ్గర డబ్బులు తీసుకున్నాడని, నా ల్యాండ్ తీసుకొని ఇవ్వడం లేదని, నా ఇంట్లో నుంచి నన్ను వెళ్లగొట్టాడని, నా ఇల్లు ఖాళీ చేయడంలేదని ఇటువంటి కేసులతో రోజు నా దగ్గరకు 20 నుండి 30 మంది దాకా వస్తుంటారు. చిట్టీలు పెట్టి లక్షలు లక్షలు ముంచేసి ఉడాయించి వెళ్లిపోవడం వలన చాలా మందికి అన్యాయం జరుగుతోంది. ఇటువంటి వాటి మీద ఒక చట్టాన్ని తీసుకొచ్చి, వారి మీద యాక్షన్ తీసుకునే విధంగా ఒక అవకాశం కల్పించినట్లయితే, సివిల్ తగాదాలలో పోలీసులు interfere కారు.

ప్రకాశం జిల్లాకు చెందిన ముగ్గురు షాద్‌నగర్‌లో ఇండస్ట్రీ పెట్టుకున్నారు. అందులో ఒకరిని వెళ్లగొట్టి ఇద్దరు ఇండస్ట్రీని నడిపిస్తున్నారు. గొడవ చేస్తే రూ.90.00 లక్షలకు ప్రామిసరీ నోటు

రాసిచ్చాడు. మూడు సంవత్సరాలైంది అతను ఆ ప్రామిసరీ నోటు ఇవ్వడం లేదు. నేను మాదాపూర్ సిఐకి ఫోన్ చేసి..... ఇతనికి ప్రామిసరీ నోటు ఉంది, ఇప్పియమని చెబితే, సివిల్ కేసులో మేము interfere కాకూడదు కదా సార్ అని చెప్పాడు. ప్రామిసరీ నోటు ఉంది కాబట్టి సివిల్ కేసు పెట్టి అతన్ని జైల్లో పెట్టవచ్చు. ఆ అధికారం పోలీస్‌కు ఉంది. ఈ విధంగా చాలా మంది అప్పులు ఇచ్చిన వారు, ఫ్లాట్లు కొన్న వారు లేకపోతే అడ్వాన్స్ ఇచ్చిన వారు అందరూ ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి మనమందరం సీరియస్‌గా ఆలోచించి గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి దీనిపైన ఒక చట్టాన్ని తయారు చేసి యాక్షన్ తీసుకునే విధంగా ఆలోచన చేద్దాం.

శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజకవర్గం–మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, గతంలో కూడా పోలీసులు సివిల్ తగాదాలలో interfere కావొద్దని హైకోర్టు డైరెక్షన్స్ ఇచ్చింది. హోం మినిస్టర్ గారు చెప్పినట్లు, చాలా కాలనీలలో చిట్‌ఫండ్స్ పేరుతో మోసం చేసి వెళ్లి పోతున్నారు. Protection of Depositors' Act పోలీస్ స్టేషన్స్‌లో కూడా సివిల్ కేసులకు ఇక్కడికి రాకూడదని బోర్డు పెడితే బాగుంటుందని నా ఆలోచన. ప్రామిసరీ, చెక్ బౌన్స్ విషయంలో ఒక యాక్టు తీసుకొచ్చినట్లయితే బాగుంటుంది. ఛీటింగ్ కేసు ఎక్కడైతే రికవరీ సివిల్ కేసులు ఉన్నప్పటికీ కూడా దాంట్లో criminal element ఉంటుంది కాబట్టి దాని గురించి కూడా ఆలోచించినట్లయితే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఇవ్వాళ హౌస్‌లో గౌరవ హోం మినిస్టర్ గారు సివిల్ కేసులకు సంబంధించి ఒక యాక్టును తీసుకు రావాలని ఒక మంచి సజెషన్స్ ఇచ్చారు. నిజంగా ప్రామిసరీ నోటు విషయంలో గాని, చెక్ బౌన్స్ విషయంలో గాని, యాంటీ డౌరీ కేసు విషయంలో గాని, ప్రయివేటు ల్యాండ్స్ కేసుల విషయంలో గాని మోసం జరుగుతున్న మాట వాస్తవం. పోలీసులు కూడా కొన్ని కేసుల తగాదాల్లో యాక్షన్ తీసుకోలేరు. దానికి గౌరవ హోం మినిస్టర్ గారు ఒక చట్టాన్ని తీసుకొద్దామని చెప్పారు. అందుకు నేను మా కాంగ్రెస్ పార్టీ తరఫున స్వాగతిస్తున్నాను. ఖచ్చితంగా అటువంటి చట్టాలను తీసుకురావడానికి హోంమంత్రి వర్యులు ముందుకు రావాలి సార్. మా కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని రంగాలలో సహకరిస్తామని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మా ప్రశ్న ఏమిటంటే, అలాంటి వాటిలో నేరుగా ఒక సూసైడ్ నోటు వ్రాసి చనిపోయి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇంకా ఎంక్వైరీ జరుగుతూనే ఉందని ప్రభుత్వం అంటోంది. కొంతమంది క్రింది స్థాయి పోలీస్ అధికారులు ఏమంటున్నారంటే, పై స్థాయి అధికారులను వదిలిపెట్టి ఎస్ఐల మీద, క్రింది స్థాయి పోలీస్ అధికారుల మీదనే కేసులు నమోదు చేస్తున్నారని అధికారుల మీద యాక్షన్ తీసుకోకుండా మాలాంటి క్రింది స్థాయిలో ఉన్న వారి మీదనే ఆరోపణలు చేస్తున్నారని అంటున్నారు. శ్రీధర్ గౌడ్ అనే వ్యక్తి డిఎస్పీకి లంచం ఇచ్చినట్లు చెప్పినా, అతని మీద చర్యలు తీసుకోకుండా మాలాంటి కానిస్టేబుల్స్ మీద ఆరోపణలు చేస్తున్నారని అంటున్నారు. నేరం చేసిన వారు ఎంత పెద్ద వారైనా వారిని వదిలి పెట్టకుండా, ఆ కేసును నీరు కార్చకుండా చూడమని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ హోం మంత్రి గారు అఖిల పక్షాన్ని పిలిచి మంచి చట్టాన్ని తీసుకురావలసిన అవసరముంది. ఇలాంటి పరిస్థితి వచ్చినప్పుడు ఒక టోల్ ఫ్రీ నెంబరు public domain లో పెట్టినట్లయితే బాగుంటుంది. చాలా ఇబ్బందులవుతున్నాయి. వారు కొత్తగా తీసుకుచ్చే చట్టాన్ని మేము స్వాగతిస్తాము. అఖిల పక్షాన్ని కూడా పిలిచినట్లయితే ఇంకా అనేక సలహాలు వస్తుంటాయని తమరి ద్వారా గౌరవ హోం మంత్రి గారికి సూచన చేస్తున్నాము.

శ్రీ నాయిని నర్సింహా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఎన్. రామచంద్ర రావు గారు చెప్పినట్లు, చిట్‌ఫండ్స్‌కి సంబంధించి, రిజిస్టర్డ్, నాన్ రిజిస్టర్డ్ ఉన్నాయి. కాబట్టి వాటి మీద యాక్షన్ తీసుకోవడానికి చాలా కష్టమవుతున్నది. తప్పకుండా ఇంతకుముందు నేను చెప్పినట్లు వీటిమీద ఒక చట్టాన్ని తీసుకొచ్చినట్లయితే అందరికీ న్యాయం జరుగుతుంది. పోలీసులు కూడా నేరుగా interfere కాకుండా, చట్ట ప్రకారంగా యాక్షన్ తీసుకునే విధంగా అవకాశముంటుంది. సమస్యలు కూడా పరిష్కారమవుతాయి కాబట్టి తప్పకుండా గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లు, గౌరవ ముఖ్యమంత్రిగారితో మాట్లాడి సలహా తీసుకొని దీనిమీద తప్పకుండా ఒక చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తాం.

## రాష్ట్రంలో ట్రామా కేర్ కేంద్రాలు

ప్రశ్న నెం. 1993 (40)

సర్వశ్రీ బలసాని లక్ష్మీనారాయణ, ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.సి.లు:–గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) రాష్ట్రంలో కొత్త ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా ?

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి ?

(ఇ) అందులో నియమించిన సిబ్బంది వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి (డా. సి. లక్ష్మారెడ్డి) :- (అ) అవునండీ.

(ఆ) ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి శాఖ, "సామర్థ్య పెంపుదల కోసం సహాయం" అనే ట్రామా కేర్ పథకాన్ని ప్రారంభించింది. 11వ మరియు 12వ పంచవర్ష ప్రణాళికల కాలంలో జాతీయరహదారులపై ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యవసర సదుపాయాలను తాజాపరిచి, పటిష్టపరచడానికి ఆర్థిక సహాయాన్ని అందించింది.

ఉద్దేశం : (1) జాతీయ రహదారులపై (ప్రమాదం జరుగు ప్రాంతాలు) రాష్ట్రప్రభుత్వ ఆసుపత్రులలో ప్రమాద, అత్యవసర సంరక్షణ సేవలను తాజాపరచడం (2) నిర్మాణం, ప రి క రా ల కొనుగోలు, హెచ్ఆర్ నియమకం, ట్రామా కేర్ సదుపాయాలను తాజాపరచడానికి కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం.

తెలంగాణ రాష్ట్రంలో గుర్తించి, నిధులు సమకూర్చిన మొత్తం ట్రామా కేర్ సెంటర్లు (11వ &12వ పంచవర్ష ప్రణాళిక) - **4** కేంద్రాలు (ఎ) II వ స్థాయి కేంద్రాలు : (1) రిమ్స్, ఆదిలాబాదు & (2) ప్రభుత్వ ఆసుపత్రి, నిజామాబాదు. (బి) III వ స్థాయి కేంద్రాలు: (1) ప్రభుత్వ ఆసుపత్రి, మహబూబ్‌నగర్, (2) జిల్లా ఆసుపత్రి, కామారెడ్డి.

(ఇ) టివివిపి నియంత్రణలోని కామారెడ్డి ప్రాంతీయ ఆసుపత్రి వద్ద గల ట్రామా కేర్ సెంటర్ రెగ్యులర్ ఆసుపత్రి, సిబ్బందితో పనిచేస్తున్నది. నాలుగు ట్రామా కేర్ సెంటర్లన్నింటి కోసం సిబ్బంది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, కేంద్రప్రభుత్వం 11వ మరియు 12వ పంచవర్ష ప్రణాళికలో జాతీయ రహదారులలో జరిగేటటువంటి యాక్సిడెంట్ జోన్స్‌ను గుర్తించే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు ఉంది. నేను గౌరవ మంత్రిగారిని అడిగేది, నేషనల్ హైవేస్ ఏవైతే ఉన్నాయో, అన్ని ప్రాంతాలలో ఉన్నటువంటి ఏరియా హాస్పిటల్, హెడ్ క్వార్టర్ హాస్పిటల్ లేకపోతే ప్రైమరీ హెల్త్ సెంటర్లు నేషనల్ హైవేస్‌లో ప్రతి 50 కిలోమీటర్లకు ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేసి, అక్కడ సిబ్బందిని కూడా నియమించాలి. దీనికి సంబంధించి ఇప్పటి వరకు కేంద్రప్రభుత్వం మన రాష్ట్రాన్ని నిధులు ఏమైనా విడుదల చేసిందా? చేస్తే ఎన్ని నిధులు ఇచ్చింది? ఎంతమంది సిబ్బందిని నియమించింది? తెలుపవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ : అధ్యక్షా, నేషనల్ హైవే రోడ్డు నెం.44 మీద చాలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. కామారెడ్డి నుంచి నిర్మల్ వరకు ఒక కామారెడ్డి తప్పితే ఎక్కడా కూడా ట్రామా కేర్ సెంటర్లు లేవు. తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేది, నవయుగ కన్‌స్ట్రక్షన్స్ వారు రోడ్డు నిర్మాణం చేసినప్పుడు ఇండల్‌వాయి దగ్గర ఆసుపత్రిని స్థాపించడం జరిగింది. వారికి బిల్డింగ్ సదుపాయం కూడా ఉంది. కాంట్రాక్ట్ అగ్రిమెంట్‌లో కూడా.... మేము ఇక్కడ ట్రామా కేర్ సెంటర్‌కు అన్ని సదుపాయాలు కల్పిస్తాం, డాక్టర్లను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి ఇండల్‌వాయిలో శాంక్షన్ అయినా ట్రామా కేర్ సెంటర్ గత ప్రభుత్వ హయాంలో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందువల్ల నేషనల్ హైవేలో జరుగుతున్నటువంటి ప్రమాదాలకు మళ్లీ 30, 40 కిలోమీటర్లు నిజామాబాద్‌కు వెళ్లవలసి వస్తోంది.

కాబట్టి నేను గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే, నవయుగ కన్‌స్ట్రక్షన్స్ వారికి టోల్‌గేట్ దగ్గర ఇప్పటికే బిల్డింగ్స్ ఉన్నాయి. వారి దగ్గర అంబులెన్స్ కూడా ఉన్నది. కాబట్టి డాక్టర్లను పెట్టి, అక్కడ ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లయితే ఆ ప్రాంతంలో జరిగేటటువంటి ప్రమాదాల బారిన క్షతగాత్రులకు తొందరగా చికిత్స చేసే అవకాశముంటుంది. ఆ విధంగా ఆలోచన చేసినట్లయితే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

**11.40 ఉ.** శ్రీమతి ఆకుల లలిత (శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, నిజామాబాద్ జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ప్రోగ్రెస్‌లో ఉంది. దానికి సాధ్యమైనంత త్వరగా నిధులు విడుదల చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా ట్రామా కేర్ సెంటర్‌లో 38 మంది డాక్టర్స్ ఉంటారు. రేడియాలజీ డిపార్ట్‌మెంట్‌లో 8 మందిని రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. కానీ ఇద్దరు మాత్రమే ఉన్నారు. మిగిలిన వారిని కూడా రిక్రూట్ చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: అధ్యక్షా, కేంద్రప్రభుత్వం ట్రామా కేర్ సెంటర్స్‌కు రూ.28.8 కోట్లను శాంక్షన్ చేయడం జరిగింది. దానిలో రూ. 6.9 కోట్లు మాత్రమే విడుదల అయినాయి. ఇంకా రూ. 21.9 కోట్లు రావలసి ఉంది. నిధుల విడుదలలో జాప్యం వలన కొన్ని కార్యక్రమాలను చేయలేకపోయాము. వీటితో పాటు అన్ని ప్రభుత్వ డిస్ట్రిక్ట్ ఆసుపత్రులలో గామా, ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు

చేస్తున్నాము. గతంలో ఈ ఆసుపత్రులలో నిర్లక్ష్యం జరిగింది. వాటిలో ఐసియూ విభాగాలు లేకపోయాయి. ఇప్పుడు ఏరియా ఆసుపత్రులలో, డిస్ట్రిక్ట్ ఆసుపత్రులలో అల్ట్రాసౌండ్, సి.టి. స్కాన్ మొదలగు అత్యవసర సేవలను అందిస్తున్నాము. దీని ద్వారా యాక్సిడెంట్లు జరిగిన వెంటనే వారికి చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నాము. అలాగే 42 ఆసుపత్రులలో సియామ్స్ పరికరాన్ని సప్లై చేయడం జరిగింది. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో గ్రేడ్ -1 ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా బీబీ నగర్ ఆసుపత్రిలో కూడా లెవల్ 1 ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తమరి ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాము. పొందుపరిచిన ఆసుపత్రులే కాకుండా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏరియా, డిస్ట్రిక్ట్ ఆసుపత్రులలో అత్యవసర విభాగాలను ఏర్పాటు చేస్తున్నాము.

## II. సభా కార్యక్రమం

### 1. ప్రత్యేక ప్రస్తావనలు

A) శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) : అధ్యక్షా, రాష్ట్రంలో వ్యాసెక్టమీ మరియు ట్యూబెక్టమీ అనే రెండు పద్ధతులలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారు. వ్యాసెక్టమీ ఆపరేషన్ చేయడానికి కేవలం 5 నిమిషాలు మాత్రమే పడుతుంది. పురుషులు వ్యాసెక్టమీ ఆపరేషన్ చేయించుకుంటే వారికి ఎటువంటి అనారోగ్యం కలగదు మరియు వారికి పారితోషికం కూడా ఎక్కువగా ఇవ్వబడుతుంది. మహిళలు ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకుంటే అనారోగ్య పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఈ ట్యూబెక్టమీ ఆపరేషన్‌కి బదులుగా వ్యాసెక్టమీ ఆపరేషన్లను ప్రోత్సహించేటట్లుగా రాష్ట్రప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. సి. లక్ష్మారెడ్డి: ప్రత్యేక ప్రస్తావనను నోట్ చేసుకోవడం జరిగింది.

B) శ్రీ పురాణం సతీష్ కుమార్ : అధ్యక్షా, IKP మండల సమాఖ్యలో అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, అటెండర్స్ గత 12 సంవత్సరాలుగా పనిచేస్తూ మహిళలకు సేవలు అందిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులకు భద్రత కల్పిస్తామని వెరిఫికేషన్ కూడా చేయడం జరిగింది కానీ, దానిని ఇంతవరకు అమలు చేయలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ధరల ఆధారంగా అన్ని శాఖలలో ఉన్న అర్హత గల ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేస్తూ వేతనాలను పెంచడం జరుగుతోంది. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే మండల సమాఖ్యలో పనిచేస్తున్న వారి వేతనాలను కూడా పెంచాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ: ప్రత్యేక ప్రస్తావనను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి పంపించడం జరుగుతుంది.

C) శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, రెండు సంవత్సరాల క్రితం DSC (District Selection Committee) పరీక్ష నిర్వహిస్తామని పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. లక్షల మంది అభ్యర్థులు వారి యొక్క వయస్సు పెరుగుతోందని, మరలా ఎప్పుడు ఈ పరీక్ష నిర్వహిస్తారా అని ఎదురు చూస్తున్నారు. తక్షణమే నోటిఫికేషన్ జారీచేసి ఖాళీలను భర్తీ చేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. దీనితోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన రెసిడెన్షియల్ పాఠశాలల్లో టీచర్స్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ దానిని కూడా క్యాన్సిల్ చేయడం జరిగింది. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే ఈ టీచర్స్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ కూడా జారీ చేసి ఖాళీలను భర్తీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, సభ్యులు షబ్బీర్ అలీ గారు చెప్పిన దానిని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి పంపిస్తాము. టీచర్స్‌ని రిక్రూట్ చేస్తామని నిన్ననే ముఖ్యమంత్రిగారు చెప్పారు.

D) శ్రీమతి ఆకుల లలిత : అధ్యక్షా, అకాల వర్షాలు, వడగళ్ల వానలతో పంట నష్టం జరిగినప్పుడు నిజామాబాద్ జిల్లాలోని నా సొంత మండలమైన మక్లూర్ మండలం, చికిలి గుంజిలి అనే గ్రామాన్ని పర్యటించడం జరిగింది. ఈ వర్షాల కారణంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు, పెసర మొదలగు పంటలన్నీ దెబ్బతిన్నాయి. ఈ పంటలతోపాటు 64 ఇండ్లు కూడా దెబ్బతిన్నాయి. నిజామాబాద్ జిల్లాలోని నవీపేట మండలంలో దాదాపు 11000 ఎకరాలలో రైతులు నష్ట పోవడం జరిగింది. కౌలుదారులు చాలా బాధపడుతున్నారు. తమరి ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నాను. దెబ్బతిన్న 64 ఇండ్లకు కూడా సహాయం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ: శ్రీమతి ఆకుల లలిత గారు చెప్పినదానిని నోట్ చేసుకున్నాము. సంబంధిత మంత్రిగారికి పంపిస్తాము.

## 2. వాయిదా ప్రతిపాదన :

తెలంగాణలో మిర్చి, కందులకు ప్రభుత్వం కనీస మద్దతు ధర కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున సభను వాయిదా వేసి ఈ విషయం గురించి చర్చించాలని శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మొదలగు వారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

(టీ విరామం కొరకు సభను 15 నిమిషాలు వాయిదా వేయడమైనది.)

(The House, then adjourned at 11.50 a.m. for tea break)

12.00 మ. (టీ విరామానంతరం సభ మధ్యాహ్నం 12.15 ని.లకు పునః ప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్షస్థానం వహించారు.)

## III. 2017 – 2018 సంవత్సరపు వార్షిక ఆదాయం – వ్యయ పట్టిక (బడ్జెట్)పై సాధారణ చర్చ

MR. CHAIRMAN: I am to announce to the House that working lunch has been arranged in the dining hall of Jubilee Hall. All the Members are requested to participate in the lunch. Press is also invited.

2017-18 సంవత్సరపు బడ్జెట్‌పై సాధారణ చర్చపై మాట్లాడవలసిందిగా డా. పల్లా రాజేశ్వర రెడ్డిగారిని కోరుతున్నాను.

డా. పల్లా రాజేశ్వర రెడ్డి: అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగవ బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశమిచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ..

ఒకప్పుడు బడ్జెట్ అంటే అది ఎవరికీ అర్థం కాని విధంగా ఉండేది. ప్లాన్ ఏమిటి, నాన్ ప్లాన్ ఏమిటి, ప్రభుత్వం తీసుకునే అప్పులు ఏమిటి, పెట్టుబడులు ఏమిటి అనే అంశాలు సామాన్య ప్రజలకు బోధపడేది కాదు. ఇక ఉద్యోగస్తులైతే, బడ్జెట్ అనగానే మాకు ఆదాయపు పన్ను మినహాయింపులు ఎంతమటుకు ఇచ్చారు అనే విషయాలు చూస్తారు. అదే పారిశ్రామికవేత్తలు కన్సెషన్లు, ట్యాక్సు రిబేట్ల గురించి వెదుకుతారు. వినియోగదారులు ఎలక్ట్రానిక్ పరికరాలు, వాలు, తదితర వస్తువుల ధరలు ఏ మేరకు తగ్గాయని చూస్తారు.

కాని నేడు ఆ పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వ బడ్జెటయినా, లేక రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటయినా అన్ని వర్గాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రతి ఒక్క అంశాన్ని కూడా వారు పరిశీలనగా అధ్యయనం చేసి, లోటుపాట్లు తెలుసుకుంటున్నారు. మంచిచెడులు గ్రహించగలుగుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రస్తుత బడ్జెటు, దానిని ప్రజెంట్ చేసిన తీరు చాలా అద్భుతంగా ఉందని వారు ప్రశంసిస్తున్నారు. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో, మా ఆర్థిక శాఖామాత్యులు ఒకప్పటి వామపక్షవాది, విద్యార్థి నాయకులు, బహుజనుల యొక్క సమస్యలు బాగా తెలిసినవాడు, ప్రజల ఇబ్బందులు తెలిసినవాడు, తన అనుభవమంతా రంగరించి, చాలా సులభతరంగా అరటిపండు ఒలిచిపెట్టినట్లుగా ఈ బడ్జెటును రూపొందించారు. ఇంతకుముందు ప్లాన్ మరియు నాన్‌ప్లాన్ అని ఉండేవి బడ్జెట్‌లో. ఈ రోజు వాటిని ఏమని పిలుస్తున్నామో వాటి నిర్వచనాలతో సహా వివరించారు. Revenue, Capital Expenditure గురించి చాలా బాగా వివరించి చెప్పారు. ఒక ఖర్చు infrastructure కొరకు పెడుతుంటే, రెండవ ఖర్చు నిర్వహణ కొరకు పెడుతున్నాము. అలాగే రూపాయి రాకడని, పోకడని కూడా చాలా చక్కగా వివరించారు.

12.20 మ. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన సెంట్రల్ డెవల్యూషన్ ఏవిధంగా వస్తుంది, ఎన్ని రకాలుగా వస్తుంది, సెంట్రల్ గవర్నమెంటు నుంచి మనకు వచ్చిన గ్రాంట్లు ఏమిటి, స్టేట్ గవర్నమెంటులో మనకు వచ్చే పన్నులేమిటి, పన్నేతర ఆదాయం ఏమిటి.. ఇవన్నీ కూడా చక్కగా చాలా విపులంగా ఒక చదువుకున్న వ్యక్తికే కాకుండా ఒక సామాన్యునికి కూడా అర్థమయ్యేలా ఆర్థిక మంత్రిగారు బడ్జెటులో చెప్పారు. సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఇంత, స్టేట్ గవర్నమెంటు నుంచి ఇంత, మనకు అవసరమైన నిధులు ఏవిధంగా కేటాయిస్తున్నాం, ఖర్చులేమిటి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి, ఇవి లేనపుడు అప్పులు ఎలా తెచ్చుకోవాలి, ఎక్కడ ఆ అప్పును ఖర్చు పెట్టాలనే విషయాలను చాలా వివరంగా చెబుతూ బడ్జెటును ప్రవేశపెట్టారు. అందుకు నా తరపున, సభ్యుల తరపున ఆర్థిక శాఖామంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈరోజు అనేక పద్దుల గురించి, అనేక అంశాల గురించి మా మిత్రులు మాట్లాడారు. మా రాములు నాయక్ గారు ఎస్టీ కేటాయింపుల మీద అద్భుతంగా చెప్పారు. నేను కూడా అన్ని అంశాల గురించి కాకుండా కొన్ని అంశాల మీదే మాట్లాడదలుచుకున్నాను. ముఖ్యంగా విద్యారంగం తీసుకుంటే అందులో ప్రభుత్వం కెజి టు పిజి విద్యను ప్రవేశపెట్టింది. అందులో భాగంగా ఇప్పటికే 501 గురుకుల పాఠశాలలు ప్రారంభించడానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దాని కోసం విద్యాశాఖ పద్దులోనే రూ.12705 కోట్లు కేటాయించడం జరిగింది.

హయ్యర్ ఎడ్యుకేషన్ చూసినట్లయితే, ఒక అద్భుతమైన ఉస్మానియా యూనివర్సిటీ మనకుంది. ఇక్కడున్న సభ్యులు, విలేఖర్లు, అధికారులు ... అందరమూ కూడా ఆ యూనివర్సిటీలో చదువుకొని వచ్చినవాళ్లమే. ఆ ఉస్మానియా యూనివర్సిటీ స్థాపించి వంద సంవత్సరాలు కావస్తోంది. ఆంధ్రా ప్రాంతంలోని కొంత మంది, తెలంగాణా ప్రాంతంలో అందరూ కూడా ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకొని ఇంత వరకు రాగలిగాం. కాబట్టి దాన్ని ఈరోజు బాగు చేసుకోవాలని, శిథిలమైన హాస్టల్స్ ఉంటే వాటిని బాగు చేసుకోవాలని, సెంటినరీ పేరు మీద బ్లాక్స్ నిర్మించుకోవాలని, ఉత్సవాలు బాగా చేసుకోవాలని ఈరోజు ప్రభుత్వం యూనివర్సిటీ వాళ్లు అడిగిన దానికన్నా ఎక్కువే కేటాయించడం జరిగింది. రూ.100కోట్లు కావాలని యూనివర్సిటీ అధికారులు అడిగారు. కానీ మన ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖామంత్రిగారు, విద్యాశాఖా మంత్రిగారు అందరూ కూడా కూలంకషంగా చర్చించి, రూ.100కోట్లు సరిపోదు, రూ.200కోట్లు ఇవ్వాలని నిర్ణయించి, కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం. అందులో ఉన్న హాస్టల్స్‌ని బాగు చేసుకోవాలి, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, ప్రొఫెసర్స్ పోస్టులు సరైన రేషియోలో లేవు. న్యాక్ అక్రిడిటేషన్‌కి ఇబ్బంది అవుతుందనే భావనతో ఏదైతే రూ.450 కోట్ల గ్రాంటుందో దానికి అదనంగా మరొక రూ.200కోట్లు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు టిఆర్‌యస్ పార్టీ ఒక ప్రామిస్ చేసింది. ముఖ్యమంత్రిగారు పదే పదే చెప్పారు. విద్యా వ్యవస్థలో ఉన్న కాంట్రాక్ట్ వ్యవస్థ పోవాలని చెప్పారు. ముఖ్యంగా యూనివర్సిటీలలోనే కాకుండా డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 7వేల మంది గత 15సంవత్సరాల నుంచి శ్రమ దోపిడీకి గురవుతున్నారు, వారికి అరకొర జీతాలున్నాయి, వాళ్లను పర్మనెంటు చేస్తామని చెప్పి, వాళ్లకి ఇప్పటికే జీతాలు 50శాతం పెంచారు. మళ్లీ వాళ్లకి ఖచ్చితంగా బేసిక్, డి.ఏ ఇవ్వాలని ఇందులో పొందుపరచి, వాళ్లను పర్మనెంటు చేసే విధంగా నిధులు కేటాయించడమన్నది ముదావహం. మూడు రోజుల క్రితం ఇదే సభలో కెసిఆర్ గారు షబ్బీర్ అలీ గారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. కాంట్రాక్ట్ లెక్చరర్స్ 15 సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతున్నారు, వాళ్లను పర్మనెంటు చేయాలనే ఉద్దేశంతో జీ.ఓ.నెం. 16ని జారీ చేశారు. కానీ కాంగ్రెస్ సభ్యులు కొంత మంది దాని మీద కోర్టులో కేసు వేశారు. దాన్ని మీరు విత్‌డ్రా చేసుకుంటే వీళ్లందరినీ పర్మనెంటు చేస్తామని చెప్పి దానికి సంబంధించి బడ్జెటులో నిధులు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయమని మనవి చేస్తున్నాను.

ఫీజు రీయింబర్స్‌మెంటు గురించి చాలా చెబుతున్నారు. అనేక బకాయిలున్నా రూ.1939కోట్లు ఒక పద్దులో పెట్టుకొని, మిగతా వాటిని ఆర్.టి.యఫ్ రూపంలో కానీ, బి.సి., ఎస్సీ, ఎస్టీ పద్దులో కానీ ఈ సంవత్సరానికి కావలసిన నిధులన్నీ కేటాయించడం జరిగింది. చాలా మంది తెలియకమాట్లాడుతూ, మాకు రూ.5వేల కోట్లు కావాలి, మీరేదో రూ.1900కోట్లు మాత్రమే పెట్టారని అంటున్నారు. మేము కూడా ఈ విషయంపై అధికారులను అడిగి వివరంగా తెలుసుకోవడం జరిగింది. ఫీజులకు సంబంధించి ఆర్.టి యఫ్, ఎం.టి.యఫ్ అని రెండు రకాలుంటాయి, వాటన్నింటికీ కావలసిన నిధులు ఈనాడు కేటాయించినందుకు మేము చాలా సంతోషపడుతున్నాం.

(అధ్యక్షస్థానంలో డిప్యూటీ ఛైర్మన్ ఉన్నారు)

ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ పథకం ఇంతకు ముందు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు మాత్రమే వర్తించేది. ఇప్పుడు బి.సి. లకు కూడా వర్తింపజేస్తున్నారు. పేదరికంలో ఉన్న బ్రాహ్మణులకు వర్తింపజేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ – ఎవరు ఎంత మంది ఉన్నా, దానికి లిమిట్స్ లేకుండా, ఎంత మంది వచ్చినా వర్తింపజేయమని చెప్పడం చాలా సంతోషకరమైన విషయం. కెజి టు పిజిలో భాగంగా 501 రెసిడెన్షియల్‌స్కూల్స్‌ని ప్రారంభించేందుకు ఉత్తర్వులు ఇచ్చారు. చాలా మంది కెజి టు పిజి అనగానే కెజి సంగతేమిటని అడుగుతున్నారు.

టిఆర్‌యస్ మ్యానిఫెస్టోలో పెట్టినపుడు దీని మీద ఖచ్చితమైన అవగాహన ఉంది. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు చదివే పిల్లలను తల్లిదండ్రుల దగ్గరే ఉంచాలని అనేక సర్వేలు, నివేదికలు, రీసెర్చ్ చెబుతోంది. అందులో భాగంగా ఈరోజు అంగన్‌వాడీ వ్యవస్థను పటిష్టం చేశాం. అంగన్‌వాడీ కార్యకర్తల హోదా పెంచాం, ఇప్పటికే రెండుసార్లు అంగన్‌వాడీ టీచర్ల జీతాలు పెంచాం. గత ప్రభుత్వాలను అడిగి అడిగీ వాళ్లు అలసిపోయారు. ఈరోజు ఎవ్వరూ కోరకముందే, ముఖ్యమంత్రిగారు అంగన్‌వాడీ కార్యకర్తలను, హెల్పర్స్‌ని పిలిచి మాట్లాడి, వారి జీతాలను పెంచి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసి, కెజి టు పిజిలో భాగంగా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు కావలసిన ఎడ్యుకేషన్‌ని ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది.

ఐదు నుంచి పన్నెండో తరగతి వరకు వాళ్లకి కావలసిన స్కూల్స్ పెట్టడం జరిగింది. తర్వాత ఇంటర్మీడియట్, డిగ్రీ వాళ్లకోసం కాంట్రాక్ట్ వ్యవస్థను తీసేసి మంచిగా చేయడం కోసం ప్రయత్నం చేస్తోంది.

ఫైనల్‌గా యూనివర్సిటీలకు గ్రాంట్లు పెంచడం ద్వారా ఈ విద్యా వ్యవస్థను బాగు చేయడం కోసం నిధులు కేటాయించుకోవడం చాలా సంతోషకరం.

రెసిడెన్షియల్ స్కూల్స్‌కి ఈ మూడు సంవత్సరాలలో 24వేల మంది టీచర్స్ కావాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా మొదటి సంవత్సరం 8వేల మంది టీచర్స్ కోసం పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చింది, అయితే కొన్ని మార్పులు, చేర్పుల కోసం దాన్ని క్యాన్సిల్ చేయడం జరిగింది. దాని కోసం నిధులు కేటాయించం చాలా సంతోషం. ఈ విద్యా విధానానికి కావలసిన లెక్చరర్స్, ఉర్దూ డియస్సీ కోసం నిధులు కేటాయించడం చాలా సంతోషదాయకం.

ఎక్కువగా నిరుద్యోగులను ఆకర్షించేది, ఉద్యోగాలు దొరికేది పారిశ్రామిక వ్యవస్థలో, ఐటి ఇండస్ట్రీలో. ప్రపంచంలోనే అత్యుత్తమైన ఇండస్ట్రియల్ పాలసీ - టియస్ ఐపాస్‌ని మనం తీసుకొచ్చాం. 15 రోజుల్లోనే అనుమతులు ఇవ్వడం జరుగుతోంది, వాళ్లకి కావలసిన భూమి మన దగ్గర ఉంది. లా అండ్ ఆర్డర్ బాగా వుంది కాబట్టి 3451 పరిశ్రమల వాళ్లు ముందుకొస్తే వాళ్లకి ఈరోజు అనుమతులు ఇవ్వడం జరిగింది. అందులో 1097 పరిశ్రమలను ఇప్పటికే నెలకొల్పడం జరిగింది. ఈ పరిశ్రమల ద్వారా మొత్తం రూ.58441కోట్ల పెట్టుబడులు రాబోతున్నాయి. ఇప్పటికే 43075 మందికి నేరుగా ఉపాధి వచ్చింది. మొత్తం 3451 పరిశ్రమలు వచ్చినట్లయితే, 2.20లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుంది. ఇది కూడా సంతోషకరంగా ఉంది.

ఇక ఐటి రంగానికి వస్తే .... గత సంవత్సరం మన రాష్ట్రం నుంచి రూ.70 వేల కోట్ల ఐటి ఎగుమతులు చేయబడ్డాయి. నాలుగు లక్షల మంది డైరెక్టు ఎంప్లాయిమెంటులో ఉన్నారు. ఈ రంగానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి కోసం బడ్జెటులో రూ. 251కోట్లు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం. మన తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినపుడు పారిశ్రామికాభివృద్ధి 0.06శాతం ఉంటే, ఈరోజు అది 7.5శాతానికి చేరుకుంది. అంటే పరిశ్రమలకు ఈ ప్రభుత్వం ఇస్తున్న ఊతం వల్ల, సులభతరమైన పర్మిషన్స్ వల్ల ఇది సాధ్యమైంది. Ease of doing business లో మనం భారతదేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నాం. అనేక పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు దొరుకుతున్నాయి. వృద్ధి రేటు కూడా అలాగే ఉంది. పరిశ్రమలు, ఐటి రంగానికి కావలసిన మౌలిక వసతుల కల్పనకి కావలసిన నిధులు బడ్జెటులో కేటాయించడం చాలా సంతోషం.

ఈరోజు అర్బనైజేషన్ ఎక్కువగా జరుగుతోంది. మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు పెంచుకోవలసిన అవసరం ఉంది. అందులో భాగంగా మొట్టమొదటిసారిగా జిహెచ్‌యంసికి రూ.1000 కోట్లు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం రూ.260 కోట్లు కేటాయించడం జరిగింది. జిహెచ్‌యంసి పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు సంవత్సరానికి రూ.5 కోట్లు, లేదా రూ.10 కోట్లు మాత్రమే ఇచ్చేవారు. అది పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇచ్చిన మొత్తం కలుపుకుంటే రూ.400 కోట్లు, రూ.500 కోట్ల కన్నా ఎక్కువ లేదు. దానికి రెట్టింపుగా ఈరోజు జిహెచ్‌యంసికి బడ్జెటులో రూ.1000కోట్లు ప్రత్యేకంగా కేటాయించడం చాలా సంతోషదాయకం.

హైదరాబాదులో ఉన్న మూసీ నది గురించి అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ఈ మూసీ నది గురించి చాలా గొప్పగా చెప్పేవారు. భాగ్యనగరాన్ని ఉద్యాన వనాల నగరమని చెప్పేవారు. ఈరోజు మూసీ నది ఒక మురికి కూపంగా తయారైంది. జిహెచ్‌యంసికి ఇచ్చిన రూ.1000 కోట్లకు అదనంగా మూసీ ప్రక్షాళన కోసం ప్రభుత్వం రూ.350కోట్లు కేటాయించింది. మూసీనది పరిసరాలను బాగు చేయడం కోసం ఈ మొత్తాన్ని కేటాయించడం జరిగింది. ఇది చాలా అద్భుతమైన విషయం. హైదరాబాదు నగరం ప్రపంచంలో, భారతదేశంలో ఒక డైనమిక్ నగరంగా ఉంది, శాంతిభద్రతలలో నెంబర్ వన్‌గా ఉంది, ఐటి రంగంలో నెంబర్-2 గా ఉంది. మౌలిక వసతుల అభివృద్ధికి జిహెచ్‌యంసి రూ.1000కోట్లు, మూసీ నది ప్రక్షాళనకి రూ.350కోట్లు కేటాయించడమన్నది ఒక ప్రత్యేక నగరంగా హైదరాబాదుని తీర్చిదిద్దడానికి ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో రెండో ప్రధాన నగరమైన వరంగల్‌కి రూ.350కోట్లు కేటాయించారు. కరీంనగర్, రామగుండం, నిజామాబాదు, ఖమ్మం ... ఈ నాలుగు కార్పోరేషన్స్‌కి రూ.400కోట్లు కేటాయించడం జరిగింది. పెరుగుతున్న అర్బనైజేషన్‌ని దృష్టిలో పెట్టుకొని, మౌలిక వసతుల కోసం ఈ ప్రభుత్వం ఎలా కట్టుబడి ఉందో ఈ నిధుల కేటాయింపు ఒక నిదర్శనమని భావిస్తున్నాం.

మహిళా సంక్షేమం చూస్తే - ఒక చిన్న పిల్ల పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు మహిళల కోసం ఈ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న జాగ్రత్తలు భారతదేశంలో ఎక్కడా తీసుకోవడం లేదు. కూలీ చేసుకొని బతికే పేద మహిళలు ఎవరైతే ఉన్నారో వారు మాతృమూర్తులు అయ్యే సందర్భంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీసం మూడు, నాలుగు మాసాలు పనులకు పోకుండా ఉండాలి. పుట్టిన శిశువు ఆరోగ్యకరంగా ఉండాలనే ఉద్దేశంతో బిడ్డ పుట్టే ముందు రూ.4వేలు కాబోయే తల్లికి ఇవ్వడం జరుగుతుంది. బిడ్డపుట్టిన తర్వాత హాస్పిటల్

నుండి వెళ్లే పోయే ముందు మరొక రూ.4వేలు, టీకాల కోసం వచ్చినపుడు మరొక రూ4వేలు ఇవ్వడం జరుగుతుంది. ఈవిధంగా ఆ పేద మాతృమూర్తికి మొత్తం రూ.12వేలు ఇవ్వడం జరుగుతుంది. ఒకటి, రెండు రాష్ట్రాలలో ఇస్తున్నా ఇంత పెద్ద మొత్తంలో రూ.12వేలు ఇస్తున్నది మాత్రం ఒక్క తెలంగాణ ప్రభుత్వమే. ఆడపిల్ల పుడితే ఇంకొక రూ.1000లు ఇవ్వడం జరుగుతుంది. పుట్టిన బిడ్డ ఇంటికి వెళుతున్నపుడు 16వస్తువులతో కూడిన కెసిఆర్ కిట్‌ని ఇస్తున్నారు. ఆ కిట్‌లో ఉండే ప్రతి వస్తువు నాణ్యమైనదే. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లో ఉండే తల్లులు తమ పిల్లలకి ఏవస్తువులైతే వాడుతున్నారో, ఢిల్లీలో, ఐటి రంగంలో పని చేసే వాళ్లు, మినిస్టర్స్, యుకె, యు.యస్.ఏ.లో ఉండే వాళ్లు తమ పిల్లల కోసం ఏవైతే వస్తువులు వాడుతున్నారో అటువంటి వస్తువులే ఆ కిట్‌లో ఉంటాయి. అవి జాన్సన్ వస్తువులు కావచ్చు, విప్రో వస్తువులు కావచ్చు, అద్భుతమైన నాణ్యతతో కూడిన 16వస్తువులతో కెసిఆర్ కిట్ పేరుతో ఆ మాతృమూర్తులకు ఇస్తున్నారంటే ఈ ప్రభుత్వానికి చిన్న పిల్లలు, పేద తల్లుల మీద ఏవిధమైన కన్‌సర్న్ ఉందో మనకి తెలుస్తోంది.

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేశాం. బిడ్డ పుట్టక ముందు అనేకమంది పేద తల్లులు అంగన్‌వాడీ కేంద్రాలకు వెళతారు. అక్కడ ఇంతకు ముందు పాలు కానీ, గుడ్డు కానీ ఇచ్చేవారు. వాటితోబాటు దొడ్డు బియ్యం ఉండేది. అయితే అంగన్‌వాడీ కేంద్రాలలో కూడా సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందంటే ఆ తల్లుల మీద ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుంది. ఆడపిల్ల పెళ్లీడుకు వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మీ పథకం క్రింద ఇచ్చే రూ.51వేలను పెంచవలసిన అవసరముందని కొంత మంది అడిగితే, ఈరోజు దాన్ని రూ.75,116లు చేయడం జరిగింది. ముఖ్యంగా మహిళా సంక్షేమం చూస్తే – అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసుకున్నాం, అంగన్‌వాడీ కార్యకర్తల హోదా పెంచాం, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జీతాలు పెంచాం. మాతృ మూర్తులందరికీ రూ.12వేల చొప్పున ఇవ్వడం, ఆడపిల్లపుడితే మరో వెయ్యి రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా కెసిఆర్ కిట్ ఇవ్వడం, ఆడపిల్ల పెళ్లీడుకు వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మీ పథకం క్రింద రూ. 75,116ల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. వార్ధక్యం మీద పడిన తల్లులకు నెలకు రూ.1,500లు ఇవ్వడం జరుగుతోంది. అంటే పుట్టిన దగ్గర నుంచి ముసలి వాళ్లయ్యేంత వరకు ఏదో ఒక స్కీము ద్వారా పేద వారిని ఆదుకుంటున్నారు. వాటన్నింటికి నిధులు కేటాయించడం చాలా అద్భుతమైన విషయమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంతటి అద్భుతమైన బడ్జెటు ప్రవేశపెట్టిన ఆర్థికశాఖామాత్యులకు ఈ సందర్భంగా మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెటును కొనియాడడానికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. బిసి సంక్షేమం గురించి రాజేందరన్నకి స్వానుభవం ఉంది. అయినప్పటికీ నెల రోజులుగా అన్ని బిసి సంఘాల నాయకులను పిలిచి మాట్లాడిన తర్వాత, ఆ సంఘాల నాయకులు చెప్పిన తర్వాత, అద్భుతమైన కవి గోరేటి వెంకన్న చెప్పిన విషయం గుర్తు చేసుకోవాలి. గోరేటి వెంకన్న రాసిన పాటను ఉపయోగించుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మాట వాస్తవం. రెండు దఫాలు అధికారంలోకి వచ్చినా ఆ పాటలో ప్రస్తావించిన అంశాలను ఆ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. గోరేటి వెంకన్న రాసినది మనందరికీ తెలిసిన పాటే. ఒక చరణం మాత్రం చదివి వినిపిస్తాను. “పల్లె కన్నీరు పెడుతోంది కనిపించని కుట్రలా, నా తల్లి బందీ అయిపోతోందో కనిపించని కుట్రలా, కుమ్మరి వాములో తుమ్మలు మొలిచెను, కమ్మరి కొలిమిలో దుమ్ము పేరెను, పెద్ద బాడ్వ మొద్దు పారినది, సాలెల మగ్గం సడుగులు విరిగినవి, చేతి వృత్తుల చేతులు విరిగినాయి పల్లెల్లో“ అంటూ ఆరోజు అనేకవృత్తుల గురించి ఆయన చెప్పినపుడు చాలా బాధ పడ్డాం. కానీ ఎవ్వరూ ఏమీ చేయలేదు. కానీ మన ఆర్థిక శాఖామంత్రిగారు యాదవుల కోసం 75శాతం సబ్సిడీతో నాలుగు లక్షల యాదవ కుటుంబాలకు 84లక్షల గొర్రెల పంపిణీ చేయాలని నిర్ణయించడం జరిగింది. భారతదేశంలో ఎక్కడా ఈవిధంగా జరగడం లేదు. మాకు 50శాతం సబ్సిడీతో ఇస్తే చాలని ముందు యాదవులు, గొర్రెల పెంపకందార్లు అన్నారు. అయితే ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖామంత్రి గారు ఏమన్నారంటే – అది కాదు, ఈరోజు మీకు ఇది సబ్సిడీ కాదు, గ్రామీణ వ్యవస్థలో పైసా పెడితే పైసా మళ్లీ వస్తుందని ఇస్తున్నామని చెప్పారు.

మత్స్యకారులకు సంబంధించి చేపలు పట్టే వృత్తిని పెద్ద ఎత్తున ఒక పరిశ్రమగా మార్చడం జరిగింది. చేనేత కార్మికుల కోసం రూ.1200కోట్లు కేటాయించడం జరిగింది. సిరిసిల్లలో అపెరెల్ పార్కు, వరంగల్‌లో ఫైబర్ ట్యూబ్ ఫ్యాబ్రిక్ కోసం పార్కు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. నేతన్నలకు సంబంధించి అది చేనేత అయినా, పవర్ లూమ్స్ అయినా వాళ్లకు ఏమి కావాలో అధ్యయనం చేసి చేయడం జరిగింది.

యంబిసిలంటే ఏమిటని చాలా మంది అడుగుతున్నారు. Most Backward Classes గురించి కవి గోరేటి వెంకన్నగారు ఒక పాట రాశారు. '' కుంకుమ దాసరి బుక్క మీద కంపెనీ రక్కసి కన్ను పడ్డది, పూసలోల్ల తాళాలు, కప్పలు కాశీలో కలిసి ఖతమవుతున్నవి, బొట్టు బిళ్లల స్థితికి వచ్చెకదరా నా పల్లెలు చూడ, మన గుడ్డి దాసరి బతుకు ఆగమాయె '' అని ఆయన రాశారు. ఇటువంటి దాసరి మరియు అనేక యంబిసిల కోసం ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసి దానికి వెయ్యి కోట్లు ఇవ్వడం అంటే ... వాళ్ల బాధలు, కష్టాలు, కన్నీళ్లు తెలిసిన ప్రభుత్వం కాబట్టి ఇన్ని నిధులు కేటాయించడం జరిగింది.

అనేక అంశాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. సక్సెస్ స్టోరీస్ చెప్పదలుచుకుంటే, పవర్ సప్లై ఒక సక్సెస్ స్టోరీ. మిషన్ భగీరథ క్రింద 2017 అంతానికి రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటిని ఇవ్వడమన్నది దేశంలో, ప్రపంచంలో ఒక సక్సెస్ స్టోరీ కాబోతోంది. మిషన్ కాకతీయ వల్ల నిండిన చెరువులు, పండిన పంటలు, ఎగిరే చేప పిల్లలు ఈరోజు సక్సెస్ స్టోరీ. కోటి ఎకరాలకు సాగునీరు ఇవ్వడంలో భాగంగా భక్తరామదాసు ప్రాజెక్టు కావచ్చు, మహబూబ్‌నగర్ జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాలకు నీరివ్వడం కావచ్చు, యస్ఆర్‌యస్పీ నిండడం కావచ్చు...ఇవన్నీ జరుగుతున్నాయి.

చివరగా మరొక విషయం చెప్పుకోవాలి. అనేక ఇబ్బందులున్నా ఈరోజు వృద్ధి రేటు 19.61 శాతం వచ్చింది. మీకు తెలుసు, డీమానిటైజేషన్ తర్వాత వ్యాట్ తగ్గింది, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్‌లో ఆదాయం తగ్గింది. అనేక ఇబ్బందులున్నా కూడా అత్యధిక వృద్ధి రేటు 19.61శాతం కొనసాగిస్తున్నారు.

ఈరోజు చాలా మంది అప్పు గురించి మాట్లాడుతున్నారు. దేశాల అప్పు, రాష్ట్రాల అప్పు గురించి మాట్లాడి నేను ముగిస్తాను.

12.40 మ.

అధ్యక్షా, ప్రపంచంలో జిడిపిగా చెప్పుకుంటాం, మన రాష్ట్రంలో చూసుకుంటే జిఎస్‌డిపి చెప్పుకుంటాం. ఆర్థికంగా ముందున్నటువంటి జపాన్ విషయం తీసుకుంటే జి.డి.పి.లో 192శాతం అప్పు తీసుకున్నారు. అదేవిధంగా యు.కె. దేశం 110శాతం, సింగపూర్ 102శాతం, మనం కలలు కనే అమెరికా 98శాతం అప్పు చేయడం జరిగింది. భారతదేశం యొక్క అప్పు జి.డి.పి.లో 50శాతం ఉంటే, ప్రపంచ దేశాల యొక్క అప్పు సరాసరిగా 90శాతం ఉంది.

కాబట్టి, అప్పు ఖచ్చితంగా తెచ్చుకోవాల్సిందే, మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిందే. అలాగే భారతదేశంలోని మిగతా రాష్ట్రాల అప్పు చూసుకున్నట్లయితే ప్రధానమంత్రి గారి రాష్ట్రంలో రూ.1,65,000 కోట్లు. మహారాష్ట్ర అప్పు రూ.3,56,000 కోట్లు. మధ్యప్రదేశ్‌లో రూ.1,11,000 కోట్లు. నిన్న గాక మొన్న బడ్జెట్ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ పాలిత కర్ణాటక రాష్ట్రంలో రూ.2,42,000 కోట్లు. కాబట్టి అప్పులనేది భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాలు తెచ్చుకుంటున్నాయి. మన రాష్ట్రం ఏర్పడినప్పుడు దాదాపు రూ.70వేల కోట్లు ఉంటే, ప్రస్తుతం ఇప్పుడది రూ.1,28,000 కోట్ల అప్పుగా ఉన్నది. అది కూడా మౌలిక సదుపాయాల కొరకే తీసుకురావడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఒకవేళ క్యాపిటల్ డెట్ చూసుకుంటే తమిళనాడు, కేరళ మరియు కర్ణాటక కంటే మన క్యాపిటల్ డెట్ తక్కువగా ఉన్నది. మహాకవి దాశరథి గారు చెప్పిన విధంగా అన్నార్తులు అనాథలుగా ఉండని ఆ నవయుగం ఎంత దూరం, కరవంటూ కాటకమంటూ కనిపించని కాలాలెప్పుడో, పసిపాపల నిదుర కనులలో ముసిరిన భవితవ్యమెంతో, గాయపడిన గుండెల్లో వ్రాయబడిన కావ్యాలెన్నో అని వారు చెప్పిన విధంగా కరవంటూ, కాటకమంటూ కనిపించని కాలాలు రాబోతున్నాయి. పసిపాపల నిదుర కనులలో ముసిరిన భవితవ్యం ఆవిష్కరించబోతున్నారు మన ఆర్థికశాఖామాత్యులు గౌరవనీయులు ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో అని తెలియజేస్తున్నాను. అద్భుతమైన బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు వారికి, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. జై తెలంగాణ.

جناب ٹی بھانو پرساد راؤ (Janab T.Bhanu Prasad Rao): عالی جناب چیئرمین صاحب! آج مجھے اس بات پر خوشی اور فخر ہے کہ ہمارے ہر دل عزیز وزیر اعلیٰ جناب کے سی آر صاحب کی قیادت میں ہمارے فینانس منسٹر جناب ای راجندر صاحب نے سال 2017-18 کا جو بجٹ پیش کیا ہے وہ سارے ہندوستان کی تاریخ میں ایک زریں مثال ہے۔ یہ بجٹ ہمارے منسٹر کے ... کا آغاز ہے۔

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో, జంక్షన్లో ఉన్నటువంటి సందర్భంలో ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలనే సందర్భంలో ఆరోజు కెసిఆర్ గారి మదిలో ఒక ఆలోచన ఉండి ఉందని అనుకుంటున్నాను. ఆరోజు వారు ఏ ఆలోచనలో ఉన్నారనేటువంటిది నేను ఒక షాయరీ రూపంలో చెప్పదలచుకున్నాను.

ڈر مجھے بھی لگا فاصلہ دیکھ کر لیکن میں بڑھتا گیا راستہ دیکھ کر
خود بہ خود میرے نزدیک آتی گئی میری منزل، میرا حوصلہ دیکھ کر

ఇలా కెసిఆర్ గారి లాంటి నాయకులు, ఒక సంపూర్ణమైనటువంటి విశ్వాసం కలిగి ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళతామనేటువంటి నాయకులు అటువంటి నమ్మకంతో

ముందుకుపోతున్నారు. కాబట్టి, ఈ షాయరీ అక్కడ దశ, దిశ ఏవిధంగా చేశారనేది చెప్పడానికి ఈ విషయం చెప్పడం జరిగింది.

جناب کی سی آر صاحب کے دور حکومت میں پہلی بار تلنگانہ سماج کے تمام طبقوں کی ترقی اور فلاح و بہبود کے لئے جناب کے سی آر صاحب نے جوشاندار بجٹ منظور کیا ہے، اس کے کچھ اہم خط و خال میں پیش کرتا ہوں۔

అధ్యక్షా, రాష్ట్రం విడిపోయినటువంటి సందర్భంలో, ఉమ్మడి రాష్ట్రంలో 1.65లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. మన రాష్ట్రం ఏర్పడిన తదుపరి మొదటగా రూ.1లక్షకోట్లు, రెండవ బడ్జెట్‌లో రూ.1.15లక్షల కోట్లు, మూడవ బడ్జెట్‌లో రూ.1.30లక్షల కోట్లు, నాలుగవ బడ్జెట్ అంటే ఇప్పుడు అది రూ.1,49,646కోట్లు ప్రవేశపెట్టడం జరిగింది.

ఇందులో నిర్వహణ వ్యయం రూ.61,607.20కోట్లు, ప్రగతి వ్యయం రూ.88,038.80కోట్లు, ఎప్పుడైతే ప్రగతి వ్యయం నిర్వహణ వ్యయం కంటే ఎక్కువ ఉందో ఈ రాష్ట్రం సుస్థిరంగా ఉందని, ఈ రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని చెప్పడానికి ఇదొక మంచి సూచిక అని చెప్పక తప్పదు. అయితే మా ప్రతిపక్షనాయకులు ఈ సభలో కావచ్చు, ఆ సభలో కావచ్చు, బయటనున్న మీడియాతో కావచ్చు అంచనాలకి, సవరించిన అంచనాలకి మధ్య భేదాలు గురించి పదే, పదే మాట్లాడుతున్నటువంటి సందర్భం. అదృష్టవశాత్తు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనైతేనేమి, ఈ సభలోనైతేనేమి ఒక సభ్యునిగా నేను చూస్తున్నటువంటిది ఇది 8వ బడ్జెట్. ఈ ఎనిమిది బడ్జెట్‌లలో అంచనాలకి, సవరించిన అంచనాలకి మధ్య వ్యత్యాసం లేనటువంటి బడ్జెటే నేను చూడలేదు. వారు ఈ స్థానంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా పెట్టిన బడ్జెట్‌కి సవరించిన అంచనాలకి మధ్యన ఖచ్చితంగా గ్యాప్ ఉంది. కానీ, ఇప్పుడు అక్కడ కూర్చోని ఈ సవరించిన అంచనాల్లో ఇంత తేడా ఎక్కడినుండి వచ్చిందని మాట్లాడుతుంటే, నాకు పాఠశాల విద్యార్థుల విషయం గుర్తుకు వస్తుంది.

ఒక విద్యార్థి రాబోయే 10వ తరగతి పరీక్షల్లో ఎలా అయినా 95శాతం మార్కులు సాధించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాడు, అదే క్లాస్‌రూంలోని మరో విద్యార్థి ఏదోవిధంగా 35మార్కులు సాధించాలని కష్టపడుతున్నాడు. పరీక్షలు పూర్తయి రిజల్టు వచ్చిన తరువాత 95మార్కులు సాధించాలనుకున్న విద్యార్థికి 85 మార్కులు రావడం జరిగింది, 35 మార్కులు వస్తే బాగుండని అనుకున్న విద్యార్థికి 38 మార్కులు రావడం జరిగింది. 35 మార్కులు వస్తే బాగుండని అనుకొని 38 మార్కులు సాధించిన విద్యార్థి గొప్ప విద్యార్థా? లేదంటే 95మార్కులు సాధించాలని 85 మార్కులు సాధించినటువంటి విద్యార్థి గొప్ప విద్యార్థా? అనేటటువంటి విధంగా ఆలోచించాల్సిన ప్రక్రియ మన రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలకి ముఖ్యంగా మన ప్రతిపక్ష నాయకులకు ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను.

మాజీ రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలాం గారు అనేక సందర్భాల్లో చెప్పేటటువంటి వారు. కలలు కనండి, ఆ కలల సాకారం కొరకు మీరు నిరంతరం కృషిచేయండి, వాటిని సాధించే దిశగా ప్రయత్నాలు చేయండని చెబుతుండేవారు. అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు మరియు ఆర్థిక మంత్రివర్యులు మన రాష్ట్రాన్ని ఏవిధంగా ముందుకు తీసువెళ్లాలనే ఉద్దేశంతో, బంగారు తెలంగాణగా రూపుదిద్దాలనే ఒక స్వప్నంతో ముందుకు పోతున్నటువంటి విషయం. ఆ విధంగా ముందుకు పోవాలంటే కొంత సమయం పడుతుంది. మొదటి బడ్జెట్‌కి, రెండవ బడ్జెట్‌కి, మూడవ బడ్జెట్‌కి, నాలుగవ బడ్జెట్‌కి తేడా చూసుకుంటే మనకే అర్థం అవుతుంది.

అదేవిధంగా బడ్జెట్ ప్రవేశపెడుతున్నారంటే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యాపారవేత్తలో, పారిశ్రామిక వేత్తలో లేకపోతే ఇతర వర్గాలవారో ఈ బడ్జెట్ ద్వారా మనకు ట్యాక్స్ ఏమి పడబోతున్నది, మన దగ్గర ఉన్నటువంటి ట్యాక్స్ పెరుగుతుందా? తగ్గుతుందా అని తెల్లారితే పేపర్ చూసుకొని ఆలోచించే పరిస్థితి గతంలో ఉండేది. కానీ ఈ బడ్జెట్ చూస్తే కేవలం కొన్ని వర్గాలకే కాకుండా గ్రామాల్లో చివరి స్థాయిలో అట్టడుగున ఉన్నటువంటి వారు కూడా బడ్జెట్ రాగానే బడ్జెట్‌లో నాగురించి ఏమి చెప్పారు అని ఆలోచించే విధంగా ఈ బడ్జెట్ ఉందని చెప్పడానికి ఎటువంటి సందేహం, సంశయం కూడా లేదని తెలియజేస్తున్నాను.

సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉండి, ఎన్నో పోర్ట్‌ఫోలియోలు నిర్వహించిన మాజీమంత్రి గారు ఎంబిసినా? అసలు ఎంబిసి అంటే ఏమిటి? ఈ ఎంబిసిలకు వెయ్యి కోట్లు ఎందుకు అని మాట్లాడుతున్నటువంటి సందర్భం చూస్తుంటే, ఖచ్చితంగా కొంత ఆశ్చర్యానికి గురి చేస్తుంది. అంటే ఎంబిసి అనేది ఒకటుందని, ఎంబిసి వర్గాల యొక్క ఆశలు, ఆశయాలు నీరుగారిపోతున్నాయని, ఈ రాష్ట్రంలో వారి ప్రాధాన్యత లేదని ఒక డిప్రెషన్‌లోకి వెళ్లిపోతున్నారనే కనీసమైనటువంటి గుర్తింపుని కూడా ప్రతిపక్షనాయకులు గుర్తించలేక పోతున్నారంటే ఇన్నాళ్లపాటు ఈ రాష్ట్రం ఎటుపోయింది అనేటటువంటి పరిస్థితి ఉంది. అటువంటి ఎంబిసిలను గుర్తించి వారికి కూడా ఈ సమాజంలో గుర్తింపు ఉంది, ఈ రాష్ట్రంలో వారికి కూడా వాటా ఉంది, ఈ రాష్ట్రంలో వారు కూడా స్టేక్‌హోల్డర్స్, వారి

యొక్క అభ్యున్నతి మా కర్తవ్యం అనేవిధంగా ఈ ప్రభుత్వం ముందుకు రావడం చాలా సంతోషం. ఆ వర్గాల యొక్క కష్ట-నష్టాలను చూసినటువంటి ఆర్థిక మంత్రివర్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు ఆర్థిక మంత్రి వర్యులుగా ఉండి ఆ వర్గాల కొరకు ఏమి చేయగలుగుతామనే ఆలోచన చేయగలుగుతున్నారు కాబట్టి, ఒక ఉద్యమ నాయకుడు కాబట్టి, ఆ వర్గాల పట్ల ఒక ఉద్యమ స్ఫూర్తితో వారిని అభివృద్ధిలోకి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నారు.

దేశం మొత్తంలో 28 రాష్ట్రాలు ఎన్నో బడ్జెట్‌లు పెట్టినప్పటికీ, మన రాష్ట్రం కొత్త రాష్ట్రంగా 29వ రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ ఈ రకమైన బడ్జెట్ తెచ్చి దేశంలో ఉన్నటువంటి మిగతా రాష్ట్రాలను ఇటువైపు చూసేవిధంగా చేసింది మన రాష్ట్రమని చెప్పక తప్పదు.

ప్రతిపక్షనాయకులు రెగ్యులర్‌గా చెప్పేటటువంటి ఊతపదం అప్పులు. గౌరవ సభ్యులు ఎల్.ఓ.పి. గారు చాలా అనుభవం కలిగినటువంటి వ్యక్తి. ఒక సంస్థ గానీ, ఒక వ్యక్తి గానీ, ఒక రాష్ట్రం గానీ, ఒక దేశం గానీ అభివృద్ధి పథంలో ముందుకుపోవాలంటే - ఉదాహరణకు నేను మా ఊరినుండి హైదరాబాద్‌కి ముల్లేమూట సర్దుకొని వచ్చినప్పుడు నా దగ్గర ఏమీ లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారి బంగ్లా ఎదురుగా ఉన్నటువంటి అపార్టుమెంట్‌లో ఒక ఫ్లాట్ కొన్నప్పుడు ఒక స్క్వేర్ ఫీట్‌కి రూ.175/- ఉండేది. అప్పుడు కొంత నాదగ్గర ఉన్నప్పటికీ రూ.2.85లక్షలు అప్పు చేసి నేను ఆ ఫ్లాట్‌ని 1991లో కొనుగోలు చేయడం జరిగింది. కానీ, ఈరోజు దాని వాల్యూ ఏమిటి? ఆరోజు నేను ఆ రూ.2.85లక్షలు అప్పు గనుక చేయకపోతే ఈరోజు ఈస్థాయిలో మీముందు నిలబడగలిగి మాట్లాడేవాడినా, నేను ఈవిధంగా ఉండే వాడినా అని అడుగుతున్నాను. గౌరవ ఎల్.ఓ.పి. గారి ప్రస్తావన ఎందుకు తీసుకువచ్చానంటే, వారు కూడా జూబ్లీహిల్స్‌లో ఇల్లు కట్టారు. కాబట్టి, వారు కూడా వారి ఇంటి కొరకు కొంత లోన్ తీసుకొనే ఉంటారనే ఉద్దేశంతో వారి ప్రస్తావన తీసుకురావడం జరిగింది.

అదేవిధంగా ఒక వ్యక్తి ఒక ఇల్లు నిర్మించాలంటే, ఒక ఇల్లు కొనుగోలు చేయాలంటే ఆ వ్యక్తికి లోన్ ఏవిధంగానైతే అవసరమో, ఒక సంస్థను నిర్మించాలంటే ఆ సంస్థలో ఉండేటువంటి పార్ట్‌నర్స్ కానివ్వండి, ఆ సంస్థలో ఉండేటువంటి వ్యక్తులు కానివ్వండి ఆ సంస్థకి అప్పులు తెచ్చి ఆ సంస్థని అభివృద్ధి వైపు నడపాల్సి వస్తుంది. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం. అయితే ఒక వ్యక్తిగా నేనైనా, ఒక సంస్థగా ఎవరైనా కానివ్వండి అప్పులు తెచ్చి జూబ్లీహిల్స్ క్లబ్‌కి పోతే, ఇంకో దగ్గరికి పోయి పేకాట ఆడుకుందామని అనుకుంటే మాత్రం, ప్రస్తుతం ఇప్పుడు అవి కూడా బంద్ చేశామనుకోండి, కాని అప్పు తెచ్చి పేకాట ఆడటానికి పోతే ఆ కుటుంబాలు కానివ్వండి, ఆ సంస్థ కానివ్వండి, ఆ వ్యక్తులు కానివ్వండి నష్టాల్లో కూరుకుపోయి ఏ రకంగా దిగజారిపోతారో అందరికీ తెలిసిందే. కానీ, ఈ రాష్ట్రంలో జరుగుతుంది ఏమంటే, అప్పు తెచ్చిన ప్రతి రూపాయి ఈ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కొరకు, ఈ రాష్ట్రానికి అస్సెట్‌ని నిర్మించే విధంగా కృషి చేస్తుంది తప్పితే ఏ ఒక్క రూపాయి కూడా కాస్మటిక్ కొరకు గానీ, ఇంకోదానికి గానీ వాడటం లేదని తెలియజేస్తున్నాను.

దేశంలోనే ఒక అత్యున్నతమైన పథకంగా అన్ని రాష్ట్రాలు, నీతి ఆయోగ్, కేంద్ర ప్రభుత్వం అన్నీ కూడా ప్రశంసిస్తున్నటువంటి పథకం మిషన్ భగీరథ. ఈరోజు అన్నింటికంటే ముఖ్యమైన అంశం ఏమంటే ఆరోగ్యం. ఏ వ్యక్తి అయినా అనారోగ్యం పాలు అయ్యారంటే ముఖ్యంగా రెండే, రెండు కారణాలుంటాయి. ఒకటి air born diseases, another water born diseases. ఇంకా మూడవ రకంగా చూడాలంటే ఏదైనా వారి, వారి పెద్దల జీన్స్ ద్వారా రావచ్చు. కానీ, 60శాతం అనారోగ్యాలు కేవలం ఆ రెండు కారణాల వల్లనే వస్తుంటాయి. అటువంటి వాటిని దృష్టిలో పెట్టుకొని, అదేవిధంగా ఫ్లోరైడ్‌గా ఉన్నటువంటి ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని, గ్రామాల్లో ఖాళీ బిందెలు ఎదురయ్యేటటువంటి పరిస్థితులను చూసి, అనారోగ్యం వల్ల పేదవారు ఖర్చు పెట్టేటటువంటి ఖర్చులు తగ్గించాలనే దూరదృష్టితో, ఈరోజు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలందరికీ మంచి త్రాగునీటిని అందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు మిషన్ భగీరథ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

అటువంటి కార్యక్రమానికి అప్పు తీసుకువచ్చి ఖర్చుపెడుతూ ఉంటే, ఈరోజు ప్రతిపక్షాలు అప్పులు చేస్తున్నారు, అప్పులు చేస్తున్నారని అంటున్నారు. ఫ్లోరైడ్ బాధితులు కాళ్లు, చేతులూ వంకర్లు పోయి ఉంటే వారి గురించి పట్టించుకోనటువంటి పరిస్థితి. వారు అదేవిధంగా ఉన్నా పరవాలేదనే ఇదిలో మాట్లాడుతుంటే ఎలా అధ్యక్షా? అదేవిధంగా మొన్న గౌరవ ఎల్ఓపి గారు మాట్లాడుతూ, ఏదో fly slabs కడుతామన్నారని అంటే fly slabs కాదు, sky wayలు అని మా సభ్యులు చెబితే, నాకు తెలుసు గానీ ఏదో సర్‌క్యాస్టిక్‌గా చెప్పానని చెప్పారు. నేను అనేది ఏమంటే ఈమధ్య వారు మా ఇంటికి లంచ్‌కి వచ్చారు. మా ఇంటికి రావడానికి వారికి చాలా ఆలస్యం అయింది. ఎందుకు ఆలస్యం అయిందంటే, వారు చాలా తిరిగి రావాల్సి వచ్చింది. ఎందుకంటే అక్కడ ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతుంటే రోడ్డుని బ్లాక్ చేయడం జరిగింది. అలాగే ఈరోజు హైదరాబాద్ నగరంలో ఎన్నో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ నిర్మాణం చేయడం జరుగుతోంది. గతంలో ఎప్పుడు కూడా ఈ హైదరాబాద్ నగరంలో అండర్ పాస్ నిర్మాణాలు జరగలేదు.

గతంలో ఒక ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలంటే 12, 13 సంవత్సరాలు పట్టిన సందర్భాలున్నాయి. సచివాలయం దగ్గర ఉన్నటువంటి తెలుగుతల్లి ఫ్లైఓవర్ నిర్మాణం చేపడితే అటు తిప్పాలో, ఇటు తిప్పాలో తెలియక ఆ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ అక్కడే ఉరి వేసుకొని చనిపోయిన సందర్భం ఉంది. కానీ, ఈరోజు ఈ ప్రభుత్వం ఆ ఫ్లై ఓవర్ల నిర్మాణానికి ఒక నిర్దిష్టమైన ప్రణాళికను రచించుకొని, ట్రాఫిక్ సమస్యలపట్ల ఒక నిర్దిష్టమైన ఆలోచన చేసుకొని ముందుకు పోతున్న సందర్భం. అదే విధంగా ఈరోజు, ఈ నగరంలో అనేక ఫ్లైఓవర్లు, అనేక అండర్‌పాస్‌లు నిర్మాణంలో ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఒక అర్బన్ రాష్ట్రం. దాదాపు 60శాతం ప్రజలు ఈ పట్టణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు. దాంతో జి.హెచ్.ఎం.సి.కి అధిక నిధులు కేటాయించడం జరిగింది. 2015-16కి per capita income రూ.1,40,683/- ఉంటే 2017-18కి వచ్చేసరికి రూ.1,58,360/- ల పర్ క్యాపిటా ఇన్‌కమ్‌కి రావడం జరిగింది.

**1.00 మ.**

یہ بجٹ سنہرے تلنگانہ کا آئینہ ہے۔ میں اپنے دل کی گہرائیوں سے جناب کے سی آر صاحب، جناب ایٹالا راجندر صاحب اور تلنگانہ کی تمام عوام کو اپنے شاندار بجٹ پر مبارکباد پیش کرتا ہوں۔ جناب کے سی آر صاحب کے لئے میں دعا کرتے ہوئے یہ شعر پیش کرتا ہوں:

ہر پل پہ تیرا ہی نام ہوگا، تیرے ہر قدم پہ دنیا کا سلام ہوگا
مشکلوں کا سامنا ہمت سے کرنا، دیکھنا ایک دن وقت بھی تیرا غلام ہوگا

ఈ బడ్జెట్‌ని తయారు చేసినటువంటి ఆర్థిక శాఖ మంత్రి శ్రీ ఈటల రాజేందర్ గారికి, అలాగే మొత్తం క్యాబినెట్‌కి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలుపుతూ, నాకు ఈ అవకాశమిచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు : అధ్యక్షా, ఈ బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో నాకు మాట్లాడడానికి అవకాశమిచ్చినటువంటి తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 2017-2018 సంవత్సరానికిగాను ప్రభుత్వం తరఫున ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్, పూర్తిగా బిసి ఓరియెంటెడ్ బడ్జెట్ అని మనం భావిస్తున్నాము. నేను ఈ బడ్జెట్‌లో ఉన్నటువంటి సాంకేతిక అంశాల జోలికి పోదలచుకోలేదు. దీని గురించి ఇంతకు ముందు చాలా మంది గౌరవ సభ్యులు అంకెలు, కేటాయింపులు ఇతరత్రా సాంకేతిక అంశాల గురించి మాట్లాడడం జరిగింది.

ఈ బడ్జెట్‌లో ఏ ఏ వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది, ఏ ఏ వర్గాలను లక్ష్యాలుగా చేసుకొని అభివృద్ధికి కృషి చేయడం జరిగిందనేటువంటి సోషల్ యాస్పెక్ట్ విషయంలో నేను మాట్లాడదలచుకున్నాను. నా దృష్టిలో బడ్జెట్ అంటే బ్యాలెన్స్ షీట్ కాదు, బడ్జెట్ అంటే అభివృద్ధి. ఈ బడ్జెట్ తెలంగాణ బతుకు చిత్రాన్ని మార్చబోయే బహుజనహిత బడ్జెట్. శ్రమైక్య జీవన సౌందర్యాన్ని ఆవిష్కరించే అద్భుతమైన బడ్జెట్. తుమ్మలు మొలిచిన చెరువుల్లో, కన్నీళ్లు మాత్రమే పారిన కాలువల్లో, ఏళ్లకి ఏళ్లు బీళ్లుగా మారిన పొలాల్లో, దిగులు తప్ప రాబడే లేని ఇళ్లల్లో చిరునవ్వులు నింపే మహత్తర ప్రయత్నం ఈ బడ్జెట్ అధ్యక్షా.

ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు మాట్లాడుతూ, 'సంపద సృష్టి జరగాలి, అది పేదవాళ్లకు పంపిణీ కావాలి' అని చెప్పిన మాటలు గొప్ప దార్శనికతతో కూడుకున్నటువంటి మాటలు. గతంలో డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన విధంగా "production with equal distribution". 'ఏదైతే సంపద ఉత్పత్తి అవుతుందో, ఆ సంపద సమానంగా అన్ని వర్గాలకు పంచబడాలి, అప్పుడే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందని' చెప్పిన మాటలకు, కెసిఆర్ గారి మాటలు అద్దం పడుతున్నాయి.

ఈ బడ్జెట్ ముఖ్యంగా కుల వృత్తులకు, చేతి వృత్తులకు, వ్యవసాయాధారిత వృత్తులకు పెద్ద పీట వేసింది. ఆనాడు మహాత్మా గాంధీ గారు 'కుల వృత్తులు, చేతి వృత్తులు, వ్యవసాయాధారిత వృత్తులు అభివృద్ధి చెందినప్పుడే ఆ దేశం గాని, ఆ రాష్ట్రం గాని భౌతికంగా మరియు మేధోపరంగా అభివృద్ధి చెందగలుగుతుంది' అని చెప్పారు. వారు చెప్పిన విషయానికి అనుగుణంగా ఇవ్వాళ ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది.

మన సమాజంలో ఉన్నటువంటి అన్ని సంపదల కంటే, మానవ సంపద గొప్పది. ఈ మానవ సంపద లోపల అత్యుత్తమమైనటువంటి మానవ వనరులు ఎవరంటే, ఈ ఉత్పత్తి కులాలకు సంబంధించిన కుల వృత్తుల వారు. ఈ కుల వృత్తుల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే, ఆర్థికంగా బలోపేతం అయినప్పుడే వారి యొక్క పిల్లలు ఐఏఎస్, ఐపిఎస్‌లుగా చదువుకోవడానికి అవకాశముంటుంది. ఈరోజు ఈ ప్రభుత్వం కుల వృత్తులకు ప్రాధాన్యత ఇస్తుంటే, కొంతమంది కులాన్ని ప్రోత్సహిస్తున్నారని అంటున్నారు. నిజానికి మన భారత సమాజం కులాల సమాహారం అధ్యక్షా. కులాలతో నిండినటువంటి సమాజం మన భారతదేశం.

ఇక్కడ ఒక్కొక్క కులానికి ఒక్కొక్క వృత్తి అనుసంధానమై ఉన్నది. మన రాష్ట్రంలో 52 శాతం బిసిలు ఉన్నారు. ఈ బిసిలు అందరూ ఏదో ఒక కులంతో అనుసంధానమై ఉన్నారు. కుల వృత్తిని అభివృద్ధి పరచడం, ఆ కులాలకు చేయూతనివ్వడమంటే, ఆ వృత్తులను చేస్తున్నటువంటి ఆ కులాలను, వర్గాలను అభివృద్ధి పరచడం.

కాన్షీరామ్ గారు ఒకమాట చెప్పారు. ఏ కులంలో ఉన్నవారు, ఆ కులం పరంగా అభివృద్ధి చెందరో, అప్పటి వరకు కుల నిర్మూలన జరుగదు అని అన్నారు. అంటే, కుల నిర్మూలన జరగాలంటే, ఆ కులాల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారు చెప్పారు.

అదేవిధంగా ఆర్థిక తారతమ్యాలు లేనప్పుడే, ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే కులాల వారు ఒకరితో ఒకరు కలిసిపోయేటటువంటి అవకాశముంటుంది. ఈరోజు మనం చూస్తున్నాం. డాక్టర్‌గా ఉన్నవాళ్లు, ఇంజనీర్లుగా ఉన్నవాళ్లు, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నవాళ్లు కులాలతో సంబంధం లేకుండా వివాహాలు చేసుకుంటున్నారు. సాంస్కృతికంగా కలిసిపోతున్నారు. అది ఆర్థిక అభివృద్ధితో జరిగింది తప్పితే కుల వృత్తులను చేపట్టడం వల్ల కాదు అధ్యక్షా.

అలాగే బిసిలు, ఎస్టీలు, ఎంబిసిలు, మైనారిటీలందరి అభివృద్ధి కొరకు ఈ బడ్జెట్‌లో పెద్దమొత్తంలో నిధులు కేటాయించడం జరిగింది. ఈనాడు బిసిల పరిస్థితి ఎలా ఉందంటే, మానవ సమాజ పరిణామ క్రమంలో సొంత ఆస్తుల వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఆస్తులకు, ఐశ్వర్యాలకు, హక్కులకు, అధికారానికి దూరంగా ఉంచబడినటువంటి వర్గం బిసిలు అధ్యక్షా. ఈరోజు బిసిలు, ఎంబిసిలు మన రాష్ట్రంలో 52 శాతం ఉన్నారు. వాళ్లను బాగుపరచకుండా బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యం కాదు. ఆనాడు ఎప్పుడూ కూడా ఎంబిసిలను పట్టించుకోలేదు. ఈరోజు వారిని అభివృద్ధి పరచడానికి ఇతర వర్గాలతో సమానంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక కార్పోరేషన్ ఒకటి ఏర్పాటు చేసి, వారికోసం రూ.1,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

అదేవిధంగా ఈ ప్రభుత్వం అప్పులు చేస్తుందని అంటున్నారు. అసలు అప్పులు చేయకుండా అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని నేను అడుగుతున్నాను? అప్పులు చేయడమనేది అభివృద్ధికి, ఆకాంక్షకు తప్పితే వేరే రకం కాదు. అయినా అప్పులు ఎవరికి ఇస్తారు అధ్యక్షా? అప్పు తీర్చే సామర్థ్యం ఉన్న వారికే అప్పులిస్తారు. అలాగే డబ్బు, డబ్బునే నమ్ముతుంది గాని దేనిని నమ్మదు. మనం ఒకరికి ఒక వెయ్యి రూపాయలను అప్పుగా ఇస్తున్నామంటే, ఆ వెయ్యి రూపాయలు మళ్లీ తిరిగి వస్తాయో, లేదో అని చూసుకున్న తరువాతనే ఆ డబ్బు అక్కడికి చేరుతుంది. కనుక అప్పు చేయడమనేది ముఖ్యం కాదు, చేసినటువంటి అప్పును దేని కొరకు ఖర్చు పెడుతున్నామనేది మనం గమనించాల్సినటువంటి అవసరమున్నది.

దేశం గాని, ఇతర రాష్ట్రాలు గాని అప్పులు చేయకుండా అభివృద్ధి చేసినటువంటి సందర్భాలు లేవు. ఆ విధంగా అప్పులు తీసుకు వచ్చి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడానికి మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం, ప్రాజెక్టులు, ఎలక్ట్రిసిటీ ఉత్పత్తి వంటి వాటి కొరకు ఉపయోగించడం ఎంత మాత్రం తప్పు కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా వారికి తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక్కటే ఆపేక్ష ఉన్నది. ఆ ఆపేక్ష తన వ్యక్తిగతమైన లబ్ధి కోసమో, ప్రయోజనం కోసమో సంబంధించినటువంటి ఆపేక్ష కాదు. ఈ రాష్ట్రానికి సంబంధించిన ఆపేక్ష, ఈ రాష్ట్ర ప్రజలకు సంబంధించిన ఆపేక్ష, ఈ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దాలనేటటువంటి తపన అధ్యక్షా. నా రాష్ట్రంలోని ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెంది, సుఖఃసంతోషాలతో జీవించాలని, శ్రీమంతులుగా ఎదగాలని వారు పడుతున్న తపనే ఆ ఆపేక్ష తప్పితే ఇంకొకటి కాదు.

గత 60 సంవత్సరాల చరిత్రలో మనం నీరు, నిధులు, విద్యుచ్ఛక్తి, ఉద్యోగాలు కోల్పోయాము. అనేక రకాలుగా తెలంగాణ జన జీవితమే శిథిలమైనటువంటి పరిస్థితి . ఈ బడ్జెట్‌ను అర్థం చేసుకోవాలంటే, తెలంగాణ సోయి, స్పృహ ఉన్నప్పుడే ఈ బడ్జెట్ అర్థమవుతుంది. ఈ బడ్జెట్‌లో ఉన్నటువంటి అంశాలన్నీ కూడా ఇప్పుడు ప్రవేశ పెట్టినవి కావు. దాదాపు 14 సంవత్సరాలకు ముందు తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు తెలంగాణ ఉద్యమంలో భాగంగా గ్రామాలలో తిరిగి పేద ప్రజలు పడే కష్టాలను కళ్లార చూసి, వారికోసం ఎటువంటి పథకాలు ప్రవేశ పెట్టాలని ఆనాడే ఆలోచించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, వారు అధికారంలోకి వచ్చిన తరువాత పోగొట్టుకున్న వాటిని, తిరిగి పొందాలనే ఉద్దేశంతో ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది.

ఈ బడ్జెట్ పేద ప్రజల కన్నీటిని తుడిచే శ్రేయో సంక్షేమ బడ్జెట్. గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక మంది ఆర్థిక నిపుణులు, కుల సంఘాలు, బలహీన వర్గాలతో సంప్రదించి గౌరవ ఆర్థిక మంత్రిగారి యొక్క ఆలోచనలతో ప్రభుత్వం తరపున ఈ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్ వల్ల రేపు పల్లెలు పక పక నవ్వుతాయి. రేపటి కాలంలో ఈ బడ్జెట్ వల్ల మంచి రోజులు రాబోతున్నాయి. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేదలు, అనేక వర్గాల వారు మూడు, నాలుగు రోజుల నుండి ప్రగతి భవన్‌కు వచ్చి కెసిఆర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారంటే, ఈ బడ్జెట్ పట్ల ప్రజల్లో ఎటువంటి స్పందన ఉందో మనకు అర్థమవుతుంది. ఇంతకు ముందు బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారంటే చాలా మంది వ్యాపారస్తులు, పెట్టుబడి దారులు మరియు ఇతర వర్గాల వారు ఆసక్తి చూపేవారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తరువాత.... బడ్జెట్‌లో మాకు సంబంధించి ఏ ఏ అంశాలు

ఉండబోతున్నాయి, మాకు ఏ రకమైన సహాయం, చేయూత అందబోతోంది అనేటటువంటి ఆసక్తి ఇవ్వాళ ప్రజల్లో నెలకొంది. ఇంతకు ముందు బడ్జెట్‌పై పేదవారు దృష్టిపెట్టక పోయే వారు. గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ఆర్థిక మంత్రి గారు ప్రవేశపెట్టిన గొప్ప ఆర్థిక బడ్జెట్, రేపటి తెలంగాణ ప్రజల జీవితాల్లో గొప్ప వెలుగులు నింపుతుందని తెలియజేస్తూ, సెలవుతీసుకుంటున్నాను. జై తెలంగాణ.

శ్రీ వి. భూపాల్ రెడ్డి : అధ్యక్షా, ఈరోజు 2016-17 బడ్జెట్ సందర్భంగా మాట్లాడే అవకాశం కల్పించిన మీకు నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రివర్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనల మేరకు ఈరోజు తెలంగాణ బడ్జెట్‌ను ప్రజలకు ఏ విధంగా అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. బంగారు తెలంగాణ రావాలంటే ఎస్సీ, ఎస్టీ, బిసిలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈ బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది.

అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల ద్వారానే వ్యవసాయం, వ్యవసాయం ద్వారానే అభివృద్ధి ఉందనే ఆలోచనతో ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో పేద కుటుంబంలో ఉన్న చాలా మంది యువతులకు పెళ్లిళ్లు కావడం లేదని, దృష్టిలో పెట్టుకొని కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను తీసుకురావడం జరిగింది. అలాగే విద్య, వ్యవసాయం, రహదారులు వంటి సదుపాయాలను కల్పించడం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు, జర్నలిస్టులు, బ్రాహ్మణ కులస్థులతోపాటు ప్రతి ఒక్కరిని దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ బడ్జెట్‌ను నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను.

1.20 మ. వెనుకబడిన తరగతులకు చెందిన యాదవులకు, గొర్రెల కాపరులకు, గొల్లవారికి ఆర్థిక సహాయం అందజేయాలనే ఉద్దేశంతో 4 లక్షల కుటుంబాలకు 84 లక్షల గొర్రెలను 75 శాతం సబ్సిడీతో ఇవ్వడానికి బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా చెరువులను పూడిక తీసి ఆ చెరువులలో చేపల పిల్లలను పెంచడం ద్వారా ముదిరాజులు, గంగపుత్రుల వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి చేయూతనందిస్తున్న ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. గతంలో చేనేత కార్మికులు కడు దయనీయ, దుర్భర పరిస్థితులను ఎదుర్కొని ఆత్మహత్యలకు పాల్పడ్డ రోజులు ఉండేవి. ఆ పరిస్థితులను మార్చి వారిని ఆర్థికంగా పైకి తీసుకురావడానికి చేనేత కార్మికులకు కావలసిన నూలు, రసాయనాలను సబ్సిడీపై అందించమే కాకుండా మార్కెటింగ్ కార్యక్రమాలను కూడా ప్రభుత్వమే చూస్తూ అనేక పథకాలను ప్రవేశపెట్టింది. వీరికి ప్రతినెలా పింఛను సౌకర్యాన్ని కూడా కల్పించింది. గత ప్రభుత్వాల కాలంలో షెడ్యూల్డు కులాలు, తెగల వారికి 1242 ఎకరాలను కొనుగోలు చేసి పేదవారికి పంచడం జరిగింది. కానీ అవి కొండల్లో, గుట్టల్లో, వ్యవసాయానికి పనికి రాని భూములను పంచడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రూ.406 కోట్లతో 3,671 దళిత కుటుంబాలకు 9624 ఎకరాలను పంచడం జరిగింది. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల పిల్లల కోసం గురుకుల పాఠశాలలను ప్రారంభించి మంచి విద్యను అందిస్తోంది. వీరికి సన్నబియ్యాన్ని కూడా పంపిణీ చేస్తోంది. గత ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం పట్ల శ్రద్ధ వహించలేదు. గర్భిణీ మహిళలు 8 నెలలు వచ్చే వరకు పని చేసేవారు ఇది తల్లికి, బిడ్డకు మంచిది కాదని, ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు ఈనాడు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారి సంక్షేమం కోసం గర్భిణీ మహిళలకు ఆసుపత్రిలో చేరే ముందు రూ.4,000, డెలివరీ అయిన తరువాత రూ.4,000, పుట్టిన పిల్లలకు టీకాలు వేయించేటప్పుడు మరొక రూ.4000లను విడతల వారీగా చెల్లించడానికి తీసుకున్న నిర్ణయాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఆడపిల్ల పుడితే అదనంగా మరొక రూ.1000లను, పుట్టిన పిల్లలకు 16 వస్తువులతో కూడిన కెసిఆర్ కిట్‌ను కూడా అందజేయడానికి బడ్జెట్‌లో రూ.605 కోట్లను కేటాయించడం ఎంతో సంతోషకరమైన విషయం.

అదే విధంగా అంగన్ వాడీ కార్యకర్తలకు రూ.6500 నుండి రూ.10,500 వరకు జీతాలను పెంచడం జరిగింది. వారి క్రింద ఉండే సిబ్బందికి కూడా రూ.4,500లుగా ఉన్న జీతాలను 6000 వరకు పెంచడం జరిగింది. సంగారెడ్డిలోని అంగన్ వాడీ సెంటర్ ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు, వారు మాకు సన్మానం చేసి ఇంత సాయం చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలను తెలియజేశారు. ఎవ్వరూ ఊహించనిది, ఎన్నికల మ్యానిఫెస్టోలో లేనిది పేదింటి ఆడపిల్లలు పెళ్లిళ్లు గాక ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రిగారు కళ్యాణ లక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకోసం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.51,000లను అందజేసేది. ఖర్చులు, ధరలు పెరిగాయని దానిని ఇప్పుడు రూ.75,116లకు పెంచడం జరిగింది. అదే విధంగా వృద్ధులకు పింఛన్లు అందజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సుఖంగా ఉండాలని అనేక పథకాలను అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

అదే విధంగా వ్యవసాయ రంగానికి వస్తే రైతులకు రుణమాఫీని 3 విడతలు చెల్లించి మిగిలిన 4వ విడతను రూ. 4000 కోట్లను ఈ

బడ్జెట్‌లో కేటాయించింది. వ్యవసాయ రంగానికి రూ. 5,942 కోట్లను కేటాయించింది. కోటి ఎకరాలకు నీళ్లందించే ఉద్దేశంతో 13 ప్రాజెక్టులకు గాను 7 ప్రాజెక్టులను పూర్తి చేసి, మిగిలిన ప్రాజెక్టులను కూడా త్వరలోనే పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఖమ్మం జిల్లాలో భక్తరామదాసు ప్రాజెక్టును 11 మాసాలలోనే పూర్తి చేసి 54,000 ఎకరాలకు నీరందిస్తున్న ఘనత ఈ తెలంగాణ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. మిగతా ప్రాజెక్టులకు కూడా ఈ బడ్జెట్‌లో సుమారు రూ.25కోట్లను కేటాయించింది.

ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే భోజనం ఎంత అవసరమో మంచినీరు కూడా అంతే అవసరం. త్రాగునీరు మంచిగా లేకపోతే అనారోగ్యం ఏర్పడుతుందని ఈరోజు ప్రజలందరూ గుర్తించారు. ఈనాడు అందరూ మినరల్ వాటర్ కొనుక్కొని త్రాగే పరిస్థితులు ఏర్పడ్డాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని ఇంటింటికి మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 2018వ సంవత్సరం చివరి నాటికి ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా చేస్తానని అలా చేయకపోతే ఎన్నికలలో ఓటు అడగనని ఛాలెంజ్ చేసి మాట్లాడిన వ్యక్తి మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారని తెలియజేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా కోసం పైపులైన్ల పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. వర్షాలకు పాడైపోయిన రోడ్లను మరమ్మతులు చేయించి, రోడ్లు లేని ప్రాంతాలలో కొత్త రోడ్లను వేస్తున్నారు. వీటితోపాటు పట్టణాభివృద్ధి కోసం జిహెచ్ఎంసి ద్వారా అనేక రోడ్ల నిర్మాణాలను చేపట్టింది.

మైనార్టీల సంక్షేమం కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఇప్పటికి 21 పాఠశాలలను పూర్తి చేయడం జరిగింది. సిద్దిపేట, గజ్వేల్‌లో పిల్లలు మంచి స్కూల్ డ్రసులను వేసుకొని ప్రభుత్వ పాఠశాలలకు వెళుతుంటే కార్పొరేటు పాఠశాలలకు వెళుతున్నట్లుగా ఉంది. దీనికి కారణం ఈ ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకున్న మార్పులని తెలియజేస్తున్నాను. మైనార్టీ సంక్షేమం కోసం దాదాపు రూ.1,240 కోట్లు కేటాయించింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.30 కోట్లను కేటాయించడం జరిగింది. ఇక రహదారుల విషయానికి వస్తే రోడ్లు మరియు భవనాల శాఖ ద్వారా రూ.1550 కోట్ల వ్యయంతో 5,150 కిలో మీటర్ల బీటీరోడ్లను వేయడం జరిగింది. జాతీయ రహదారులను 2776 కిలో మీటర్లను రూ.4100కోట్ల వ్యయంతో రోడ్లను వెడల్పు చేయడం జరిగింది. ఈ బడ్జెట్‌లో రోడ్ల కోసం రూ.5033 కోట్లను కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను. రాష్ట్ర అభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్ చాలా ఉపయోగకరంగా ఉందని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమరి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్‌గౌడ్ : అధ్యక్షా, బడ్జెట్ పై ప్రసంగించే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనాడు ప్రవేశపెట్టిన బడ్జెట్ 6 శతాబ్దాలుగా బడుగు, బలహీన వర్గాల వారికి, చేతి వృత్తుల వారికి, కుల వృత్తులవారికి జీవం పోసిన బడ్జెట్ అని తెలియజేస్తున్నాను. 32 నెలలలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి భారత దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యధికంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిన రాష్ట్రమని ప్రధానమంత్రిగారు అభినందించారు.. ఈనాడు జిడిపి జాతీయ స్థాయిలో 11.5 శాతం ఉంటే తెలంగాణ రాష్ట్రం 13.7 శాతం ఉంది. ఈనాటి మన బడ్జెట్ రూ.1,49,646 కోట్లతో ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో నిర్వహణ వ్యయం ఎక్కువగా ఉండేది. ప్రగతి వ్యయం తక్కువగా ఉండేది.. ఈనాడు ప్రగతి పద్దు రూ.88,038.80 కోట్లు అయితే నిర్వహణ వ్యయం రూ.61,607.20 కోట్లతో రూపొందించడం జరిగింది. నిర్వహణ వ్యయం కంటే ప్రగతి పద్దు ఎక్కువగా ఉండటం సంతోషకరమైన విషయం. వ్యవసాయ రంగాన్ని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రతిపక్షాలవారు అంటుంటే మేము ఆశ్చర్యపోతున్నాం. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మట్టి పరీక్షలు చేయడం జరుగుతోంది. మనిషికి ఏ విధంగా పరీక్షలు చేసి రిపోర్టు ఇస్తారో అదే విధంగా ఏ భూమిలో ఏ పంటలు పండుతాయి, ఏ పంటల ద్వారా అధిక దిగుబడులు వస్తాయి అని పరీక్షలు చేసి సర్టిఫికెట్లు ఇచ్చిన ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వాల కాలంలో పాలీ హౌజులకు కేవలం 100 ఎకరాలను మాత్రమే పంపిణీ చేసింది. కానీ నేటి ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో బీసీలకు, చిన్నసన్నకారు రైతులకు, ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీలను ఇచ్చి పాలీహౌజుల నిర్మాణాలను చేపట్టింది. గతంలో డ్రిప్ ఇరిగేషన్‌కు 40 శాతం కూడా సబ్సిడీ ఇచ్చిన ఆనవాలు కనపడలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత డ్రిప్ ఇరిగేషన్‌లో 90 శాతం సబ్సిడీ ఇస్తోంది. వ్యవసాయ రంగానికి అగ్రికల్చర్ విభాగం క్రింద రూ.5,492 కోట్లు, మార్కెటింగ్ క్రింద రూ.1,024 కోట్లు, విద్యుత్ కోసం రూ.4,023 కోట్లు, ఇరిగేషన్ క్రింద రూ.25,000 కోట్లు, రుణ మాఫీ క్రింద రూ.4000 కోట్లు మొత్తం సుమారు రూ.40,000 కోట్లు వ్యవసాయానికి కేటాయిస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. అదే విధంగా సంక్షేమ రంగానికి వస్తే ఆసరా పింఛన్ల కోసం రూ.5,333కోట్లను

కేటాయించడం జరిగింది. బీసీలకు రూ.5,070 కోట్లను, ఎస్సీలకు రూ.14,377 కోట్లను, ఎస్టీలకు రూ.8,165 కోట్లు, మైనార్టీలకు రూ.1,249 కోట్లు, బ్రాహ్మణ సంక్షేమానికి 1,939 కోట్లు, ఫీజు రీ—యింబర్స్‌మెంట్‌కు రూ.1,939 కోట్లు, జర్నలిస్టులకు రూ.30 కోట్లు, స్త్రీల మరియు చిన్న పిల్లల సంక్షేమం కోసం రూ.1,731 కోట్లను కేటాయించి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించడానికి శాయ శక్తులా కృషి చేసి బడ్జెట్‌ను తయారు చేసి ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను.

1.40 ను. అత్యంత వెనుకబడిన వర్గాల వారి సంక్షేమం గురించి గతంలో పాలించిన ఏ ప్రభుత్వమైనా ఈ విధంగా ఆలోచన చేసిందా? వెనుకబడిన వర్గాలవారిని ఉక్కుపాదంతో అణచివేయడమే జరిగింది. అందుకు భిన్నంగా నేడు మన ప్రభుత్వం వారి అభివృద్ధి కొరకు రూ.1,000 కోట్ల బడ్జెటుతో ఒక ప్రత్యేక కార్పొరేషన్నే ఏర్పాటుచేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది. గ్రామాలలో కుల వృత్తులు మరియు చేతివృత్తులకు ఆదరణ తగ్గి, వేరు దారి లేక ప్రజలు గల్ఫ్ దేశాలకు వలసలు పోతున్నారు. కాని మన ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యల వలన వారంతా మళ్లీ వెనుకకు తిరిగి వచ్చి, గ్రామాలలో తమతమ కుల వృత్తులను చేపట్టే రోజు త్వరలోనే రాబోతున్నదని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

చేనేత రంగానికి రూ.1,200 కోట్లు, నాయి బ్రాహ్మణులు, రజకులకు రూ.500 కోట్లు ఈ విధంగా సంక్షేమరంగానికి మొత్తం రూ.40,000 కోట్ల బడ్జెట్‌ను మన ప్రభుత్వం కేటాయించడం జరిగింది.

కోటి ఎకరాలకు సాగు నీరు అందించే దిశగా ఇరిగేషన్ శాఖకు రూ.25,000 కోట్ల బడ్జెటును కేటాయించి, గోదావరి, కృష్ణా నదులపైన 23 మేజర్, 13 మీడియం ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగింది. అధ్యక్షా, కేవలం 11 నెలల రికార్డు సమయంలో భక్త రామదాసు ప్రాజెక్టును పూర్తిచేసి, రైతాంగానికి నీరందించిన మన ముఖ్యమంత్రిగారిని ఈ సందర్భంలో నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎడారి ప్రాంతంగా గుర్తింపు పొందింది. అటువంటి చోట ప్రాజెక్టులను పూర్తిచేసి, నాలుగున్నర లక్షల ఎకరాలకు నీరందించిన ప్రభుత్వం ఇది. ప్రాణహిత, కాళేశ్వరం, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల వలన మెదక్, నిజామాబాద్ మరియు నల్గొండ ప్రాంతాలకు సాగునీరు అందే అవకాశం ఏర్పడింది. వచ్చే మూడు సంవత్సరాల కాలంలో కోటి ఎకరాలకు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపట్టడం చాలా అభినందనీయం అని తెలియజేస్తున్నాను.

బిసిలలో కుల వృత్తులకు ఆదరణ తగ్గిపోయిన నేపథ్యంలో అటు సంచార జాతులు, పేదరికంలో మగ్గిపోతున్న వారికి తెలంగాణ ప్రభుత్వం బిసిల బడ్జెట్‌లో రూ.1,200 కోట్లు కేటాయించడం జరిగింది. మత్స్యకారుల కొరకు రూ.102 కోట్లు కేటాయించడం జరిగింది. నలభై కోట్ల రూపాయల విలువచేసే ఫిష్ సీడ్‌ను కూడా అందించడం జరిగింది. ఆ చేప పిల్లలు సంవత్సరం లోపల కిలో, కిలోన్నర సైజుకి పెరిగితే గంగపుత్రుల ఆదాయం కోట్లలో ఉంటుందని మనవి చేసుకుంటున్నాను. అలాగే కురుమ, యాదవులకు 84 లక్షల గొర్రెలను పంపిణీ చేసే కార్యక్రమం కూడా ప్రభుత్వం చేపట్టడం సంతోషకరం. అదేవిధంగా చేనేత కార్మికులకు అండగా నిలబడే విధంగా రూ.1,200 కోట్లు బడ్జెట్‌లో పెట్టడం జరిగింది.

అదే విధంగా నాయి బ్రాహ్మణులుగాని, రజకులు గానివ్వండి వారు ప్రతి ఒక్క కమ్యూనిటీకి తమ సేవలను అందిస్తుంటారు. వారి సంక్షేమం గురించి గతంలో ఎవరన్నా ఆలోచించారా? సెలూన్లు, బ్యూటీపార్లర్లు లేదా రజకులకు వాషింగ్ మెషీన్లు, డ్రయర్లు వంటి పరికరాలు సమకూరుస్తూ, ఈ రెండు కమ్యూనిటీల కొరకు రూ.500 కోట్లు కేటాయించి, వారి జీవితాల్లో వెలుగును నింపింది మన ప్రభుత్వం. అలాగే విశ్వ బ్రాహ్మణులలో ఐదారు ఉపకులాలు ఉన్నాయి. కుమ్మర్లున్నారు, సాలెవాళ్లున్నారు, గౌడ్లు ఉన్నారు. వారికి అధునాతన పరికరాలు అందివ్వాలని ఈ రోజు బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్థికమంత్రిగారికి నాదొక విన్నపం. ఈ విశ్వబ్రాహ్మణులకుగాని, కుమ్మరులు, గౌడ్లకుగాని అధునాతన పరికరాలు అని బడ్జెటులో నిధులు కేటాయించారు గాని, ఎంత మొత్తమనేది ఖచ్చితంగా చెప్పలేదు. వారి సమాధానంలో ఆ విషయం చెబుతారని ఆశిస్తున్నాను.

గత అరవై సంవత్సరాల కాలంలో కేవలం 19 గురుకుల పాఠశాలలు మాత్రమే స్థాపించడం జరిగింది. ఈ రోజు మన ప్రభుత్వం రాబోయే విద్యాసంవత్సరంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 119 గురుకుల పాఠశాలలను ప్రారంభించాలని సంకల్పించడం సంతోషకరమైన విషయంగా నేను భావిస్తున్నాను. వెనుకబడిన తరగతుల ప్రజల్లో విద్యావ్యాప్తి కొరకు ఈ ప్రభుత్వం ఎంత కట్టుబడి ఉందో మనకు అర్థమవుతున్నది. 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు, తరువాత డిగ్రీ వరకు ఆ పాఠశాలల్లో బోధన ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. అలాగే ఎస్సీ,ఎస్టీ, బిసి మరియు మైనారిటీల కొరకు మొత్తం 501 గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభం కాబోతున్నాయి.

ఈ రోజు డబుల్‌బెడ్ రూం ఇళ్ల విషయంలో ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయి. ఎప్పుడు పూర్తి చేస్తారు, ఇప్పటివరకు చాలా తక్కువ ఇళ్లను ఎందుకు నిర్మించారని అడుగుతున్నారు. నిన్ననే ముఖ్యమంత్రిగారు ఈ విషయం గురించి శాసనసభలో చాలా స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధిపనులు ముమ్మరంగా జరుగుతున్నందువల్ల, కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం ఇందుకు కారణం. వచ్చే ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లో లక్ష, గ్రామాలలో మరో లక్షమొత్తం రెండు లక్షల డబుల్ బెడ్ రూం ఇళ్లను కట్టించకపోతే ఓట్లు అడగను అని నిన్న శాసనసభలో చాలా స్పష్టంగా చెప్పారు. పేదవాళ్లు గౌరవప్రదంగా, సుఖజీవనం గడపడానికి ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఉపయోగపడతాయని మనవి చేస్తున్నాను.

ఇకపోతే మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి సురక్షితమైన, నల్లా నీరు ప్రజలకు అందించే ఒక గొప్ప కార్యక్రమం. అధ్యక్షా, మీది స్వయానా నల్గొండ జిల్లా. సురక్షితమైన తాగు నీరు లేక ఎంతోమంది ప్రజలు అనారోగ్యం పాలుకావడం అందరికీ తెలిసిందే. చేతులు, కాళ్లు వంకరలు పోయి, ప్రజలు జబ్బుకి గురయ్యేవారు. గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. కాని నేడు మన ప్రభుత్వం ప్రతి ఇంటికి సురక్షితమైన నీరందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 2018 డిసెంబర్‌నాటికి 24,240 గ్రామాలకు మంచినీరందించే కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపట్టి, ముందుకు పోవడం జరుగుతున్నది. మేము రోజూ చూస్తున్నాము గ్రామగ్రామాన పైపులు వేస్తున్నారు, మిషన్ భగీరథ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

అలాగే నేషనల్ హైవేల గురించి చెప్పాలంటే గత అరవై సంవత్సరాలుగా మనకు అన్యాయం జరిగింది. అంతకు ముందు 2,500 కిలోమీటర్లు ఉండగా, గత రెండున్నర సంవత్సరాల కాలంలో మన ముఖ్యమంత్రిగారు 2,700 కి.మి. హైవేలను సాధించడం అంటే అది సామాన్యమైన విషయం కాదని ఈ సందర్భంగా నేను తెలియజేసుకుంటున్నాను. అభివృద్ధి విషయానికి వచ్చినట్లయితే జాతీయస్థాయిలో 3.8 శాతం ఉంటే, మన తెలంగాణలో 4.67 శాతం ఉందని తెలియజేసుకుంటున్నాను. ఈ బడ్జెటు బడుగు, బలహీన వర్గాల పాలిట ఆశాకిరణంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. కులవృత్తులను ప్రోత్సహించే విధంగా, అట్టడుగు వర్గాల వారికి జీవనోపాధి కల్పించే విధంగా ఉందని భావిస్తూ, మనం సాధించుకున్న తెలంగాణ, రాబోయే రోజుల్లో బంగారు తెలంగాణగా మారుతుందని, ముఖ్యమంత్రిగారి ఆశయం నెరవేరి, కల నిజమవుతుందని, గ్రామాలకు మళ్లీ పూర్వ వైభవం వస్తుందని ఆశిస్తూ, ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన శ్రీ ఈటల రాజేందర్‌గారు మరియు శ్రీ కడియం శ్రీహరిగారిని అభినందిస్తూ, ఈ బడ్జెటును ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా అన్ని పక్షాలను కోరుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్: భోజన విరామం కొరకు సభను ముప్పై నిమిషాల పాటు వాయిదా వేయడమైనది.

(Then the House adjourned for half-an-hour at 1.50 p.m. for lunch)

2.20 మ. (After lunch break, the House reassembled at 2.31p.m. with the Hon'ble Chairman in the Chair)

మిస్టర్ ఛైర్మన్: 2017-18 సంవత్సరాంత వార్షిక ఆదాయ వ్యయ పట్టిక - బడ్జెట్‌పై చర్చ. ఫారూఖ్ హుస్సేన్ గారు మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

SRI FAROOQ HUSSAIN (Nominated) :

جناب فاروق حسین(Janab Farooq Hussain): چیرمین صاحب! آپ کا بہت بہت شکریہ کیونکہ آپ لوگوں نے مجھے بجٹ پر بات کرنے کا موقع دیا۔ میں پہلے ٹی آر ایس حکومت کے ہردلعزیز چیف منسٹر صاحب کو مبارکباد دیتا ہوں کیونکہ سالانہ بجٹ پیش کروایا گیا، اور مبارکباد دیتا ہوں وزیر فینانس ایٹلا راجیندر صاحب کو ان کی پوری ٹیم کو جنہوں نے پوری محنت اور مشقت کے ساتھ بجٹ تیار کیا۔

బడ్జెట్ మీద కానీ, గవర్నర్ గారి ప్రసంగం మీద కొన్ని ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకౌట్ చేయడం, క్రిటిసైజ్ చేయడం మంచి పద్ధతి కాదు. ఎందుకంటే వాళ్ల హయాములో ఏమి చేశారు, ఇప్పుడు ఏమి చేస్తున్నారనే ఆలోచనలో వాళ్లుండాలని కోరుతున్నాను. నేను ఆరో తరగతిలో ఉన్నపుడు తెలుగు పండిట్ రామాంజనేయులు గారు మాకు తెలుగు చెప్పేవారు. ఆయనొక పద్యం చెప్పారు. అదేమిటంటే ... కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా, విశ్వదాభిరామ వినురవేమా! అని. నేను తెలుగులో వీక్‌గా ఉండేవాణ్ణి కాబట్టి అర్థం చెప్పమని వారిని అడిగాను. కంచు బాగా గల గలా శబ్దం చేస్తుంది, కానీ దానికి విలువ తక్కువగా ఉంటుంది. కనకము అంటే బంగారం, అది శబ్దం తక్కువగా చేస్తుంది కానీ దానికి విలువ ఎక్కువ అని చెప్పారు. ఆవైపు(కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి) నుంచి ఎక్కువ శబ్దం వస్తోంది, కాబట్టి వాళ్లు కంచు లాంటి వాళ్లు. ఇటువైపు - నిర్మాణాత్మకమైన పనులు చేయాలి, మంచి పనులు చేయాలనే ఆలోచనతో ప్రజా సంక్షేమ పథకాలు తీసుకొస్తున్నాం కాబట్టి కామ్‌గా ప్రజల్లోకి వెళుతున్నామని మనవి చేస్తున్నాను.

میں بجٹ کا خیر مقدم کرتا ہوں کیونکہ اس میں ہر field، ہر caste اور ہر شعبہ کے ساتھ انصاف کیا گیا ہے۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): فاروق صاحب ہمارے Honourable Member صاحب بات کر رہے ہیں۔ ہمارے پیچھے سے سیٹ ادھر کیسے چلی گئی، کیونکہ ان کا ابھی ٹی آر ایس میں official نہیں ہیں۔ کانگریس کو دہ میں ابھی تک ان کا پوسٹ ہے، As a governor quota کے اندر وہ کانگریس کے ہیں اور seat بھی پیچھے allotment ہے اور official جو ہے، وہی سیٹ پر سے بات کرنا، وہ rule ہے۔ مگر اب وہ جا کر ٹی آر ایس کی طرف سے بات کر رہے ہیں اور ان کی پوری زندگی کانگریس میں گزری ہے۔ آج وہ کانگریس پر انگلی اٹھا رہے ہیں۔ میں ان کے ضمیر پر چھوڑ دیتا ہوں۔ کانگریس کو گالی دینا کتنا اچھا ہے، کتنا برا ہے، آپ کی زندگی پوری گزر گئی کانگریس میں، لیکن آپ بول رہے ہیں، اس لئے میں آپ پر چھوڑ رہا ہوں۔

శ్రీ ఫారూఖ్ హుస్సేన్ : అధ్యక్షా, కెసిఆర్ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, తెలంగాణను బంగారు తెలంగాణగా చేయాలనే తపన ఉన్న టీమ్‌కి ఆకర్షితుడనై నేను ఇక్కడికి(టిఆర్‌యస్‌లోకి) రావడం జరిగింది. 2019 వరకు ఇంకా ఎంత మంది మా టీమ్‌లో చేరుతారోనని ఆశ్చర్యంగా ఉంది, ఏమో చెప్పలేం.

میں بجٹ کا خیر مقدم کرتا ہوں کہ اس میں ہر فیلڈ، ہر کاسٹ اور ہر شعبہ کے ساتھ انصاف کیا گیا ہے۔ سب سے پہلے ہاؤز کو بتاؤں گا کہ بجٹ میں جتنا دوسرے اغراض کے لئے allotment کیا گیا ہے، قریب اتنا ہی بجٹ welfare schemes کے لئے بھی دیا گیا ہے۔ اس سے اندازہ ہوتا ہے کہ سی ایم کے سی آر صاحب کو عوام کے welfare سے کتنی دلچسپی ہے۔ چیرمین صاحب، پوری ریاست کے مسلمان سی ایم صاحب کے شکرگزار ہیں کیونکہ انہوں نے حالیہ دنوں میں تشکیل کردہ دس Corporations and Boards میں پانچ مسلمان چیرمین کے عہدے دئے ہیں۔ اس میں پوری ملک کو ایک مثال ملتی ہے۔ ایک وقف بورڈ کا چیرمین بھی دیا گیا ہے، جس میں چھ، اور بارہ چیرمین مارکیٹ کمیٹی بھی دئے گئے ہیں۔ دو Corporations میں Deputy Mayor بنائے گئے ہیں اور کئی municipalities میں Vice Chairmen بھی دئے گئے ہیں۔ اس موقع پر مجھے سی اسم صاحب کے اوپر ایک شعر یاد آ رہا ہے۔ ملاحظہ کریں۔

ہندو مسلم سکھ عیسائی سب میرے اپنے ہیں
میرے چمن میں پھول کھلے سب یہی تو میرے سپنے ہیں

چیرمین صاحب! میری نظر میں بجٹ سنہرے تلنگانہ کا ضامن ثابت ہوگا۔ بجٹ میں بیشتر شعبوں کا احاطہ کیا گیا ہے۔ چیرمین صاحب! MLC اور ایک مسلمان ہونے کے ناطہ میں کے سی آر صاحب کا شکریہ ادا کرتا ہوں۔ انہوں نے مسلم طلباء کو SC/ST کے برابر اسکالرشپ، fees reimbursement اور mess charges دینے کا اعلان کیا ہے۔ اسی طرح مساجد کے ائمہ اور موذنین کو اعزازیہ میں 500 روپے کا اضافہ کرکے 1,500 روپے کیا گیا۔ سب سے اہم بات یہ ہے کہ کے سی آر صاحب نے غریب لڑکیوں کی شادی کے لئے 51,000 سے بڑھا کر 75,116 روپے دینے کا اعلان کیا ہے۔

ఇక్కడ ఒక అంశాన్ని చెప్పదలుచుకున్నాను. షబ్బీర్ అలీ గారు చెప్పినట్లు, నేను ఇంతకు ముందు కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. గతంలో సిద్దిపేటలో ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి 15, 20 సామూహిక వివాహాలు నిర్వహించే వారు. ఆ విధంగా సామూహిక వివాహాలు నిర్వహిస్తేనే ప్రభుత్వపరంగా ఒక్కొక్క వివాహానికి రూ.15వేలు ఇచ్చేవారు. దానికి ఒక కమిటీ ఉండేది. ఆ కమిటీ ద్వారా బంగారం, ఫర్నీచర్, బెడ్ కొనుగోలు చేసేవారు. రకరకాలుగా ఉండేది. ఇచ్చే రూ.15వేలలో రూ.12వేలు మాత్రమే లబ్ధిదారులకు చేరేవి, మిగతా రూ.3వేలు బ్రోకర్స్ తీసుకునేవారు. ముఖ్యమంత్రిగా కిరణ్‌కుమార్ రెడ్డి గారున్నపుడు, ఒక 50, 60 సార్లు నేను, హరీష్‌రావు పెళ్లి కలిసాము, రెప్రజెంటేషన్స్ ఇచ్చాం. హరీష్‌రావుగారు అపోజిషన్‌లో ఉన్నా మాతో వచ్చారు. అందరమూ పెళ్లి, అయ్యా, రూ.15లు కాదు, రూ.30వేలు చేయమని కోరితే, ఆయన రూ.25వేలు చేశారు. ఆ రూ.25లు కూడా సామూహిక వివాహాలు నిర్వహిస్తేనే ఇవ్వాలనే ఆంక్ష పెట్టారు. అందులో కూడా కొంత బ్రోకరిజం నడిచిందని మనవి చేస్తున్నాను. అయితే టిఆర్‌యస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఏ సభ్యుడూ పెళ్లి అడగకపోయినా, కెసిఆర్ గారు దాన్ని రూ.25 వేల నుంచి రూ.51వేలు చేశారని మనవి చేస్తున్నాను.

2.40 మ. కానీ, ఈరోజు దానిని రూ.75,116/-గా చేయడం జరిగింది. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారికి క్షేత్రస్థాయిలో ఏమి జరుగుతుందో అన్ని విషయాలు తెలుసు. గతంలో గౌరవ సభ్యులు శ్రీ రాములు నాయక్ బడ్జెట్‌పై మాట్లాడుతూ, ఒక అగ్ని ప్రమాదంలో ఒక బీదవాడు వారి ఇంటి సామాను మరియు డబ్బులు కోల్పోయి, వారి ఆడపిల్ల పెళ్లి చేయడానికి ఆ ఇంటి యజమాని చాలా ఇబ్బందుల్లో ఉండడంతో వారికి గౌరవ ముఖ్యమంత్రి గారు సహాయం చేయడం జరిగిందని అన్నారు. అలాగే, సిద్దిపేటలో ఒక ముస్లిం అమ్మాయి పెళ్లి చేయడానికి డబ్బులు లేవని కెసిఆర్ గారి కడుపులో తలపెట్టి ఆ ముస్లిం అమ్మాయి తండ్రి ఏడిస్తే వారికి డబ్బులు ఇవ్వడం జరిగిందని నేను చెప్పాను. అందుకోసమే చెబుతున్నాను కెసిఆర్ గారు బీదల పక్షపాతి. ఎస్సీ, ఎస్టీ, బిసి, అగ్ర కులాల్లో ఉన్నటువంటి బీదలకు కూడా ఆయన సహాయం చేశారని తెలియజేస్తున్నాను.

اس کے لئے میں نے ڈسمبر کی میٹنگ میں بات رکھی تھی۔ سی ایم صاحب نے اس وقت کہا تھا کہ آئندہ بجٹ میں رقم میں اضافہ کیا جائے گا۔ ایسا کرکے کے سی آر صاحب نے یہ ثابت کیا کہ وہ پوری ریاست کی لڑکیوں کے سرپرست ہیں۔

ఏ తీరుగా అయితే సహాయం చేయాలో ఆ రీతిగా ఒక మామగా, ఒక అన్నగా, ఒక తండ్రిగా సహాయం చేస్తున్నారని తెలియజేస్తున్నాను.

تو اس لئے مجھے ایک شعر یاد آیا:

غریب بچیوں کا گھر بسانے لگا ہوں
میں اپنے عزائم پر بھی آزمانے لگا ہوں

تو بھائیو اور بہنو ہر شعبہ کو دل کھول کر بجٹ الاٹ کیا گیا ہے۔ ہم سب کی یہ ذمہ داری بنتی ہے کہ اس کا صحیح استعمال ہو اور ہر ایک کے لئے خاص طور پر محکمہ اقلیتی بہبود کے لئے اقلیتوں کا بجٹ 41 کروڑ روپے اضافہ کرتے ہوئے اس سال 1,249 کروڑ 66 لاکھ روپے مختص کیا گیا ہے۔ سی ایم صاحب کو میں اس کے لئے مبارکباد دیتا ہوں اور ساتھ ہی خواہش کرتا ہوں کہ وہ بجٹ کو خرچ کرنے پر توجہ دیں۔ لہذا آفیسرں کو بھی ہدایت کی گئی ہے۔ سابقہ میں جس طرح بجٹ کو خرچ کیا جا رہا تھا آنے والے دنوں میں اس بجٹ کو خرچ کرنے کے لئے آفیسرں کو فنانس منسٹر صاحب ہوں یا سی ایم صاحب ہوں ہدایت دے چکے ہیں۔ یہ کہتے ہوئے مجھے خوشی ہو رہی ہے۔ مسلم اقلیتوں کے لئے ہماری حکومت نے ٹی ایس پروگرام کو متعارف کیا ہے۔ یہ ہندوستان میں اپنی مثال آپ ہے۔ اقلیتوں کے residential schools کے قیام کے لئے کام پوری طرح سے چل رہا ہے۔ 71 schools پہلے ہی کامیابی کے ساتھ کام کر رہے ہیں۔ میں یہ بتاتے ہوئے خوشی محسوس کرتا ہوں کیونکہ۔۔۔

నేను సిద్దిపేటలో, గజ్వేల్‌లో, మెదక్‌లో, దుబ్బాకలో, జహీరాబాద్‌లో, సంగారెడ్డిలో, హైదరాబాద్ లాంటి ఎన్నో ప్రాంతాలలో ఉన్నటువంటి రెసిడెన్షియల్ పాఠశాలలని పర్యటించడం జరిగింది. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకి గతంలో రెండు జతల బట్టలు, సరిగ్గా తిండిలేక, సరైన పుస్తకాలు లేక, తలకు నూనె లేకుండా, కాళ్లకు చెప్పులు లేకుండా ఉండేవారని అటువంటి పిల్లలు ఇప్పుడు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో చదువుతూ ఉంటే బీద వారైన వారి తల్లిదండ్రులు సంతోషాన్ని ఆపుకోలేక వారి కళ్ళల్లోకి నీరు తెచ్చుకొని నాతోని ఆ తల్లిదండ్రులు మాట్లాడుతూ, దేవుడు కెసిఆర్‌ని చల్లంగా ఉంచాలి, ఆయన మాకు పెద్ద కొడుకుగా వచ్చారు, మా పిల్లలకి మేనమామగా, ఒక అన్నగా వచ్చాడని చెప్పడం జరిగింది.

یہ کامیاب اسکیم ہے۔ آنے والے دنوں میں یہ جو پودا لگایا گیا ہے، وہ درخت کی شکل اختیار کرے گا۔

కాబట్టి, రేపు ఈ మొక్క వృక్షంగా మారి పండ్లు ఇస్తుందా? కాయలు ఇస్తుందా అనేది దేవుడికి తెలుసు. కానీ, నాణ్యమైన చదువు మాత్రం ఇవ్వాలని ఏ కులాల వారైనా, ఏ మతస్తుల వారైనా ఎలాగైతే ముందుకు పోతున్నారో అదే మాదిరిగా మైనారిటీ వారు కూడా ముందుకుపోవాలని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

یہ کامیاب قدم ہے۔ سی ایم صاحب ہر گھر میں علم کا چراغ روشن کر رہے ہیں۔ میری نظر میں ہر ہر مرض کی دوا علم ہی ہے۔ علم سے اس غربت کو، افلاس کو نجات ملے گی۔ ہینڈ لوم بنکرس کی بہبود، خواتین و اطفال، ایس سیز و ایس ٹیز کے لئے، بی سیز کے لئے، ایم بی سیز کے لئے۔۔۔

ఎంబిసిలు అంటే ఎవరూ అని నేను ప్రక్కవారిని అడిగేటువంటి పరిస్థితి వచ్చింది. గతంలో మనం వారిని పట్టించుకునే వారిమి కాదు. మన లెక్కలో కొన్ని కులాలు మాత్రమే ఉంటుండేవి. కానీ మన రాష్ట్రంలో వేల, లక్షల సంఖ్యలో ఉన్నటువంటి వారి గురించి మన ముఖ్యమంత్రి గారు ఆలోచించారంటే నిజంగా కూడా కెసిఆర్ గారికి మరియు ఆర్థిక మంత్రివర్యులకి ధన్యవాదాలు చెప్పక తప్పదు.

ఒంటరి మహిళల గురించి ఆలోచించడం జరిగింది. అలాగే బీద వారైన బ్రాహ్మణుల గురించి కూడా రూ.100కోట్లు కేటాయించారంటే చాలా సంతోషం.

ملازمین کی بہبودی کے لئے اور صحافیوں کے لئے تیس کروڑ روپے، Ex-Servicemen میں۔۔۔

అలాగే ఎక్స్-సర్వీస్ మెన్ గురించి ఆలోచించిన వారు కెసిఆర్ తప్ప ఎవరూ లేరని మనవి చేస్తున్నాను.

صحت کے لئے، تعلیم کے لئے، اربن اور رورل کے لئے، مشن بھگی رتھا کے لئے۔۔۔

మిషన్ భగీరథ గురించి గౌరవ సభ్యులు శ్రీ భాను ప్రసాద రావు, వి.భూపాల్‌రెడ్డి గారు, గంగాధర్ గౌడ్ గారు మాట్లాడుతూ చెప్పారు. వాస్తవంగా కూడా డాక్టర్ల వద్దకు వెళితే వారు నీళ్లు మంచివి త్రాగమని ప్రతీసారీ చెబుతారు. మిషన్ భగీరథ ద్వారా నీళ్లు ఇవ్వకపోతే ఓట్లే అడగనని చెప్పిన ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి గారని మనవి చేస్తున్నాను.

అలాగే మిషన్ కాకతీయ చూసుకుంటే, చాలామంది ప్రతిపక్ష నాయకులు చెరువుల, కుంటల మీద పర్యటించారు. పర్యటించి మత్తడి తీస్తున్నారు, తూము మంచిగా చేస్తున్నారని, కమీషన్స్ తీసుకుంటున్నారని అంటున్నారు. కానీ, ఆ దేవుడు కరుణించి కుంటలు, చెరువులు, ప్రాజెక్టులన్నీ నింపేశాడు. ఏందిరా ఈ కెసిఆర్ ఆలోచన! అని ప్రతిపక్షాల వారు ఆశ్చర్యపడ్డారు. కానీ, కెసిఆర్ చేతిలో మచ్చ ఉండదు. ఆయన చెప్పింది, ఆయన చేసింది జరుగుతుందని

మనవి చేస్తున్నాను. అందుకోసం నాకు ప్రతిపక్షనాయకుల గురించి ఒక కవిత జ్ఞాపకం వస్తుంది.

کس کس کو کیا سمجھاؤں کہ کیا کیا نظر آتا ہے
ہے جس کی نظر جیسی، ویسا ہی نظر آتا ہے۔

ఉర్దూ ఓపెన్ స్కూల్స్ ప్రారంభిస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, మాతృభాష నేర్చుకోవాలని గతంలో ఏదైతే ఉర్దూ అకాడమీలో ఉండెనో ఆ ఉర్దూ ఓపెన్ స్కూల్ ప్రారంభిస్తే చిన్న పిల్లలకి అదే కాలనీల్లో ఇంటర్మీడియట్ వరకు చదువుకొని ఉన్నటువంటి నిరుద్యోగులతో ఆ ఉర్దూ నేర్పిస్తే బాగుంటుందని, దాంతో ఉర్దూ భాష ఇంకా ముందుకుపోతుందని మనవిచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉర్దూ భాష మంచి తీపి భాష అని చెబుతారు.

اردو راج کرتی ہے سب کے مقام کو
میرے بھی ہاتھ اٹھتے ہیں اس کے سلام کو

محکمہ جات پنچایت راج میں شہری ترقیات کو مرکز اور بیرونی ممالک کے جو فنڈس ملتے ہیں، اس کے اصراف میں اقلیتوں کو بھی شراکت دار بنایا جائے۔ گورنمنٹ کا شفاخانہ یعنی یونانی نظامی میں خالی جائیدادوں پر تقررات عمل میں لائے جائیں۔ میں حکومت سے مانگ کرتا ہوں کہ وہ اقلیتی طلباء کے لئے جو اپنی مادری زبان اردو رکھتے ہیں وہ چاہے کسی میڈیم سے تعلیم حاصل کئے ہوں، اردو لازمی subject بنایا جائے۔ اسی طرح اردو کے ساتویں جماعت کامیاب سرکاری ملازمین کو خصوصی increments دیے جائیں۔ آخر میں میں یہ شعر پیش کرنا چاہتا ہوں:

آرزو ہے کہ کوئی بے گھر نہ رہے اس حکومت میں،
سر چھپانے کے لئے سب کو آشیاں ہوگا۔

تم چراغ بن کر رہو تو ہوا بجھا دے گی
ہم غریبوں کی دعا ہے کہ تم آفتاب بن جاؤ

جے ہند، جے تلنگانہ، جے کے سی آر

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు : అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాలుగు సార్లు ఒక దళితుడికి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం కలిగిందంటే చాలా సంతోషం. దానిద్వారా రాష్ట్రానికి, దేశానికి ఒక మంచి సందేశం వెళ్తుందనే మాట చెప్పక తప్పదు. చాలాకాలం పోరాడీ, పోరాడీ మనం రాష్ట్రం సాధించుకోవడం జరిగింది. 2014లో మన రాష్ట్రం ఏర్పడినప్పుడు మన పరిస్థితి ఏమిటనేది ఎవరికీ తెలియదు. ఆర్థిక పరిస్థితి ఏమిటో తెలియదు, కేటాయింపులు ఎలా చేసుకోవాలో తెలియదు, మనం ఎక్కడికి ప్రయాణం చేయాలో సరైన ప్రణాళిక లేనటువంటి పరిస్థితులు మనం గమనించాం.

కానీ, 2014 నుండి ఈరోజు వరకు మనం గమనిస్తూ ఉంటే మంచి ఆలోచనతో, ఒక మంచి ప్రణాళికతో మన రాష్ట్ర ఎకానమీ స్టేబుల్‌గా ముందుకు పోతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకు కారణాలు అందరి కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ అనీ, గౌరవ ముఖ్యమంత్రి గారితో సహా మంత్రులందరిదని చెప్పి అందరినీ అభినందిస్తున్నాను. ఖచ్చితంగా ప్రతి శాఖా మంత్రి వర్యులు వారి, వారి శాఖను ముందుకు తీసుకువెళ్లేందుకు చాలా కృషి చేశారని తెలియజేస్తున్నాను. అదే కాకుండా మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే, transparent and without any corruption. ఏ ప్రభుత్వంలో అయినా ప్రభుత్వ ఎకానమీ అయినా స్ట్రాంగ్‌గా ఉండాలంటే, స్టేబుల్‌గా వెళ్లాలంటే అడ్మినిస్ట్రేషన్ అనేది చాలా ముఖ్యం. దాదాపు గత రెండున్నర, మూడు సంవత్సరాలుగా మనం గమనిస్తే ప్రభుత్వం ఎంత ట్రాన్స్‌పరెంట్‌గా, సిన్సియర్ అడ్మినిస్ట్రేషన్ ఇచ్చిందో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ బడ్జెట్ పేదల బడ్జెట్ అని చెప్పక తప్పదు, వారికి సుమారు యాభై శాతం నిధులు కేటాయించబడినవని తెలియజేస్తున్నాను.

దీంతో అన్ని కులాల వారికి, మతాల వారికి అవకాశాలు కల్పించినట్లుగా మనకు అర్థం అవుతుంది. ముఖ్యంగా ఒకటి రాష్ట్ర అభివృద్ధి అలాగే రాష్ట్రంలో ఉన్న కులాల, మతాల అభివృద్ధి. ఈ రెండు రకాలుగా ఈ బడ్జెట్ కనిపిస్తుంది. రూ.1,49,646కోట్లు పెట్టామంటే అంతా ఆషామాషీ కాదు. మన రాష్ట్ర గ్రోత్ మన జిఎస్‌డిపిపై ఆధారపడి ఉంటుంది. 2014-15లో జిఎస్‌డిపి గ్రోత్ 8.7శాతం, 2015-16లో జిఎస్‌డిపి గ్రోత్ 9.5శాతం, 2016-17లో జిఎస్‌డిపి గ్రోత్ 10.1శాతం ఉంది. నేషనల్ జిఎస్‌డిపి చూసుకుంటే 7.1శాతం ఉంటే మన రాష్ట్రజిఎస్‌డిపి 10.1శాతం ఉంది. దీనిని చూసుకుంటే మన రాష్ట్రం అభివృద్ధిలో ఎంతో ముందుకు పోతుందని చెప్పడంలో సందేహం లేదు.

ఈసారి వర్షాలు కూడా చాలా కురిశాయి. రైతన్నలు కూడా పంటలు బాగా పండించారు. వ్యవసాయంలో చాలా అభివృద్ధి కనిపిస్తుంది, ఐటి సెక్టార్‌లో కూడా చాలా అభివృద్ధి కనిపిస్తుంది. సాగునీటి శాఖలో, విద్యా రంగంలో ఈవిధంగా ఏ రంగంలో చూసినా వాటిలో చాలా మంచి అభివృద్ధి కనిపిస్తుంది. ముఖ్యంగా మన సమాచార శాఖామంత్రివర్యులైన శ్రీ కె.తారక రామారావు గారిని అభినందించాల్సిన అవసరం ఉంది. వారు యువకులు, మంచి తెలివితేటలు ఉన్నటువంటి వ్యక్తి, వారియొక్క ప్రెజెంటేషన్ and his discussions with all the Multi National Companies has helped the State a lot to improve to a greater extent. ఐటి రంగంలో చూసుకుంటే

రూ.75,000కోట్లు మన తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్స్‌పోర్ట్ చేయడం జరిగింది. దీనివల్ల ఐటి రంగం ఎక్స్‌పోర్ట్‌లో దేశంలోనే రెండవ స్థానంలో ఉంది మన రాష్ట్రం. ముప్పది, నలభై సంవత్సరాల నుండి లేనట్టి మార్పు ఈ రెండు సంవత్సరాల్లోనే కనబడుతూ ఉంది అంటే, ఎంత చక్కటి పరిపాలన జరుగుతుందో మనం ఆలోచన చేయవచ్చు.

వెనుకబడిన తరగతుల వారికి బడ్జెట్‌లో దాదాపు రూ.5070కోట్లు కేటాయించడం జరిగింది. అత్యధిక వెనుకబడిన కులాల గురించి ఇంతవరకు ఎవరూ ఆలోచించలేదు. వారిని పిలిపించి వారితో మాట్లాడి వారికి ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నారంటే నిజంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందించాల్సిన అవసరముందని తెలియజేస్తున్నాను.

ఈసారి బడ్జెట్ చూస్తే చాలా భిన్నమైన బడ్జెట్. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి, ప్రణాళిక, ప్రణాళికేతర బడ్జెట్‌గా ఉండేటివి. కానీ, ఈసారి చాలా ప్రత్యేకమైన బడ్జెట్. భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా మన బడ్జెట్‌ని కూడా వారి విధంగానే చేసుకున్నాం. కొత్త రూపు అయినప్పటికీ ఆర్థిక మంత్రి వర్యులు చాలా చక్కగా అన్ని శాఖలకి బడ్జెట్ కేటాయింపులు చేశారు.

3.00 మ.

ఎస్సీ డెవలప్‌మెంట్ కోసం రూ.14,375 కోట్లు ఈరోజు బడ్జెట్‌లో కేటాయించారు. గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ అని ఉండేది. ఇప్పుడున్న మార్పుల వల్ల, ఎస్సీ సబ్ ప్లాన్ మార్చేసి ఎస్సీ డెవలప్‌మెంట్ అని ఒక మార్పు చేశాం. ఈ మార్పు చేయడం కోసం మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఎస్సీకి సంబంధించిన ఒక చట్టాన్ని తీసుకొచ్చి శాసన మండలి సభ్యులందరినీ పిలిపించి, మీటింగ్ పెట్టి..... మీ చట్టాన్ని మీరే తయారు చేసుకోండి, మీ నిధులకు సంబంధించి మీరే ప్లాన్ ఇవ్వండి, మీ నిధులు మీరే ఖర్చు చేయాలనే స్వేచ్ఛను ఇచ్చి, ఒక గొప్ప మనసుతో ఈ రోజు దళిత సోదరులందరికీ అవకాశం కల్పించడం చాలా సంతోషంగా ఉంది.

అదేవిధంగా ఎస్టీ డెవలప్‌మెంట్ కోసం రూ.8,165 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. ఇటువంటి అనేక సంక్షేమ పథకాలున్నాయి. దళిత వ్యవసాయ కూలీలకు ఈరోజు మూడు ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. ఆనాడు కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల హయంలో (1972-2014) ల్యాండ్ పర్చేజ్‌స్కీమ్‌లో దళిత వ్యవసాయ కూలీల కోసం రూ.73.66 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టి, 1,242 ఎకరాల భూమిని మాత్రమే పంచడం జరిగింది. అంటే, నామమాత్రంగానే ఈ స్కీమ్ ఉండేది కానీ పాజిటివ్ రిజల్ట్సు రాలేదు. దీంట్లో వారి చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో, మనకు స్పష్టంగా అర్థమవుతుంది.

ఈరోజు తెలంగాణ రాష్ట్రం వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాలలో ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర రావు గారి ఆదేశాల మేరకు దాదాపు 3,671 దళిత కుటుంబాలకు రూ.406 కోట్లు ఖర్చుపెట్టి 9,664 ఎకరాల భూమిని ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతోంది. నిన్నటి వరకు ఒక భూమిలో కూలీగా పనిచేసే దళిత రైతు, ఇవ్వాళ అదే భూమికి ఒక పట్టదారుగా ఉన్నాడు. దీనివల్ల అతనికి సమాజంలో ఎంత గౌరవం లభించిందో, ఒకసారి మనం ఆలోచన చేయాలి అధ్యక్షా. గత 40, 50 సంవత్సరాలలో ఖర్చు పెట్టింది రూ.73.66 కోట్లు అయితే, తెలంగాణ వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాలలో ఖర్చు పెట్టింది రూ.406 కోట్లు. అంటే, ఎంత మార్పు కనిపించిందో తమరు గమనించాలని కోరుతున్నాను.

ఈరోజు ఈ ప్రభుత్వం చాలా అప్పులు చేస్తుందని వారు మాట్లాడుతున్నారు. ఇవ్వాళ ఒక పేదవాడికి కావల్సింది కడుపునిండా భోజనం, ఒక మంచి ఇల్లు, ఉద్యోగం. ఒక పేదవాడు మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు మా ముత్తాత గుడిసెలో నివసించాడు, మా తాత అదే గుడిసెలో నివసించాడు, నేను కూడా మొన్నటి వరకు అదే గుడిసెలో నివసించే వాడిని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు కాని, మా కుటుంబంలో మాత్రం ఎలాంటి మార్పు కన్పించలేదని తన ఆవేదనను విన్నవించాడు. ఈరోజు టిఆర్‌యస్ ప్రభుత్వం కేవలం రూపాయికి కిలో బియ్యం ఇచ్చి, దానికి సీలింగ్ లేకుండా కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం ఇచ్చి కడుపు నిండా భోజనం పెడుతోంది.

ఈరోజు గుడిసెల్లో ఉన్న వారికోసం డబుల్ బెడ్‌రూమ్ పథకాన్ని తీసుకొచ్చి మంచి ఇళ్లు కట్టిస్తున్నాం. మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో పుట్టిన ప్రతి ఒక్కరు ప్రవేశ పెట్టినటువంటి సంక్షేమ పథకాల వల్ల ఏదో ఒక లాభం పొందుతున్నాడని అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీల కోసం విశ్రాంతి అవసరమని డాక్టర్లు చెబుతూ ఉంటారు. గతంలో కడుపుతో ఉన్న ఆడ కూలీలు ఏడు, ఎనిమిది నెలలు ఎండల్లో, వానల్లో కష్టపడి పని చేస్తుండేవారు. అలాంటి సందర్భాల్లో ఒకోసారి అబార్షన్స్ జరుగుతుండేది. నేను ఎంతో బాధపడేవాడిని. ఈరోజు ఒక గర్భిణీ స్త్రీ ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పుడు రూ.4,000, డిస్చార్జ్ అయిన తరువాత రూ.4,000, పుట్టిన పిల్లలకు ఉచితంగా టీకాలు వేయడం, అప్పుడు రూ.4,000 మొత్తం రూ.12,000లను వారికోసం ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. అంటే, ఒక కుటుంబంలో తండ్రి చేయలేని బాధ్యతలను ఈరోజు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకుంటున్నారంటే ఆషామాషీకాదు అధ్యక్షా. అందుకోసమే మన

రాష్ట్రాన్ని అందరూ ఆదర్శంగా తీసుకుంటున్నారు. చుట్టుప్రక్కల ఉన్న రాష్ట్రాల వారు... ఎకానమి ఏ విధంగా చేస్తున్నారని అడుగుతున్నారంటే, అంతకంటే సంతోషం ఏమి ఉంటుందని, ఈ సభా ముఖంగా తమరికి తెలియజేస్తున్నారు.

అదేవిధంగా, మైనారిటీల కోసం ఈ ప్రభుత్వం రూ.12,490 కోట్లు ఖర్చు పెడుతోంది.

مجھے بے حد خوشی ہے کہ اقلیتی بھائیوں کے لئے کافی تبدیلیاں لے کر آتے جا رہے ہیں۔ میں نے دیکھا کہ اس کے علاوہ چیف منسٹر صاحب نے کل آسمبلی میں اعلان بھی کیا۔ اس کے علاوہ اور تین سو کروڑ اضافہ دیں گے بول کر جو اعلان کیا، جملہ 1500 کروڑ آج اقلیتوں کو آنے والے ہیں۔ بجٹ کے علاوہ کل سی ایم صاحب نے ایک اعلان کیا کہ 200-300 کروڑ اور اس میں اضافہ کریں گے۔ تو بڑی خوشی کی بات ہے کہ اس طریقہ سے کافی محنت کے ساتھ ہر طبقہ کو چاہے وہ برہمن ہو، نائی برہمن ہو، یادو ہو، sheeping ہو، آپ کوئی بھی نام لیجئے، ہر آدمی کو کچھ نہ کچھ فائدہ ہوتا جا رہا ہے۔

ఈరోజు ప్రభుత్వం ఉచిత విద్యను అందించడానికి పుస్తకాలు, స్కూల్ డ్రెస్‌లు, సన్న బియ్యంతో భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తోంది. అలాగే ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థులకు స్కాలర్ షిప్స్, పై చదువుల కోసం బయటి దేశాలకు వెళ్లడానికి అయ్యేటటువంటి ఖర్చులతోపాటు, విదేశాలలో చదువుకొని వచ్చిన తరువాత వారు ఇండస్ట్రీ పెట్టుకోవడం కోసం టియస్-ఐపాస్ విధానం ద్వారా ప్రోత్సాహకాలను కల్పిస్తోంది. అంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ప్రతి కుటుంబంలోని వ్యక్తి పుట్టిన దగ్గర నుండి చనిపోయే వరకు ఏదో ఒక రూపంలో లాభం పొందుతున్నాడు.

ఈరోజు మన రాష్ట్రంలో మహిళలు, ఉద్యోగస్తులు, రైతులు, కార్మికులు, దళితులు, మైనారిటీలు అందరూ సంతోషంగా, సుభిక్షంగా ఉన్నారు. మన రాష్ట్రం ప్రశాంతంగా ఉంది. రాబోయే రోజులలో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతి ఇంటికి త్రాగునీరు అందిస్తామని పదే పదే చెప్పడం జరిగింది. ఈరోజు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ఆరోగ్య రంగం, నీటి పారుదల రంగం, సంక్షేమ రంగం వంటి అన్ని రంగాలలో మన ప్రభుత్వం వేగంగా ముందుకు వెళ్తోంది, కాబట్టి ఇది one of the best budgets.

నేను కూడా రాజకీయ కుటుంబంలో పుట్టాను. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత చాలా ట్రాన్స్‌పరెంట్‌గా, ఒక చిత్తశుద్ధితో, మంచి అడ్మినిస్ట్రేషన్‌తో, వేగంగా ముందుకు వెళ్తోంది. బహుశా, ఏ రాష్ట్రం కూడా ఇంత తొందరగా అభివృద్ధి దిశకు వెళ్లలేదని నేను అనుకుంటున్నాను. ఆ ఘనత మన ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి, గౌరవ మంత్రులకు, అధికారులకు చెందుతుంది. మన దగ్గర ఉన్నటువంటి ఐఏఎస్,ఐపిఎస్ అధికారులందరూ కూడా చాలా చక్కగా వ్యవహరించి, సలహాలిస్తున్నారు. వారందరినీ అభినందించాల్సిన అవసరముంది. ఒక మంచి రాష్ట్రంగా, సుభిక్షంగా మన రాష్ట్రం ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ మంత్రులకు, అధికారులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డా. యం. శ్రీనివాస్ రెడ్డి: 2017-2018 సంవత్సరానికి బడ్జెట్‌పై మాట్లాడే అవకాశమిచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ అన్ని విధాల నష్టపోయింది. ప్రత్యేకంగా మనం నీళ్లు, నిధులు, నియామకాలకోసం ఉద్యమం చేయడం జరిగింది. అందులో ప్రత్యేకమైనది నీరు. నీటి వల్ల వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, విస్తరిస్తుందని అందరికీ తెలుసు. 1946-2004 సంవత్సరాల కాలంలో వ్యవసాయం మన భారతదేశంలో సుమారు 300 శాతం వరకు పెరిగితే, తెలంగాణలో 12.7 శాతం వరకు తగ్గింది. నదుల నీటి పంపకాలు క్యాచ్‌మెంట్ ఏరియాను బట్టి ఉంటుంది. తెలంగాణలో కృష్ణా, గోదావరి కలుపుకొని క్యాచ్‌మెంట్ ఏరియా 65.70 శాతం ఉంటే, నీళ్ల అలాట్‌మెంట్ 30-35 శాతమే ఉంది.

అలాగే చెరువులు, కుంటలు రెడ్డి రాజుల కాలం నుండి ఉన్నాయి. ఆనాడు ప్రతి ఊరిలో కుంట నుండి చిన్న చెరువుకు, చిన్న చెరువు నుండి పెద్ద చెరువుకు ఒక చుక్క నీరు కూడా వృథాగా పోకుండా పొదుపుచేసి వ్యవసాయానికి వాడుకునేది. గతంలో 1956 సంవత్సరం కంటే ముందు 75,000 చెరువులు ఉండేవి. ఇప్పుడు కేవలం 45,000 చెరువులు మాత్రమే ఉన్నాయి. 30,000 చెరువులు ఎటుపోయాయే తెలియడం లేదు కావాలనే ధ్వంసం చేయడం జరిగింది.

అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ జనాభా 42 శాతం ఉంటే, రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు 45 శాతం వచ్చేవి. కానీ, ఎ.పి. ప్రభుత్వం మన తెలంగాణకు మాత్రం 30 శాతం కంటే ఎక్కువ నిధులు ఖర్చు పెట్టక పోయేది. ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా లేదా ప్రత్యేక ప్యాకేజీ కావాలని అంటున్నారు. అంటే, మన నీళ్ళను నిధులను ఎంతదోచుకున్నారనేది అర్థం అవుతున్నది. కొందరు స్పెషల్ ప్యాకేజి సరిపోదు, స్పెషల్ స్టేటస్ కావాలని కోరడం తెలంగాణకు ఈ 60 సంవత్సరాలలో ఎంత అన్యాయం చేసారో చెబుతుంది మన ఆదాయాన్ని, డబ్బులను నీటి రూపంలో ఎ.పి. వాళ్లు దోచుకున్నారని స్పష్టంగా అర్థమవుతోంది.

ప్రత్యేకంగా ఎందుకు చెబుతున్నానంటే, నిన్న శ్రీ పురాణం సతీష్‌కుమార్ గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వాల పుణ్యమా అని తెలంగాణ వెనుకబడి పోయిందని అన్నారు. అందుకు గౌరవ ఎల్‌పి గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు అనే మాట అనకండీ, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం వచ్చి 3 సంవత్సరాలవుతోంది, కాబట్టి గత ప్రభుత్వాలు అంటే తెలంగాణ ప్రభుత్వానికి కూడా వర్తిస్తుందని చెప్పడం జరిగింది.

గత 60 సంవత్సరాల కాలంలో మన తెలంగాణకు నీళ్ల దోపిడి వలన జరిగిన అన్యాయం 60 సంవత్సరాలే కాదు ఇంకో 600 సంవత్సరాల వరకు ఉండవచ్చు, లేదా కలికాలం అయిపోయేంత వరకు ఉండవచ్చు. గతంలో రాజుల కాలంలో అన్యాయం జరిగిందంటే శ్రమ దోపిడి లేదా ప్రజలను భయపెట్టి నగదు, బంగారం దోచుకోవడం ఆ ఒక్క జనరేషన్‌కే నష్టం జరిగేది. అన్యాయం జరిగినప్పుడు, దాని గురించి జ్ఞాపకం చేసుకుంటామండీ. మంచి అయినా, చెడు అయినా ఎందుకు మాట్లాడుకుంటాం? చెడు జరిగితే చెడు చెయ్యొద్దు, మంచి అనే విధంగా చేసుకోవాలి, మంచి జరిగితే దానిని ఎట్లా ఇంప్రూవ్‌మెంట్ చేసుకోవాలి అని అనుకుంటాం తప్ప, వేరే ఉద్దేశం లేదు. నదులపై ప్రాజెక్టులు కట్టి తెలంగాణకు రావలసిన నీటిని దోచుకోవడం కాకుండా, ఇంకో 600 సంవత్సరములు దోచుకుంటారా లేదా కలికాలం అయిపోయేవరకు దోచుకుంటారా తెలియదు.

ఇక్కడ ఉన్నటువంటి ప్రతిపక్ష పార్టీలు ఎప్పుడూ, తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే ఉంటాయి. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పినవి ఒక్కటి కూడా చేయలేదని అంటున్నారు. నేను చెప్పేది ఏమిటంటే, మ్యానిఫెస్టోలో చెప్పినవి మాత్రమే కాకుండా చెప్పనివి కూడా చేసి చూపెట్టడం జరిగింది. అందులో ముఖ్యంగా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, హాస్టల్స్‌కు సన్న బియ్యం అందించడం, మార్కెట్ కమిటీల్లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మహిళలకు రిజర్వేషన్లు, కార్పొరేషన్స్‌లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. అన్నింటికంటే ముఖ్యమైనది భారతదేశంలోనే ఒక రాష్ట్రంలో ఒక మైనారిటీ నాయకుడిని మరియు ఒక దళిత నాయకుడిని ఒకేసారి డెప్యూటీ చీఫ్ మినిస్టర్‌గా (ఉప ముఖ్యమంత్రులు) గా నియమించడం దేశంలోనే మన రాష్ట్రం ప్రప్రథమంగా ఉండవచ్చు. అటువంటి మంచి విషయాలను గుర్తించక, లేనిపోని అభాండాలు వేస్తున్నారు. అది మంచిది కాదు.

ఇక్కడ ఉన్నటువంటి ప్రతిపక్షసభ్యులకు నేను చెప్పేది, తెలంగాణ మ్యానిఫెస్టోను చదవ మనండి. దాంట్లో తప్పులు ఏమైనా ఉంటే, ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వమనండి. అందుకు మేము ఖచ్చితంగా ఓపెన్ మైండ్‌తో వారిచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించి చేస్తామని మర్కొకసారి తెలియజేస్తున్నాను. మ్యానిఫెస్టో చదివి అర్థం చేసుకోవడానికి భాషా పండితులు కావలసిన అవసరం లేదు. అక్షర జ్ఞానముంటే చాలు. మొన్న ఆర్థిక శాఖా మంత్రి గారు నాల్గవ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అందులో ముఖ్యమైనవి రెండు విషయాలు. ఒకటి – పేదల సంక్షేమం, రెండు – రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం. ప్రభుత్వం ఈ రెండు విషయాలకు ప్రాముఖ్యతనిస్తూ, ప్రజలతో శభాష్ అనిపించుకునే విధంగా ముందుకు వెళుతోంది.

గౌరవ ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెడుతున్న బడ్జెట్‌ను మొదటనే ఊహించుకున్న మన కాంగ్రెస్, టి.డి.పి. మిత్రులు, స్పీచ్ మొదలుకాక ముందే...... సిఎం అబద్ధాలకు ఈ బడ్జెట్ పరాకాష్ట, అంకెల గారడీ, అబద్ధాలే ఎక్కువ, అభివృద్ధి తక్కువ అని అనడం జరిగింది. అసలు వారికి వినే ఓపికే లేదు. లేకుంటే బడ్జెట్ ఏమైనా లీకైందా? ఆ అవకాశం లేదు. ఎట్టి పరిస్థితుల్లోను తరువాత వచ్చే బడ్జెట్ వరకు ఈ ప్రభుత్వం ఉండదని టి.డి.పి. సభ్యులు చెప్పడం జరిగింది. బహుశా! ఇంకో సంవత్సరంలో వారి పార్టీ మాయమవుతుందని చెప్పబోయి, ఈ విధంగా చెప్పారని నేను అనుకుంటున్నాను.

మొన్న గౌరవ ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ, ఈ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని, తెలంగాణ వచ్చిన రెండున్నర సంవత్సరాలకే దాదాపు రూ.70,000 కోట్లు అప్పు చేసిందని, గత 60 సంవత్సరాల కాలంలో ఇంత అప్పు చేయలేదని వారు అన్నారు. అందుకు మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు సరైన సమాధానం ఇచ్చారు. దానిని మళ్లీ రిపీట్ చేయవలసిన అవసరం లేదు. బడ్జెట్‌ను ప్రవేశ పెట్టే ముందు అందులో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ప్రిపరేషన్ కొరకు ప్రతిపక్ష పార్టీలోని ఎస్సీ, ఎస్టీ ఎంఎల్‌ఏలను, ఎంపిలను పిలిపించి, వారి సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగింది. ఆ మీటింగ్ అయిపోయిన తరువాత ప్రతిపక్షఎంఎల్‌ఏలు బయటికి వచ్చి ప్రెస్‌తో మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం ప్రతిపక్షనాయకుల నుండి సలహాలు తీసుకోవడం చాలా గొప్ప విషయమని చెప్పడం జరిగింది.

నేను కాంగ్రెస్ సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే, కనీసం మంత్రిగారు చెప్పిన విషయాలు వినలేదా? లేకుంటే మంచి వినొద్దు, మంచి చెప్పొద్దు, మంచి చూడొద్దు అనే ఒక పర్టిక్యులర్ ఫిక్స్‌డ్ ఒపీనియన్‌తో వచ్చారా? ప్రతీసారి మంచిని పక్కన పెట్టి విమర్శించడం చాలా బాధాకరమైన విషయం.

3.20 మ. మేము ప్రతిపక్షాలను కోరేది ఒక్కటేవారిని సరైన సలహాలు, సూచనలు ఇవ్వమనండి, పొరపాట్లు జరిగితే సరిదిద్దుకొని, వాటిని మేము పాజిటివ్‌గా తీసుకుంటాము. రెండున్నర సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని అన్నారు. రెండున్నర సంవత్సరాలలో ఎటువంటి అద్భుతాలు జరగవు, అయినా మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారి నాయకత్వంలో అద్భుతాలు చేసి చూపిస్తున్నాము. గత ప్రభుత్వాలు 60 సంవత్సరాల కాలంలో 6,570 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. కాని తెలంగాణ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాలలో 4,000 మెగావాట్లు, వచ్చే సంవత్సరానికి ఇంకొక 4,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాము. అంటే మూడున్నర సంవత్సరాలలో మొత్తం 8,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాము. వారు 60 సంవత్సరాలలో చేయలేనిది మేము మూడున్నర సంవత్సరాలలో చేస్తామని తెలియజేస్తున్నాను.

గత 60 సంవత్సరాలలో నేషనల్ హైవేస్ 2,530 కిలో మీటర్లు , ఇప్పుడు ఈ మూడు సంవత్సరాలలో 2,776 కిలో మీటర్లు మేర హైవేస్‌ను ఏర్పాటు చేసుకున్నాము. నిన్ననే మన పరిశ్రమల శాఖ మంత్రిగారు పరిశ్రమల గురించి వివరించారు. టిఎస్-ఐపాస్ పథకం ద్వారా 15 రోజులలో అనుమతులను ఇస్తున్నారని తెలియజేశారు. దాదాపు 3,500 పరిశ్రమలు స్థాపనకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. దానిలో దాదాపు 1,000 పరిశ్రమలకు గాను దాదాపు రూ. 58,000కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అదే విధంగా 50,000 మందికి ఉద్యోగాలు లభించాయి.

అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి కోసం ఆడబిడ్డలు 3, 4 కిలోమీటర్లు వెళ్లి 3 లేక 4 గంటల సమయం వెచ్చించి దూర ప్రాంతాల నుండి త్రాగునీరు తెచ్చుకుంటున్న పరిస్థితులను చూసాం. గతంలో గ్రామీణ ప్రాంతాలలో, తండాలలో 15 ఏండ్ల ఆడపిల్లలకు పెండ్లి చేసి పంపించేవారు. వారు అత్తగారింటికివెళ్లి నీళ్లు తెచ్చేవారు. అంటేకేవలం నీళ్లను తీసుకురావడానికి పెండ్లి చేసే దుర్భర పరిస్థితులు ఉండేవి. 80 శాతం వ్యాధులు కలుషిత నీటి ద్వారా వస్తున్నాయని ఈ సమస్యలను పరిష్కరించడానికి మన ముఖ్యమంత్రిగారు మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఇంటింటికి మంచినీరు అందించాలని నిర్ణయించారు. 2019వ సంవత్సరం కల్లా ఇంటింటికి నీరు అందించకపోతే ఎన్నికలలో ఓట్లు అడగనని ఛాలెంజ్ చేసిన, ధైర్యమున్న ముఖ్యమంత్రిగారు శ్రీ కె. చంద్ర శేఖర్ రావుగారని తెలియజేస్తున్నాను.

గత ప్రభుత్వాలు వ్యవసాయ రంగం పట్ల నిర్లక్ష్యం, కులవృత్తుల పట్ల అనాదరణ వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అంతా చిన్నాభిన్నమైనది. పొట్టచేతబట్టుకొని గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలసలు పోతున్నారు. కాలక్రమంలో కొన్ని వృత్తులు మాయమవుతాయి, కొన్ని కొత్త వృత్తులు పుట్టుకొస్తాయని ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్‌రావుగారు అన్నారు. పాత వృత్తులనే పట్టుకొని జీవించాలని లేదు. కొత్త వృత్తులైన ఆటో ఇండస్ట్రీ, బిల్డింగ్ ఇండస్ట్రీ మొదలైన వృత్తులను నేర్చుకొని మన జీవనాన్ని సాగించాలి. సబ్బండ వర్గాల వారి కోసం బడ్జెట్‌లో భారీ నిధులను కేటాయించి, సబ్సిడీ సదుపాయాలను కూడా కల్పించింది. మండలిలోని ఒక గౌరవ సభ్యుడు మీ పిల్లలకు ఉద్యోగాలు, మా పిల్లలు గొర్రెలు, పందులను పెంచుకోవాలా? అనే ప్రశ్న వేసారు. అంటే ఏమన్నట్లు? గొర్రెలు, మేకలు పెంచడం అన్యాయమా, వారు దేనికీ పనికిరారా? ఆయా గ్రామాలకు వెళ్లి చూడండి కోళ్లు, గొర్రెలు, మేకలు పెంచినవారు ఎంత మంది ధనవంతులు కాలేదు? వారిలో చాలా మంది కోటీశ్వరులైనవారు ఉన్నారు. అలా మాట్లాడి ఆ వృత్తిని చేపట్టిన వారినందరినీ కించపరిచారని నేను అంటున్నాను. గొర్రెల, పెంపకం కోసం 4 లక్షల యాదవుల కుటుంబాలకు దాదాపు 84 లక్షల గొర్రె పిల్లలను ఇవ్వడానికి నిర్ణయించారు. ఒక్కొక్క యాదవుడికి 20 గొర్రెలు, ఒక పొటేలును 75 శాతం సబ్సిడీతో ఇవ్వాలని నిర్ణయించారు. అదేవిధంగా గొర్రెలకు కావలసిన వైద్యం, మందులు గొర్రెల మంద దగ్గరకే వెళ్లి వాటిని చెకప్ చేసి మందులను ఇచ్చేటట్లుగా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించడం జరిగింది.

మటన్ తినడం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే తను తినే ఆహారంలో 30 శాతం జంతుసంబంధిత ప్రోటీన్‌లు తీసుకోవాలి. వెజిటేరియన్స్ 2, 3 కూరలు తింటేనే బ్యాలెన్స్‌డ్ డైట్ అవుతుంది, నాన్ వెజిటేరియన్స్‌కు ఒక్క నాన్‌వెజ్ కూర తీసుకుంటే బ్యాలెన్స్‌డ్ డైట్ అవుతుంది. మటన్ చాలా రుచికరంగా ఉంటుంది. ఒకరోజు మేమంతా ఒక వ్యక్తి 40-50 సంవత్సరాలుగా వెజిటేరియన్ మాత్రమే తినడం అలవాటు. అతనికి నాన్-వెజ్ కలిపి స్నేహితులు తినిపించారు రెండు రోజుల తరువాత, నువ్వు మొన్న ఏమి తిన్నావో చెప్పగలవా అని అడగడం జరిగింది. దానికి అతడు ఏమి తిన్నానో తెలియదు కాని చాలా రుచిగా ఉంది అని చెప్పడం జరిగింది. మొన్న నీవు తిన్నది నాన్-వెజిటేరియన్ అంటే ఏడవడం మొదలు పెట్టాడు...... ఎందుకు ఏడుస్తున్నావంటే ఇంత రుచికరంగా ఉంటుంది అంటే నేను చిన్నప్పటి నుంచి దీనినే తినేవాడిని కదా ! అన్నాడు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన

దేశాలలో ఎక్కువగా మటన్ తిని ఆరోగ్యంగా, బలంగా ఉంటారు. గొర్రెలను చెలకల్లో, పొలాలలో అవి వేసే పెంట వలన పంటలు బాగా పండటమే కాక ఆర్గానిక్ ప్రత్యుత్పత్తిలో చాలా ఉపయోగపడుతాయి.

అదే విధంగా గవర్నమెంటు ఉద్యోగాలు ఎంతమందికి వస్తాయి? 3 శాతం మందికి వస్తాయి.. ఉద్యోగం రావాలంటే అనేక రంగాలలో స్కిల్స్ ఉండాలి. ఏమి లేకుండా వారిని ఉద్యోగంలో కూర్చోబెడతామా? గవర్నమెంటు రంగంలోనే కాకుండా ప్రయివేటు రంగంలో కూడా ఉద్యోగావకాశాలు బాగా పెరిగాయి. గ్రామీణ అభివృద్ధి జరగడానికి మన ఆర్థికమంత్రిగారు చాలా గొప్పగా ఆలోచించి వారికి నిధులను కేటాయించడం చాలా సంతోషకరమైన విషయం. వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, రూ.200 కోట్లను కేటాయించారు. నాయి బ్రాహ్మణులకు ఆధునిక క్షౌర శాలలు లేకపోతే చర్మ సంబంధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అవి ఒకసారి వస్తే తగ్గనే తగ్గవు కాబట్టి, ఆధునిక క్షౌర శాలలను పెట్టడం కోసం, రజకులకు దోభీ గాట్లు, వాషింగ్ మెషిన్లు, డ్రైయర్స్, ఐరన్ బాక్సుల కోసం దాదాపు రూ. 450 కోట్లను కేటాయించారు. చేపల పెంపకం కోసం హ్యాచరీస్ స్థాపించి చేప పిల్లల విత్తనాలను పంపిణి చేయడం, ట్రాన్స్‌పోర్టు, కోల్డ్ స్టోరేజ్‌లు, ప్రాసెసింగ్ ప్లాంట్లు పెట్టి చేపల అభివృద్ధి కోసం బడ్జెట్‌లో నిధులను కేటాయించారు.

చేనేత కార్మికులకు కావలసిన నూలు, రసాయనాలు ప్రభుత్వ సబ్సిడీతో సరఫరా చేయడం జరుగుతుంది. తయారు చేసిన వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది. అదేవిధంగా మార్కెటింగ్ సౌకర్యం కూడా కలగజేస్తోంది. వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కును సిరిసిల్లలో అపారెల్ పార్కును ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇంత మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ గారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, బడ్జెట్‌పై మాట్లాడే అవకాశం కలిగించినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. తెలంగాణ ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే అన్ని రాష్ట్రాలకు సమానంగా, తల ఎత్తుకొనేలా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ రాష్ట్రంలో వెనుకబడిన, అట్టడుగున వర్గాల వారు, బీదవారు 80 శాతం మంది ఉన్నారు. కేవలం 20 శాతం మంది మాత్రమే అభివృద్ధి చెందిన వారున్నారని మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావుగారు అన్నారు. వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ఏ ఏ కార్యక్రమాలు చేస్తే వారు ఉన్నత స్థితికి వస్తారని గ్రామ గ్రామాలు పర్యటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. దాని ప్రకారం నీరు, పరిశ్రమలు ఉంటే ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఆలోచించి ఆ ప్రకారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది.

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలోకి రావాలంటే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలి. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే నీరు ఉండాలి, నీరు అందించాలంటే ప్రాజెక్టులు కావాలి. తెలంగాణలో డ్యాములు లేవు. కేవలం కృష్ణా, గోదావరి నదులున్నాయి. మనకు కావలసినంత నీరు వచ్చే పరిస్థితి లేదు. వర్షాల ద్వారా వచ్చిన నీరు సముద్రాలలో కలిసిపోతుంది. దానిని మళ్లించుకొని ఈనాడు కోటి ఎకరాలకు నీరందించడానికి ప్రాజెక్టులను రూపకల్పన చేసి అనుకున్న సమయం కంటే ముందే గానే ప్రాజెక్టులను పూర్తి చేస్తూ పంట పొలాలకు నీరందిస్తున్నారు. రాబోయే కాలంలో వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉండే విధంగా చర్యలను చేపట్టారు. అదే విధంగా విద్యుత్ విషయంలో కూడా ముఖ్యమంత్రిగారు మంచి నిర్ణయాలు తీసుకున్నారు.

గత ప్రభుత్వాల కాలంలో కరెంటు లేక ప్రజలు ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్గర ధర్నా చేసేవారు. మోటర్లు కాలిపోయేవి. అసలు కరెంటు ఎప్పుడు వస్తుందో, రాదో తెలియని పరిస్థితులు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యుత్ విషయంలో ప్రత్యేకంగా ప్రణాళికల ద్వారా విద్యుత్‌ను తీసుకొచ్చి పంటలు పండే స్థితికి తీసుకొచ్చారు. వ్యవసాయ రంగం ఎక్కువగా పంపుసెట్ల మీద ఆధారపడి ఉంది కాబట్టి వారికి మోటర్లు కాలిపోకుండా మంచి కరెంటును ఇవ్వడానికి అన్ని రకాల చర్యలను చేపట్టింది. అదే విధంగా విద్యా రంగంపై కూడా దృష్టి పెట్టి బడుగు, బలహీన వర్గాల వారికి రెసిడెన్షియల్ పాఠశాలలను, ఫీజు రీ—యింబర్స్‌మెంట్ సౌకర్యాలను, కాంపిటేటివ్ పరీక్షల కోసం బీసీ స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వాల కాలంలో హాస్టల్ విద్యార్థులకు పెట్టే అన్నంలో రాళ్లు, మట్టి, పురుగులు వచ్చేవి. కానీ మన టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యార్థులకు సన్న బియ్యాన్ని, స్కూల్ డ్రస్సులను, చికెన్, ఎగ్, పాలు వంటి అనేక రకాల మంచి పౌష్టికాహారాన్ని అందిస్తోంది. నేను కూడా మా పిల్లలకు అంత మంచి ఫుడ్‌ను ఇవ్వడం లేదు. పెద్దన్నగా మన ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్‌రావుగారు విద్యార్థుల మంచి, చెడులను గ్రహించి వారికి కావలసిన మంచి ఆహారాన్ని అందించి తద్వారా ఆరోగ్యాన్ని కూడా కాపాడుతున్నారు. మొన్న జిల్లా మీటింగ్ జరిగినప్పుడు ఆరోగ్య విషయానికి సంబంధించి ప్రస్తావన వచ్చినప్పుడు సంబంధిత అధికారి వివిధ రోగాలకు ఎంత ఖర్చు పెట్టింది మొదలగు లెక్కలను చెప్పారు. అప్పుడు ముఖ్యమంత్రిగారు తెలంగాణ రాష్ట్రంలో రోగాల పేరు వినపడకూడదు, సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని వాటి కోసం సలహాలు ఇవ్వాలని తెలిపారు. రోగాలు

వచ్చిన తరువాత కాదు, రాకుండా ఏ విధంగా జీవించాలో ప్రజలకు తెలియజేయాలని కోరారు. కలుషిత నీటి ద్వారా ప్రజలు ఎక్కువగా రోగాల భారీన పడుతున్నారని మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా మంచి నీరు అందించడానికి చర్యలను చేపట్టింది. చదువు ద్వారా విద్యార్థులు డాక్టర్స్, ఇంజనీర్స్ అయ్యి మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకునెళతారు. అంతేకాకుండా వారు విదేశాలలో చదువుకోవడానికి కావలసిన రుణాన్ని అందించడానికి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి.

3.40 మ. మనిషి ఆరోగ్యం తాగునీటితో ముడిపడి ఉంటుంది. తాగే నీరు బాగుంటే మనిషి ఆరోగ్యంగా ఉంటాడు. మనిషికి వచ్చే సగం జబ్బులు నీటినుంచే వస్తాయి. మన ముఖ్యమంత్రిగారు తాగునీరు, విద్య, వైద్య రంగాలలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్.1గా తయారుచేయడానికి ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు పోతున్నారు. అలాగే ఆహారం కూడా మనిషికి అవసరం. మంచి ఆహారం ఉంటే బలంగా ఉంటారు. నేనూ కొంతకాలం హాస్టల్లో ఉండి, చదువుకున్నవాడినే. ఆ రోజుల్లో పిల్లలు ఎదురుచూస్తుండేవారు తల్లిదండ్రులు ఎప్పుడు వచ్చి, తమను ఇళ్లకు తీసుకుపోతారా అని. కాని ఈ రోజు అలా లేదు పరిస్థితి. పిల్లలకు హాస్టల్ అంటే స్వంత ఇంట్లో ఉన్న భావన కలిగేవిధంగా, మంచి బలవర్ధకమైన ఆహారం, సన్నబియ్యంతో అన్నం పెట్టించే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టడం సంతోషకరం అని తెలియజేసుకుంటున్నాను.

ఎస్సీల విషయానికి వస్తే కనుక గతంలో వారిని కేవలం ఓటు బ్యాంకులాగా ఉపయోగించుకోవడం జరిగింది. మైనారిటీల విషయంలో కూడా ఇదే విధంగా జరిగింది. ఇక్కడున్న మనమంతా గ్రామాల నుండి వచ్చిన వాళ్ళమే. గతంలో ఎస్సీలకు ఎటువంటి భూములు కేటాయించేవారు? ఎందుకు పనికిరాని, రాళ్లు, రప్పలతో నిండి, నీటిసౌకర్యం లేక, వ్యవసాయానికి అనువుకాని భూములు ఇచ్చేవారు. గడ్డికూడా మొలవని చోట ఎస్సీలకు భూమిని కేటాయించేవారు. కాని మన ముఖ్యమంత్రిగారి సంకల్పం వేరు. ఎస్సీలకు ఇచ్చే భూమిలో పంటలు పండించుకునే విధంగా ఉండాలి. మూడుపూటలు కాదు, నాలుగు పూటలా వారు కడుపునిండా అన్నం తినగలిగే స్థితిలో ఉండాలి. వాళ్లు సంతోషంగా ఉండాలని చెప్పి, ఆరు, ఏడు లక్షల రూపాయల ఖర్చుతో వారికి నాణ్యమైన మూడు ఎకరాల భూమిని ఇవ్వడమే కాదు, దానిని సాగు చేసుకోవడానికి వీలుగా నీటి వసతి, తదితర సౌకర్యాలను కూడా కల్పించే ముఖ్యమంత్రిని మనం గతంలో చూశామా? మనం ఒకసారి ఆ మూడు ఎకరాల భూమిని పొందిన వాళ్ల ఇళ్లకు వెళ్లినట్లయితే, మనం వారి సంతోషాన్ని కళ్లారా చూడవచ్చు. మనకు మంచి భోజనం పెట్టి, మేము సంతోషంగా ఉన్నామని చెబుతారు.

అదే విధంగా కళ్యాణలక్ష్మి పథకం. మన ఏల్ఓపిగారికి తెలుసు. ఆడపిల్లలు పెళ్లిళ్లు కాక, జోగినిలుగా ఉండిపోయారు. ఆడపిల్లంటే గుండెలమీద కుంపటి అని వారి తల్లిదండ్రులు భావించే బీద కుటుంబాలకు ఎంతో వెసులుబాటు కల్పిస్తూ, మొదట రూ.51,000/- ఆర్థిక సహాయం నుండి నేడు ఆ మొత్తాన్ని రూ.75,116కి పెంచడం జరిగింది. మా పెద్దన్న, మా ఇంటికి పెద్దదిక్కు అని వారు మన ముఖ్యమంత్రిగారి గురించి గొప్పగా చెప్పుకోవడం నేను స్వయంగా చూశాను. అదే రీతిగా దళితులకు రుణాలు. ఈ రోజు వారికి 80శాతం రుణాలు ఎలాంటి కష్టము, ఇబ్బంది లేకుండా బ్యాంకులు మంజూరు చేస్తున్నాయంటే, అందుకు కారణం ఈ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి మరియు అంకితభావం అని తెలియజేసుకుంటున్నాను. మనం ఇక్కడ ఉన్న వాస్తవాలను మాట్లాడుకోవలసి ఉంది. గతంలో ఎస్సీ కార్పొరేషన్‌కి లోన్ కొరకు దరఖాస్తు పెట్టుకుంటే, బ్యాంకుల చుట్టూ తిరగవలసి వచ్చేది. లోన్లు దొరకడం చాలా కష్టంగా ఉండేది. డబ్బు ఉన్న వ్యక్తి మాకు ష్యూరిటీ ఇస్తేనే లోన్ ఇస్తామని బ్యాంకులు కండిషన్లు పెట్టేవి. అటువంటి పరిస్థితిలో మార్పు తీసుకువచ్చారు మన ముఖ్యమంత్రిగారు. 80 శాతం సబ్సిడీతో బ్యాంకు రుణాలు ఇవ్వడం కోసం బ్యాంకులే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులని వెదుక్కుంటూ వెళుతున్నాయంటే, ఆ ఘనత మన కెసిఆర్‌గారికే దక్కుతుందని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

అదే విధంగా మైనారిటీల సంక్షేమం కొరకు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. వారిలో చాలామంది అరటిపండ్లు అమ్ముకుంటూ, సైకిల్‌కి పంక్చర్లు వేసే వాళ్ళు, చిన్నచిన్న రిపేర్లు చేసుకుని బ్రతికేవాళ్లు ఉన్నారు. అదే విధంగా సిక్కులు, క్రిస్టియన్ల విషయంలో కూడా ముఖ్యమంత్రిగారు పెద్దమనసుతో ఆలోచించి, బడ్జెట్ కేటాయించడం జరిగింది. గతంలో ఈ వర్గాలవారిని ఎవరన్నా పట్టించుకున్నారా అని అడుగుతున్నాను. ఆ వర్గాల వారందరికీ ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేయడం జరిగిందని మనవి చేసుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు తలపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు చూసి, మన గౌరవ ఎల్ఓపిగారు కూడా ముఖ్యమంత్రిగారిని ఈ సభలో అభినందించడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. ఎస్సీ, ఎస్టీ, మైనారిటి పిల్లలు విదేశీ విద్యను అభ్యసించడం కొరకు రూ.20 లక్షల చొప్పున ఖర్చుపెట్టడం జరుగుతున్నది. చదువు పూర్తయిన తరువాత వారికి ఉద్యోగాలు రావడం కొరకు, వారికి అవసరమైన శిక్షణ కొరకు

స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఒకటే స్టడీ సర్కిల్ ఉండేది. ఎవరికీ అడ్మిషన్ దొరికేది కాదు. అందరికీ ఉద్యోగాలు రావాలనే సంకల్పంతో 10 స్టడీ సర్కిల్స్‌ను ఏర్పాటు చేసే ప్రయత్నం కూడా ఈ ప్రభుత్వం మొదలుపెట్టింది.

ఈ రాష్ట్రంలో మైనారిటీలను, ఎస్సీలను, ఎస్టీలను, బిసిలను అందరినీ దృష్టిలో పెట్టుకుని, సంక్షేమ కార్యక్రమాలను మన ప్రభుత్వం చేపట్టడం జరిగింది. గతంలో మంగలివాళ్లను ఎవరైనా పట్టించుకున్నారా అధ్యక్షా? పేదరికంలో ఉన్న బ్రాహ్మణుల గురించి పట్టించుకున్నారా? వాస్తవాలను మాట్లాడుకుంటున్నప్పుడు ఈ విషయాలన్నీ చెప్పవలసి వస్తుంది. ఓసి కమ్యూనిటీ అయినప్పటికీ బ్రాహ్మణుల పరిస్థితి చాలా కష్టంగా ఉంది. తినడానికి కూడా చాలా ఇబ్బందిపడుతుంటారు. వారు వ్యవసాయం చేయలేరు. పంటలు పండించలేరు. ఇతర పనులేవీ చేయలేరు. గుడిలో వచ్చే చిల్లర నాణేల మీదనే వారు బ్రతుకుతుంటారు. వారికొరకు రూ.100 కోట్లను బడ్జెట్‌లో కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారిని నేను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను.

అలాగే యాదవులు, మత్స్యకార్మికులు, కుమ్మరులు, కుమ్మరులు ఇలా అన్ని కులాల వారిని, వారు కులవృత్తులు చేసుకునే విధంగా ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలవలన వారంతా చాలా సంతోషంగా ఉన్నారని మనవి చేసుకుంటున్నాను. ఇది చాలా మంచి బడ్జెటని, ప్రతి కుటుంబంలో సంతోషం నింపే బడ్జెటని తెలియజేసుకుంటున్నాను. ఆర్థికమంత్రి వెనుకబడిన వర్గాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ బడ్జెటును రూపొందించినందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేయడం వల్లనే దేశంలోనే నెం.1 అని గుర్తింపు వచ్చింది. ఇది డబ్బులు ఇస్తే వచ్చే సర్టిఫికెట్ కాదు. లేకపోతే ఏదో పైరవీ చేస్తే వచ్చే సర్టిఫికెట్ కాదు. మంచి చేస్తే మంచి అనాలి. ఒకవేళ ఏదైనా లోపం ఉంటే, సలహాలు, సూచనలు చేయాలి. లేనిపోని మాటలు మాట్లాడకూడదు. మన ముఖ్యమంత్రిగారు ప్రజల కొరకు అనేక మంచి పనులు చేస్తున్నారు. ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నారు. అన్ని జాతులవారిని కలుపుకుపోతున్నారు. మన రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలకు చెందిన బీడీ కార్మికులు పనిచేస్తున్నారు. మీ ముఖ్యమంత్రిగారు చాలా బాగా పనిచేస్తున్నారు, మీ రాష్ట్రంలో పరిస్థితులు చాలా బాగున్నాయి అని వారు చెబుతుంటే నాకు చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ గర్వపడేలా, తలెత్తుకుని తిరిగేలా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నందుకు ముఖ్యమంత్రిగారిని, వారి మంత్రివర్గాన్ని మరొక్కసారి అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, బడ్జెట్‌పై జరుగుతున్న చర్చలో మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మొదటగా మీకు నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. బడుగు,బలహీనవర్గాల నేత శ్రీ ఈటల రాజేందర్‌గారు అసెంబ్లీలోను, మన శాసన మండలిలో శ్రీ కడియం శ్రీహరిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటు నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాను. ప్రధానంగా ఈ బడ్జెటు జనరంజకమైన బడ్జెటు. ప్రధానంగా వెనుకబడిన కులాలవారి సంక్షేమం కొరకు రూపొందించబడిన బడ్జెటు. ఎక్కడ చూసినా కూడా దీనిగురించి చర్చ జరుగుతున్నది. మీడియాలో, దినపత్రికలలో ఎక్కడైనా కానివ్వండి ఇది బ్రహ్మాండమైన బడ్జెట్‌గా ప్రజలు పేర్కొంటున్నారు. ఎవరూ విమర్శించిన దాఖలాలు కనిపించడం లేదు. న్యూట్రల్‌గా ఉండేవాళ్లు కూడా ఈ బడ్జెట్‌ని చాలా ప్రశంసించారు. ప్రతిపక్షపార్టీలు మాత్రం విమర్శిస్తున్నాయి. శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ, బి.సి.లకు ఏమిచ్చారు, కేవలం ఐదువేల కోట్లే ఇచ్చారన్నారు. అప్పుడు మేము లేచి, మాట్లాడాము. కాని మా వాయిస్ రికార్డులోకి పోలేదు. ఈ బడ్జెట్‌లో రూ.13,000 కోట్లు అత్యధికంగా కేటాయించినందుకు ముఖ్యమంత్రిగారికి మరియు ఆర్థిక మంత్రిగారికి నేను హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. గతంలో ఎప్పుడూ కూడా బిసిలను పట్టించుకున్న పాపాన పోలేదు. వారిని ఓటు బ్యాంకుగానే చూశారు తప్ప, వారి సంక్షేమానికి చర్యలు తీసుకోలేదు. మొదటి బడ్జెటును ప్రవేశపెట్టినప్పుడు నేను ఇదే సభలో మాట్లాడాను. అప్పుడు ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు. బిసిల కొరకు నిధులు పెంచవలసిన అవసరం ఉందని ఆరోజు నేను చెప్పాను. సంచార జాతుల వారి గురించి మేము కలిసినప్పుడల్లా చెబుతుండేవాళ్లం. అందుకు అనుగుణంగా ఈ బడ్జెట్ రూపొందించడానికి మూడు నెలల ముందు నుంచి వివిధ వర్గాలవారితో చర్చలు జరపడం జరిగింది. అత్యంత వెనుకబడిన కులాల ప్రతినిధులతో సమావేశం జరిపారు. ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రిగారు కూడా వారితో సమావేశమై, సామూహిక భోజనం చేసి వారి కష్టాలను అడిగి, అవసరాలను తెలుసుకుని ఈ బడ్జెటును జనరంజకంగా రూపొందించడం జరిగిందని మనవి చేసుకుంటున్నాను. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగుచేయాలి, బిసిలను ఆర్థికంగా పరిపుష్టి చేయాలి, ఇదే ముఖ్యమంత్రిగారి తపన. ఈ లక్ష్యంతోనే వారు బడ్జెటును తయారు చేయడం జరిగింది. గతంలో ఎస్సీ, ఎస్టీలకు ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకున్నప్పటికీ, బిసిలలో మాకు అనుకున్నంత సాయం అందడం లేదు అనే భావన ఉన్నప్పుడు, ఈసారి వారికి

అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి, ఇంత చక్కటి బడ్జెటు తయారుచేయడం జరిగింది.

కొందరు గౌరవ సభ్యులు మాట్లాడుతూ చేపలు పట్టేవాళ్లు ఇంకా చేపలు పట్టాలా, గొర్రెలు పెంచేవాళ్లు ఇంకా గొర్రెలు పెంచుతూ బతకాలా అని అడిగారు. ప్రభుత్వ ఉద్దేశ్యం కులవృత్తులను పునరుజ్జీవింప చేయాలని. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగుచేయడం వలన, మన అదృష్టం కొద్ది చేసిన పనికి మంచి ఫలితం వచ్చింది. వర్షాలు పడి, చెరువులు నిండాయి. ప్రభుత్వం రూ.40 కోట్లు వెచ్చించి, చెరువులలో చేప పిల్లలను వేయడం జరిగింది. ఆ చేప పిల్లలు ఈ రోజు రెండు, రెండున్నర కేజీలకు పెరిగాయి. వాటిని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రిగారికి తీసుకొచ్చి, చూపించారు. పేదరికంలో ఉన్న మత్స్యకారుల కళ్లలో ఈ రోజు ఆనందం తొంగిచూస్తున్నది. ఈ రోజు ఒక కొరమీను ధర రూ.500 ఉంది. దళారులు లాభపడకుండా, నేరుగా మత్స్యకారులకే ఆ ప్రయోజనం దక్కేవిధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. గొర్రె కాపరుల తెలివి ఏ ఐఎఎస్, ఐపిఎస్‌లకు కూడా ఉండదు. అనేక గొర్రెల సమూహంలో ఏ గొర్రె ఎవరిదో చెప్పగలిగేది గొర్రెల కాపరి మాత్రమే. ఎంత చదువుకున్నవాడు కూడా చెప్పలేడు. అటువంటి human resource, అటువంటి విజ్ఞానం వారిలో ఉంది. ఆ విజ్ఞానాన్ని మరింత పెంచుకోవడం కొరకు ఈ రోజు వారికి 75 శాతం సబ్సిడీ ఇచ్చి, 20 గొర్రెలు, 1 పొట్టేలు ఇచ్చి, మొత్తం నాలుగు లక్షల కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని మనవి చేసుకుంటున్నాను.

**4.00 సా.** ఆ రకంగా బిసిల సంక్షేమం కోసం రూ.5070కోట్లు కేటాయించారు. యంబిసిల కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ఎవ్వరూ కూడా వాళ్ల గురించి ఆలోచించలేదు. కానీ ఈ ప్రభుత్వం వారికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తున్నారు. ఏవిధంగానైతే ఎస్సీ, ఎస్టీ నిధులు ఖర్చు కాకపోతే వాటిని క్యారీ ఫార్‌వర్డ్ చేస్తున్నారో, ఎంబిసి లకు కూడా అదే విధంగా చేస్తామని చెప్పడం జరిగింది. కులవృత్తుల వారు సంతోషం పట్టలేక గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక శాఖామంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేయడానికి మొన్న పెద్ద ఎత్తున తండోప తండాలుగా ప్రగతి భవన్‌కి తరలి రావడం జరిగింది. ఎందుకు వచ్చారంటే, మత్స్యకారులకు రూ.1000కోట్లు, గొర్రెల కాపరులకు రూ.4వేల కోట్లు కేటాయించిందుకు. చేనేత కార్మికుల పరిస్థితి దారుణంగా ఉంది. గతంలో వాళ్లను ఎవ్వరూ పట్టించుకోలేదు. ప్రభుత్వ ఆఫీసులకు, స్కూలు పిల్లల యూనిఫార్మ్‌లకు ఈ చేనేత వస్త్రాలనే కొనుగోలు చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయించి ఆవిధంగా చేనేత కార్మికులను ప్రోత్సహిస్తోంది.

కుల వృత్తులు నాశనమవడంతో ఆనాడు గ్రామాల నుంచి పట్టణాలకు వలస వచ్చారు. నేడు రూ.1200కోట్లతో వరంగల్‌లో మెగా టెక్స్‌టైల్‌పార్కును ఏర్పాటు చేయడం జరుగుతోంది. బివాండీ, సూరత్ నుంచి చేనేత కార్మికులు నేడు వరంగల్‌కి వెనక్కి వస్తున్నారు. మన వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కు వచ్చింది, మా బతుకులు బాగు పడతాయని వెనక్కి వస్తున్నారు. వాళ్లు ఇంతకు ముందు వేరే ప్రాంతాలకు వెళ్లి కొంత ఆర్థికంగా బలపడ్డారు. ఇప్పుడు వాళ్లు ఆలోచన చేస్తున్నారు, వాళ్ల సహచరులకు, కుల వృత్తుల వాళ్లకి చెబుతున్నారు. అయ్యా, ఇది చాలా బాగా ఉంది, మనం ఎక్కడికో పోయి పని చేయడమెందుకు, ఇక్కడికే వస్తాం, మా సలహాలు, సూచనలు ఇస్తాం, ఈ రంగంలో మా అనుభవాలు మీకు చెబుతామంటున్నారు. పెద్ద ఎత్తున ఈరోజు ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం చర్యలు చేపట్టింది.

నాయిబ్రాహ్మణుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సెలూన్లు గ్రామాలలో లేవు కాబట్టి కటింగ్ కోసం గ్రామంలో ఉండే వ్యక్తి మండల కేంద్రానికి వెళుతున్నాడు, మండలంలో ఉన్న వ్యక్తి నియోజకవర్గ కేంద్రానికి వెళుతున్నాడు, నియోజకవర్గంలో ఉన్న వ్యక్తి జిల్లా కేంద్రానికి వెళుతున్నాడు, జిల్లా కేంద్రంలో ఉన్న వ్యక్తి రాష్ట్ర రాజధానికి వెళుతున్నాడు. ఆవిధంగా జరగకుండా, అన్ని సదుపాయాలతో కూడిన మోడ్రన్ సెలూన్లను సబ్సిడీతో ఈరోజు గ్రామాలలోనే ఏర్పాటు చేయడం జరుగుతోంది. రజకులకు డ్రైయర్స్ ఏర్పాటు చేసి వారి బతుకులు బాగు పడే విధంగా ముఖ్యమంత్రి గారు ఆలోచిస్తున్నారు. ఈ పేద వారి గురించి గత ప్రభుత్వాలు ఎప్పుడైనా ఆలోచించాయా అని అడుగుతున్నాను. ఎంతసేపూ మాటలు చెప్పడమే తప్ప వాళ్ల సంక్షేమం, అభివృద్ధి గురించి ఆలోచించిన పాపాన పోలేదు. కానీ ఈరోజు మన ముఖ్యమంత్రి గారికి ఒక కన్‌సర్న్ ఉంది. ఈ తెలంగాణాలో బడుగు బలహీన వర్గాల వాళ్లు 80శాతం ఉన్నారని గతంలో చెప్పేవారు. కానీ సమగ్ర కుటుంబ సర్వే తర్వాత లెక్కలు తీస్తే 90శాతం బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలున్నారని తేల్చి చెప్పడం జరిగింది. ఈ వర్గాల వారిని ఆదుకోవడానికి పెద్ద ఎత్తున బడ్జెటు కేటాయించడం జరిగింది. ఆ రకంగా అన్ని వర్గాల వారిని కాపాడుతూ, ఒకవైపు అభివృద్ధి, మరొక వైపు సంక్షేమ కార్యక్రమాలతో ముందుకెళుతోంది ఈ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, కొందరు ఈ పరిస్థితిని ఇష్టపడడం లేదు. అదేమిటి, అంతా మీరు చేస్తే ఇక మేము ఎవరిని వెంట వేసుకొని తిరగాలి, ఎవరికి అన్యాయం జరిగిందని చెప్పాలంటూ ఈరోజు ప్రతిపక్షాలు గందరగోళానికి గురవుతున్నాయి కాబట్టే అర్థ రహితమైన విమర్శలు చేస్తున్నారు. పొంగులేటి సుధాకర్ రెడ్డి గారిని అడుగుతున్నాను, మీ హయామములో బిసి లకు ఏమి చేశారు, ఎంత బడ్జెట్ కేటాయించారు? ఇంత పెద్ద ఎత్తున్న ఈ ప్రభుత్వం చేస్తున్నా విమర్శిస్తున్నారు. ఆవిధంగా విమర్శించవద్దని కోరుతున్నాను.

అధ్యక్షా, కొందరు సభ్యులు కుల వృత్తులను అవహేళన చేసి మాట్లాడుతున్నారు. వాళ్లకి చేతులెత్తి నమస్కారం చేసి కోరుతున్నాను. మా వృత్తి అటువంటిది, ఎప్పుడో ఆ పేరు పెట్టారు, వీళ్లు వెనుకబడిన తరగతులు అనగానే ఎక్కడో వెనక్కి నెట్టేసిన పరిస్థితి ఉండేది. కానీ ఈరోజు ఆ వెనకబాటుతనం నుంచి ముందుకి రావాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు చర్యలు చేపడుతున్నారు. ఆర్థిక శాఖామంత్రి ఈటల రాజేందర్ గారు కూడా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే కాబట్టి, ఆ వర్గాల వాళ్లంతా ముందు వరుసలోకి రావాలనే ఆకాంక్షతో చర్యలు చేపడుతున్నారు. గతంలో బిసిలకు కేవలం 19 రెసిడెన్షియల్ స్కూల్స్ మాత్రమే ఉండేవి. కానీ ఈరోజు నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 119 బిసి రెసిడెన్షియల్ స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. వాళ్లు విజ్ఞానం పెంపొందించుకుంటే, వాళ్ల ఆర్థిక పరిస్థితి బాగుపడినపుడు, వాళ్ల కుటుంబంలో ఒకరు పని చేస్తుంటే మరొకరు చదువుకునే ఆస్కారం ఏర్పడుతుంది. బిసి వర్గానికి చెందిన వాళ్లంతా చదువుకోవాలని ఈనాడు ఈ స్కూల్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్క ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకే కాదు గర్ల్స్‌కి కూడా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశారు. ఆ రకంగా ప్రభుత్వం పని చేస్తూ ముందుకు పోతోందని మనవి చేస్తున్నాను.

అభివృద్ధి విషయానికి వచ్చినపుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు సిద్ధిపేట ఎమ్మెల్యేగా ఉన్న టైములో ఆ నియోజవర్గానికి స్వచ్ఛమైన మంచినీటిని తీసుకురావడం జరిగింది. ఈరోజు వారు సియం అయ్యారు, తెలంగాణ మొత్తానికి సియం కాబట్టి మిషన్ భగీరథ క్రింద రాష్ట్ర ప్రజలందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలని కంకణబద్ధులై ఉన్నారు. ఆయనొక ఛాలెంజ్ కూడా చేశారు. ఎవరైనా ముఖ్యమంత్రి ఆవిధంగా చెప్పగలరా? మా పీరియడ్‌లో ఈస్కీముని పూర్తి చేయకపోతే మళ్లీ నేను పోటీ చేయను, ఓట్లు అడగను అని చెప్పిన దమ్ము, ధైర్యం ఉన్న ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని మనవి చేస్తున్నాను. వారికి కన్సర్న్ ఉంది, అందరినీ పైకి తీసుకురావాలనే లక్ష్యం ఉంది. హైదరాబాదు మినహా మిగతా 30 జిల్లాలలో ప్రజలు పేదరికంలో ఉన్నారు. వారిని అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకొని అహర్నిశలు పని చేస్తున్నారు. ఈ తెలంగాణాని బంగారు తెలంగాణాగా రూపొందించాలని ఎప్పుడూ చెబుతుంటారు.

అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా అంటే వలసల జిల్లా అని గతంలో అనేవారు. ఈరోజు వలసలు పోయిన వాళ్ళందరూ తిరిగొస్తున్నారు. మనం ఈ మధ్యనే పత్రికలలో చూశాం, ఆ జిల్లాలో ఏ రకంగా సాగు అవుతోందనే విషయం. మా జనగాము నియోజకవర్గం మొత్తం కరువు, 30 సంవత్సరాల నుం| వర్షాలు లేవు. వర్షాలు లేకపోయినా ఈరోజు దేవాదుల ప్రాజెక్టుల నుంచి నీళ్లు తీసుకొచ్చి ప్రతి చెరువూ నింపడంతో రైతులు చక్కగా సాగు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వాల హయాములో దేవాదుల ప్రాజెక్టు ఏ స్టేజీలో ఉందో నేడు కూడా అదే స్టేజీలో ఉంది. కానీ వాళ్లు ఆనాడు నీళ్లు ఇవ్వలేదు, కానీ మన ముఖ్యమంత్రిగారు మనస్సున్న ముఖ్యమంత్రి, ఆ ప్రాంతం గురించి వారికి తెలుసు, సిద్దిపేట, చేర్యాల ప్రక్కన ప్రక్కనే ఉంటాయి, ఇక్కడ వర్షపాతం చాలా తక్కువగా ఉంది, ఇక్కడ చెరువులు నింపాలని చెప్పి జీ.ఓ. జారీ చేశారు. ఇప్పుడు అక్కడ బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయి.

విద్యుత్ విషయానికి వస్తే - రాష్ట్రం ఏర్పడిన ఆరు మాసాలకే పరిస్థితిని చక్కదిద్దారు. గతంలో పరిస్థితి ఎలా ఉండేదంటే - ఎండాకాలం వచ్చిందంటే జనరేటర్ల మోత ఉండేది, అటువంటి పరిస్థితి ఈరోజు లేదు. విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. అసలు సాగు చేయడానికి నీళ్లు లేవు, విద్యుత్‌కి డిమాండు లేదు అని ప్రతిపక్షాల వాళ్లు మాట్లాడేవారు. కానీ ఈరోజు 9వేల మెగావాట్ల పైచిలుకు డిమాండుంది. ఇంకా అవసరమైతే పది వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈసారి వర్షాలు పడ్డాయి, ప్రతి రైతూ సాగు చేస్తాడు, విద్యుత్‌కి డిమాండు ఉంటుంది, రైతుకి ఇబ్బంది కలగకూడదని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

ఈరోజు world best industrial policy తీసుకొచ్చారు. ప్రపంచంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన ఐదు ప్రాజెక్టులు హైదరాబాదుకి వచ్చాయి. ఆ రకంగా ఐటి డెవలప్ అవుతోంది. దాని వల్ల ఉద్యోగాలు వస్తున్నాయి. గతంలో హైటెక్ సిటీ ప్రాంతంలో ఎవ్వరూ కిరాయికి రాక ఇళ్లు ఖాళీగా ఉండేవి. జాబ్స్ దొరకాలంటే ఇబ్బందులు పడేవారు. కానీ ఈరోజు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తున్నాయి. చెప్పుకుంటూ పోతే ఈ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు చాలానే ఉన్నాయి. ఈ ప్రభుత్వం పేదల కొరకు, అభివృద్ధి కొరకు పాటుపడుతోందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

గౌరవ ఆర్థిక శాఖామంత్రిగారు విద్యార్థి దశలో హాస్టల్‌లో ఉండి చదువుకున్నారు. అప్పుడు దొడ్డు బియ్యంతో చేసిన భోజనం పెట్టేవారు. అందులో పురుగులు కూడా ఉండేవి. ఆ భోజనం తిని పిల్లలకు కడుపునొప్పి వచ్చేది. దాంతో చదువుకోవాలనే ఆలోచన ఉండేది కాదు. వారికి ఆ అనుభవం ఉండేది కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చి, ఈరోజు హాస్టల్స్, మధ్యాహ్న భోజన పథకంలో, అంగన్‌వాడీ కేంద్రాలలో సన్న బియ్యం ఇవ్వాలని ఆలోచన చేసి ఆమేరకు అంతటా సరఫరా చేస్తున్నారు. మేము చూశాం, ప్రతి ఒక్కరూ హాస్టల్స్‌లో భోజనం చేస్తామంటున్నారు. మేము కొన్ని హాస్టల్స్‌ని సందర్శించినపుడు సామూహిక భోజనాలు చేయడం జరిగింది. కన్సర్న్ ఉన్న ముఖ్యమంత్రి, ఆర్థికశాఖామంత్రి ఉన్నారు కాబట్టి ఈ రకమైన సదుపాయాలు లభ్యమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత మన బడ్జెటును పర్‌ఫెక్టుగా ముందుకు తీసుకుపోతున్నాం. దేశంలోనే నెంబర్ వన్ సియం గా మన ముఖ్యమంత్రిగారున్నారు కాబట్టి పరిపాలన ఆరకంగా ఇక్కడ జరుగుతోంది. కేబినెట్‌లో ఉన్న మంత్రులందరూ యాక్టివ్‌గా ఉంటూ, పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారు.

ఇంకొక విషయం ఇక్కడ చెప్పదలుచుకున్నాను. తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆసరా పెన్షన్లు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో మొత్తం 29లక్షల పెన్షన్లు మాత్రమే ఉండేవి, ఈరోజు 40 లక్షల ఆసరా పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది. గతంలో కొత్తగా ఎవరికైనా పెన్షన్ ఇవ్వాలంటే, ఇంతకు ముందు పెన్షన్ తీసుకుంటున్న వారిలో ఎవరైనా చనిపోతేనే ఇంకొకరికి కొత్తగా పెన్షన్ ఇచ్చే అవకాశం ఉండేది కాదు. కానీ ఈ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. రాష్ట్రంలో ఉన్న ఒంటరి మహిళలకు కూడా పెన్షన్లు ఇవ్వాలని గౌరవ సభ్యురాలు ఆకుల లలిత గారు అడిగే వారు. ఆవిషయంపై ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి రెప్రజెంటు చేస్తే, ఈరోజు ఒంటరి మహిళలకు కూడా పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం ఇది. గతంలో ఏ ప్రభుత్వమూ కూడా వారి గురించి ఆలోచించలేదు కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు, ఆర్థిక మంత్రిగారు వారి గురించి ఆలోచించి పెన్షన్లు మంజూరు చేశారు.

పేద వాళ్లు తమ ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయలేక గతంలో చాలా ఇబ్బంది పడుతుండే వారు. పేదరికంతో తల్లిదండ్రులు ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయలేక చనిపోయిన సందర్భాలుండేవి. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముందు రూ.51వేలు ఇచ్చారు, నేడు పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని, ఆమొత్తాన్ని రూ.75116లకు పెంచడం జరిగింది. ఇస్తున్న డబ్బు దుర్వినియోగం అవుతోందనే ఉద్దేశంతో, పెళ్లి చేసే తల్లి పేరు మీద ఆ డబ్బులు ఇవ్వడం జరుగుతోంది. పెళ్లి ఖర్చు తల్లిదండ్రులే పెడతారు కాబట్టి కళ్యాణ లక్ష్మీ పథకం ఆ మొత్తాన్ని వారికి ఇవ్వడం జరుగుతోంది. ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపట్టింది.

జర్నలిస్టు సోదరుల గురించి మాట్లాడారు. జనహిత కార్యక్రమం ముందు జర్నలిస్టులతోటే మొదలుపెట్టారు. వారి సంక్షేమం కోసం బడ్జెటులో రూ.30కోట్లు కేటాయించారు. ఒక జర్నలిస్టుకి తీవ్ర అనారోగ్య సమస్య ఎదురైతే, వెంటనే సియం గారు స్పందించి, ఆ మనిషి బతకాలని చెప్పి సహృదయంతో సియం రిలీఫ్ ఫండు నుంచి రూ.10లక్షలు మంజూరు చేసిన గొప్ప మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్ గారిని మనవి చేస్తున్నాను. బ్రాహ్మణ సంక్షేమ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. గౌరవ సభ్యులు రామచంద్రరావు గారు ఇదే సభలో అడ్వకేట్ల సంక్షేమం గురించి మాట్లాడితే - మా అధికారులను మీదగ్గరికి పంపిస్తాను, మీరు కూడా సమయం కేటాయించి, వారి సంక్షేమం కోసం ఏమి చర్యలు తీసుకుంటే బాగుంటుందో సూచించమని చెప్పడం జరిగింది. ఏ సమస్యయినా సరే, దాని మీద స్పాంటేనియస్‌గా నిర్ణయం తీసుకుంటారు ముఖ్యమంత్రి గారు. సిడియఫ్‌కి సంబంధించి ఇంతకు ముందు ఇన్‌ఛార్జ్ మంత్రి కోటా ఉండేది, ఇప్పుడు అది లేదు. మొత్తం ఎమౌంటు మాకే కేటాయించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కోరితే ఆమేరకు ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకున్నారు, అందరూ సంతోషంగా ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు కూడా సంతోషంగా ఉన్నారు. సిడియఫ్ క్రింద రూ.3కోట్లు ఇవ్వడం జరుగుతోంది.

మార్కెట్ కమిటీలలో మహిళలకు రిజర్వేషన్ ఉండాలనే విషయం ప్రస్తావనకు వస్తే - బిల్లుని వెనక్కి పంపి, సవరించి మహిళలకు రిజర్వేషన్ కల్పించిన మంచి మనసున్న ముఖ్యమంత్రి కెసిఆర్ గారు. ఏదైనా పాజిటివ్‌గా స్వీకరిస్తారు. సమస్య ఉందంటే తక్షణమే పరిష్కారం చేస్తారు. షబ్బీర్ అలీ గారిది కేబినెట్ మినిస్టర్ హోదా. వారికి ఇబ్బందికరమైన పరిస్థితులుంటే, వెంటనే సంబంధిత అధికారులను గౌరవ ముఖ్యమంత్రిగారు తన చాంబర్‌కి పిలిపించి, షబ్బీర్ అలీ గారికి కేబినెట్ మినిస్టర్ ఫెసిలిటీస్ కల్పించాలని ఆదేశించడం జరిగింది. ఆర్థికశాఖామంత్రి పేదల పట్ల కన్సర్న్ ఉన్న వారు కాబట్టి ఆ పేదల సంక్షేమం కోసం మంచి బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది.

అధ్యక్షా, ఇంకా చెప్పవలసిన అంశాలు చాలా ఉన్నాయి కానీ సమయం లేదు అంటున్నారు కాబట్టి నాకు ఈ అవకాశం ఇచ్చిన

మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, ఆర్థిక శాఖామాత్యులు పెట్టిన బడ్జెట్ జన రంజక బడ్జెటని అభివర్ణిస్తూ, ప్రధానంగా బిసి లకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి బిసి బడ్జెట్ పెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, దీన్ని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. జైహింద్, జై తెలంగాణ, జై కెసిఆర్.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, ఈసభలో పెద్దలు కడియం శ్రీహరి గారు ప్రవేశపెట్టిన 2017-18 బడ్జెటు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ వచ్చిన తర్వాత ఇది నాలుగో బడ్జెట్. కాంగ్రెస్ పార్టీ తరుపున నాలుగోసారి బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కలిగినందుకు నేను కూడా అదృష్టంగా భావిస్తున్నాను. మొదటిసారి బడ్జెటు పెట్టినపుడు లక్షకోట్ల బడ్జెటు పెట్టారు. ఫైనాన్స్ మినిస్టర్ గారు ఉద్యమకారుడు, ఒకబీదకుటుంబం నుంచి వచ్చినవారు, బీదవాళ్లగురించి అవగాహన ఉన్న వ్యక్తి, సామాజికతెలంగాణ గురించి చాలా మాట్లాడే వ్యక్తికాబట్టి ఇదే హౌస్‌లో నేను చెప్పాను. అయ్యా, ఇది వాస్తవం కాదు, లక్షకోట్ల రూపాయల ఆదాయం మనకి రాదు, ఇది కరెక్టు కాదు, మరొకసారి ఆలోచన చేయండని అన్నాను. ఇన్ని వనరులు మన దగ్గర లేవు, ఇన్ని రెవెన్యూ రిసీట్స్ మన దగ్గర లేవని అంటే – మనసుంటే మార్గం ఉంటుందని, మేము చేసి చూపిస్తామని ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రిగారు అన్నారు. కానీ ఫైనల్‌గా ఏమి తేలిందంటే – లక్షకోట్లు కాదు, కేవలం రూ.62306కోట్ల వరకు మాత్రమే మనం ఖర్చు చేయగలిగాం. అంటే దాదాపు రూ.38వేల కోట్లు ఖర్చు చేయలేకపోయారు. దానికి ఏమన్నారంటే, నూతన రాష్ట్రం, కొత్త పరిపాలన, లక్షకోట్లు పెట్టినా కొంచెం కరెక్టుగా చేయలేకపోయామని గౌరవ ముఖ్యమంత్రిగారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు అన్నారు. ఆ తర్వాత 2015-16 బడ్జెటు వచ్చింది. అప్పుడు కూడా రూ. 1.15లక్షల కోట్ల బడ్జెట్ పెట్టారు. అప్పుడు కూడా ఇదే హౌస్‌లో నాకున్న అవగాహనతో మాట్లాడుతూ, ఇది వాస్తవం కాదు, అఛీవ్‌మెంటు చేయలేరు, ఈ ఫిగర్‌ని మీరు రీచ్ కాలేరు, 10, 15శాతం షార్ట్‌ఫాల్ ఉంటే పరవాలేదు కానీ చాలా షార్ట్‌ఫాల్ ఉంటుందని చెప్పాను. నో నో, భూములు అమ్మితే వస్తాయి, ఎక్సైజ్ మీద ఈ మొత్తాలు వస్తాయని ఫిగర్స్ చెప్పారు. మేము నమ్మాం, సరే చేయండి, ఈ రాష్ట్రం బాగు పడాలని మనకందరికీ ఉంది కాబట్టి చేయండన్నాం. కానీ మాకున్న అనుభవంతో ఇది కాదని చెప్పాం. 2016 చివరికి కేవలం రూ.93115కోట్లకి మాత్రమే రీచ్ కాగలిగాం. అప్పుడు కూడా మనం పూర్తిగా అఛీవ్ చేయలేదు. 2016-17లో మూడో బడ్జెట్ పెట్టారు. ఇందులో రూ.1.30 లక్షల కోట్లు పెట్టారు. గతంలో జరిగిన పరిస్థితే రిపీట్ అయింది. దానికి ఏమని చెప్పారంటే, రూ.1.12లక్షల కోట్ల వరకు రీచ్ అయ్యే అంచనాలు ఉన్నాయని చెప్పారు. కానీ మా అంచనా ప్రకారం, మాకున్న అనుభవం ప్రకారం రూ.1.05 లక్షల కోట్ల కంటే ఎక్కువ పోదు. అంటే రూ.25వేల కోట్లు 2016-17 బడ్జెటులో డెఫిసిట్ ఉంది.

4.20 సా.

డిమానిటైజేషన్ వల్ల స్టాంప్ డ్యూటీలో రెవెన్యూ అనుకున్నంత రాలేకపోయిందని అన్నారు. రూ.1.30కోట్లకి, రూ.1.12కోట్లు ఖర్చు చేశామని చెబుతూ అకస్మాత్తుగా రూ.1,49,646కోట్లు బడ్జెట్ పెట్టడం జరిగింది. ఎలా నమ్మాలి, ఏ ఒక్క సంవత్సరం కూడా టార్గెట్‌కి దగ్గర, దగ్గరగా కూడా పోలేదు. రెవెన్యూ పెరిగే అవకాశాలు ఎందులో ఉన్నాయి? ఎన్ని భూములు అమ్ముతారు? ఎక్సైజ్‌శాఖ నిధులు ఎంతవరకు పెరిగే అవకాశం ఉంది. ఈ వివరణ సరిగ్గా లేదు. ఎలా ఉందంటే, కెసిఆర్ ప్రభుత్వ బడ్జెట్ కాకుండా పిసి సర్కార్ మ్యాజిక్ షో బడ్జెట్‌గా ఉంది. లేదంటే, అల్లా ఉద్దీన్ అద్భుత దీపంగానైతేనే గానీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.1,49,646కోట్లకు చేరుకోగలదు. గత మూడు బడ్జెట్‌లు చూసినప్పటికీ ఏ ఒక్క బడ్జెట్‌లో కూడా చెప్పిన బడ్జెట్‌కి చేరుకోలేకపోయారు.

సంక్షేమ బడ్జెట్ అని చెబుతుంది ప్రభుత్వం, చాలా సంతోషం. కనీసం మూడు సంవత్సరాల తరువాతనైనా తెలంగాణ గురించి ఇప్పుడైనా అత్యధికంగా వెనుకబడిన వర్గాలకి న్యాయం చేయాలనే ఆలోచన వచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎస్సీ/ఎస్టీ సబ్‌ప్లాన్‌లో కేటాయించిన నిధుల విషయానికి వస్తే, 2014-15లో రూ.2,799కోట్లు కేటాయిస్తే, నిధులు విడుదల చేసింది మాత్రం రూ.1,282కోట్లు అంటే కేవలం 45శాతం మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 2015-16లో రూ.2,539కోట్లు కేటాయిస్తే, నిధులు విడుదల చేసింది మాత్రం రూ.1,179కోట్లు అంటే కేవలం 46శాతం మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. 2016-17లో రూ.4,492కోట్లు కేటాయిస్తే, నిధులు విడుదల చేసింది మాత్రం రూ.3,090కోట్లు అంటే కేవలం 68శాతం ఖర్చు చేయడం జరిగింది. ఇలా వరుసగా మూడు సంవత్సరాల నుండి చూసుకున్నా కూడా ఎప్పుడు కూడా 100శాతం నిధులు ఖర్చు చేయలేదు. ఈ సంవత్సరం మేము రూ.14,000కోట్లు కేటాయించాం, 100శాతం ఖర్చు చేస్తామని అంటూ, ఒకవేళ పూర్తిగా ఖర్చు చేయకపోతే క్యారీఫార్వర్డ్ చేస్తామని అంటుంది ప్రభుత్వం. ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని అంటే, అవి పూర్తిగా వందశాతం ఖర్చు చేస్తారని ప్రజలకి నమ్మకం ఉంది. కానీ, ఆ నమ్మకాన్ని వమ్ము చేసి గతంలో క్యారీ ఫార్వర్డ్ లేకుండే,

ఆ క్యారీ ఫార్వర్డ్ పద్ధతిని ఇప్పుడు మేము చట్టంలో పెడుతున్నామని చెబుతుంది ప్రభుత్వం. ఇదే బడ్జెట్ చర్చలో మొదటి బడ్జెట్ పూర్తయినప్పుడు బడ్జెట్ కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు కావడం లేదని గౌరవ ముఖ్యమంత్రి గారిని అడగడం జరిగింది. అవునూ ఖర్చు కానటువంటి నిధులన్నీ కూడా తరువాతి బడ్జెట్‌కి క్యారిఫార్వర్డ్ చేయడం జరుగుతుందని నేనే హామీనిస్తున్నానని గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ హౌజ్‌లో ప్రకటించడం జరిగింది. కావాలంటే రికార్డు కూడా చూసుకోవచ్చు. అలాగే రెండవ బడ్జెట్‌లో కూడా అదే చెప్పారు. ఒక ముఖ్యమంత్రి గారు హౌజ్‌లో చెప్పారంటే, అది ఒక ప్రభుత్వ ఆర్డర్.

1989లో నక్సలైట్ మూవ్‌మెంట్ చాలా పీక్ స్టేజీలో ఉన్నది. ఆ సమయంలో అప్పటి గౌరవ ముఖ్యమంత్రివర్యులైన డా.మర్రి చెన్నారెడ్డి గారు నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలానికి వచ్చారు. అప్పుడు తాను అక్కడ ఒక అడవిలో నక్సలైట్ ఏరియాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో Remote Interior Development Programmeలో భాగంగా అక్కడి అడవిలో ఒక సభ పెట్టారు. అందులో ఒక అనౌన్స్‌మెంట్ చేస్తూ ఏమన్నారంటే,

[illegible]

అంటే గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మాట మాట్లాడారంటే అది జి.ఓ.. అప్పుడే మా నియోజకవర్గాలకి దాదాపు రూ.10కోట్లు, రూ.15కోట్లు మంజూరు చేయడం జరిగింది. అలాగే ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నారు, అప్పుడు నాగార్జున సాగర్ నిర్మాణానికి రూ.92కోట్లు అయితే, ఇప్పుడది రూ.92,000కోట్లు కావాలని అన్నారు. అలాంటిది ఆ కాలంలో రూ.10కోట్లు, రూ.15కోట్లు వచ్చాయంటే అది ఇప్పుడు చూసుకుంటే రూ.10వేల కోట్లు, రూ.15వేల కోట్ల వరకు ఉంటుంది. ఆ నిధులన్నీ కూడా కేవలం ఒక మాటతోనే వచ్చాయి. కానీ, ఇక్కడ మన ముఖ్యమంత్రి గారు మూడుసార్లు వరుసగా క్యారీ ఫార్వర్డ్, క్యారీ ఫార్వర్డ్ అన్న తరువాత క్యారీ ఫార్వర్డ్ చేయకుండా ఇప్పుడు మేము చట్టం చేస్తున్నాము. ఇప్పుడు క్యారీ ఫార్వర్డ్ చేసి ఖర్చు పెడతామని చెబుతున్నారు. అలాగే, కొన్ని ఇతర కార్యక్రమాలు చేసి సబ్‌ప్లాన్ క్రింద చూపించకుండా నిజమైన దళితులకి నిధులు ఖర్చు చేసేవిధంగా చట్టం తీసుకురావాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దళితులకి రెండు పడకల ఇళ్లు నిర్మించడానికి దాదాపు రూ.17,000కోట్లు అవసరం ఉంటుంది. కానీ, ప్రభుత్వం కేవలం వెయ్యి ఇండ్లు మాత్రమే కట్టామని, ఇంకా 16,000వేల ఇండ్లు ఈ సంవత్సరాంతానికి పూర్తి చేస్తామని అంటుంది. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే 34మాసాలు పూర్తయింది ఇంకా కేవలం 26మాసాలు మాత్రమే మిగిలి ఉంది. ఈ మిగిలిన 26 మాసాల్లో రెండు లక్షల ఇండ్లు ఎప్పుడు పూర్తి చేస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

దళితులకి మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లోనే రూ.1000కోట్లు కేటాయించింది. అందులో ఎన్ని నిధులు ఖర్చు చేశారు, ఖర్చు చేయబడనటువంటి నిధులు ఎన్నింటినీ క్యారీ ఫార్వర్డ్ చేశారో తెలియజేయాలని లేదంటే ఇతర ఏదైనా హెడ్‌లో తీసుకుంటే, ఏ హెడ్ క్రింద ఎన్నెన్ని నిధులు కేటాయించారో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే దళిత విద్యార్థులకి ఓవర్సీస్ కార్యక్రమాన్ని పెట్టారు. మంచి కార్యక్రమమే కానీ, ఇప్పటివరకు రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ ముట్టలేదు ఆ విద్యార్థులకి. వెంటనే రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ కూడా విడుదల చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఎంతమంది దళిత విద్యార్థులకి సహాయం చేయాలనుకుందో ఆ టార్గెట్ పూర్తి చేయలేదు. విద్యార్థులకి కనీసం 60శాతం మార్కులు ఉండాలనే నిబంధన ఉన్నట్లు ఉంది, వీలుంటే ఆ 60శాతం మార్కులు ఉండాలనే నిబంధనలో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించి ఎక్కువ మందికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

అలాగే ఎస్టీ సంక్షేమం కొరకు 2014-15 బడ్జెట్‌లో రూ.1,238కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది మాత్రం రూ.932కోట్లు. అంటే దాదాపు 75శాతం నిధులు ఖర్చు చేయడం జరిగింది. 2015-16 బడ్జెట్‌లో రూ.1,414కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది మాత్రం రూ.641కోట్లు. అంటే దాదాపు 45శాతం నిధులు ఖర్చు చేయడం జరిగింది. 2016-17 బడ్జెట్‌లో రూ.2,273కోట్లు కేటాయిస్తే, ఖర్చు చేసింది మాత్రం రూ.931కోట్లు. అంటే దాదాపు 40శాతం నిధులు ఖర్చు చేయడం జరిగింది. అంటే, మొత్తంగా చూసుకుంటే సరాసరిగా ఎస్సీ/ఎస్టీల మీద ప్రభుత్వం ఖర్చు చేసింది ఈ మూడు బడ్జెట్‌లలో కేవలం 41శాతం నిధులు మాత్రమే. ఒకవేళ ఈ బడ్జెట్ పూర్తి అయ్యే లోపల ఇంకొక వెయ్యి కోట్లు మంజూరు చేస్తే అది కాస్తా దాదాపు 60శాతం వరకు ఉండవచ్చు.

బిసి సంక్షేమం విషయానికి వస్తే, గత మూడు బడ్జెట్‌లలో వారికి చాలా తక్కువ నిధులు కేటాయించారు. కానీ ఈసారి వారికి రూ.5,000కోట్లు కేటాయించారు. అలాగే Most Backward Classessకి నిధులు కేటాయించామని చెబుతున్నారు, చాలా సంతోషం. కనీసం మూడు సంవత్సరాలకైనా వారు గుర్తుకు వచ్చారు

ప్రభుత్వానికి. కానీ, కొంతమంది నా దగ్గరకు వచ్చి మా Most Backward Classessలో 11 ఫెడరేషన్స్ ఉన్నాయని అంటున్నారు. ప్రభుత్వం మాత్రం రజకులకు మరియు నాయి బ్రాహ్మణులకే ఈ బడ్జెట్‌లో ఇంత కేటాయిస్తున్నామని చెప్పింది. మిగిలినటువంటి ఫిషరీస్ గానీ, మేదరి గానీ, వడ్డెర గానీ, కుమ్మరి, బట్రాజు, కృష్ణబలిజ, వాల్మీకి, కల్లుగీత కార్మికుల ఫెడరేషన్స్‌కి ఎలాంటి నిధుల కేటాయింపు లేదని వారి ఫెడరేషన్ నాయకులు నాకు తెలియజేశారు. కాబట్టి, it is my duty to inform our Finance Minister. కాబట్టి, ఆ రెండు ఫెడరేషన్స్‌కే కాకుండా మిగతా తొమ్మిది ఫెడరేషన్స్‌కి కూడా నిధులు కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే, సబ్సిడీలో గొర్రెలను కూడా ఇస్తామంటుంది ప్రభుత్వం. ఇది కూడా చాలా సంతోషం అర్హులకి ఇవ్వండి. మొన్న గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, గొర్రెల పెంపకంలో మన రాష్ట్రాన్ని దేశంలో మొదటి రాష్ట్రంగా నిలబెడుతామన్నారు, చాలా సంతోషం. ఇలాంటి వెనుకబడిన కులాల వారికి ఆర్థిక సహాయం చేస్తానంటే ఎవరూ అడ్డుపడరు. అవసరమనుకుంటే గొర్రెల ట్రీట్‌మెంట్ కొరకు అంబులెన్స్‌లని కూడా ఏర్పాటు చేస్తామని అంటుంది ప్రభుత్వం. కానీ, నిన్న రాత్రి చూస్తే గాంధీ ఆసుపత్రిలో ఒక బీదవాడికి ఒక వీల్ చెయిర్ కావాలంటే అతనికి ఆసుపత్రిలో వీల్ చెయిర్ దిక్కులేదు, చనిపోయిన వారిని అంబులెన్స్‌లో ఇంటికి పంపించడానికి దిక్కులేదు. అలాంటి సమయంలో ఈ గొర్రెలను అంబులెన్స్‌లో తీసుకువెళ్లి ట్రీట్‌మెంట్ చేయించుకొని తీసువస్తారు. చాలా సంతోషం చేయండి. ఒక వీల్‌చెయిర్ ప్రొవైడ్ చేయనటువంటి పరిస్థితిని నిన్న అన్ని జాతీయ టి.వి. ఛానల్లో చూపించిన విషయాన్ని అందరూ గమనించడం జరిగింది. మొన్ననే నీలోఫర్‌లో ఐదుగురు మహిళలు చనిపోయారు. మామూలుగా మనుషులకే దిక్కులేదు. ఇప్పుడు గొర్రెలకి అంబులెన్స్ ఏర్పాటు చేస్తారట, చేయండి.

ఇకపోతే, ఎరుకల కులాల వారికి ప్రభుత్వం నాలుగు ఆడ పందులను, ఒక మగ పందిని ఇస్తుందట. అవి తెల్లయా, నల్లయా తెలియదు. నల్లవి ఇస్తే గ్రామస్థులు వాటిని బయటకు పంపిస్తున్నారు. అలాగే వాటివల్ల రోగాలు వస్తున్నాయని హెల్త్ డిపార్టుమెంట్ వారు వాటిని పట్టుకుపోతున్నారు. ప్రభుత్వం ఏ పందులను ఇవ్వాలనుకుంటుందో ప్రజలకు తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అర్హులుగా ఉన్నవారికి ఇవ్వండి. కానీ, ఒక ఫార్మ్‌హౌజ్‌గా పెట్టి, సొసైటీ ఫార్మ్ చేసి, ఎలాగైతే కోళ్లఫార్మ్, డెయిరి ఫార్మ్ ఉన్నదో అలాంటిది ఒక ఫార్మ్ తయారు చేసి ఆ తెల్ల పందులను ప్రభుత్వం ఎక్కడినుండి తెస్తుందో తీసుకువచ్చి, ఫార్మింగ్ చేస్తే ఆ సొసైటీలు అభివృద్ధి చెందుతాయి.

4.40 సా. 1990 సంవత్సరంలో డా. మర్రి చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను ఫిషరీస్ మినిస్టర్‌గా పని చేశాను. ఆంధ్రప్రదేశ్‌లో సముద్రం ఉండడం వల్ల 50 ఫీట్లకు నీళ్లు వస్తాయి కాబట్టి అక్కడ వారు పాండ్స్ కట్టుకొని ఫార్మింగ్ చేసుకుంటున్నారు. మన రాష్ట్రంలో ఈ రెండు నెలల్లోనే ఎండాకాలం రాకముందే చెరువులు, కుంటలలోని నీరు దాదాపు 60, 70 శాతం వరకు ఎండిపోయాయి. నాలుగు సంవత్సరాల నుండి చెరువులలోని నీరు ఇంకిపోవడం వల్ల మత్స్యకారుల పరిస్థితి చాలా దుర్భరంగా మారింది. కాబట్టి వారికి తగిన ప్రోత్సాహం అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని నేను కోరుతున్నాను.

అలాగే విద్యుత్ విషయంలో చూసినట్లయితే, మన రాష్ట్రంలో విద్యుత్ కోత లేకుండా వ్యవసాయ రంగానికి, పరిశ్రమలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్‌ను నిరంతరంగా ఈ ప్రభుత్వం అందిస్తోంది. విద్యుత్‌కు అవసరమయ్యే డిస్కంల కోసం దాదాపు రూ.10,000 కోట్ల వరకు మనకు అప్పు వచ్చింది. కానీ, దీనికోసం బడ్జెట్‌లో రూ.4,000 కోట్లు మాత్రమే కేటాయించారు. మిగిలిన రూ.6,000 కోట్ల భారాన్ని ప్రజల మీదవేస్తారా? లేదా కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకొస్తారా? ఈ భారాన్ని ఏ విధంగా తీరుస్తారో క్లారిఫై చేయవలసిందిగా నేను తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. విద్యుత్‌కు సంబంధించి మన ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్ నుంచి కొనుగోలు చేసే విషయంలో డబ్బులు ఇచ్చే విధంగా, ఒకవేళ కొనుగోలు చేయకపోయినా అందుకు పెనాల్టీ కట్టే విధంగా ఒప్పందం చేసుకుంది. ఈ విషయం నిన్న అసెంబ్లీలో చెప్పారు. ఆ విషయంలో క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను. అదేవిధంగా విద్యారంగాన్ని చూసినట్లయితే, మన రాష్ట్రం అక్షరాస్యతలో 29 స్థానంలో ఉన్నది.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : అధ్యక్షా, వారు అక్షరాస్యతలో మనం చాలా వెనుకబడి ఉన్నామని అంటున్నారు. అసలు విద్యార్థులు చదవడం లేదా? లేక ఇక్కడి వారికి ఉద్యోగాలు రావడం లేదా? ఆ పర్సంటేజ్ తీసుకోవాలి. అక్షరాస్యత, విద్యా రెండూ వేరు వేరు అంశాలు. కానీ, వారు పదే పదే మనం అక్షరాస్యతలో 29 స్థానంలో ఉన్నామని, లేనటువంటి విషయాన్ని అబద్ధాలుగా ప్రచారం చేయడం భావ్యం కాదు. దయచేసి ఆ విధంగా మాట్లాడవద్దని నేను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు డా.పల్లా రాజేశ్వర రెడ్డి గారు ఇంజనీరింగులో గ్రాడ్యుయేట్ చేశారు. నేను ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ చేయలేదు. కానీ, గ్రాడ్యుయేషన్ వరకే

చదివాను. వారు కాలేజీలు కూడా నడిపిస్తుంటారు కాబట్టి వారికి విద్య గురించి, అక్షరాస్యత గురించి తేడాలు తెలుసు. 400 ఇంజనీరింగ్ కాలేజీలలో దాదాపు 2 లక్షల సీట్లు ఉంటే, ఈరోజు 56,000 సీట్ల వరకే అడ్మిషన్స్ యివ్వడం జరిగింది. మిగిలిన సీట్లు ఎందుకు భర్తీ చేయలేదో నాకు అర్థం కావడం లేదు.

(అంతరాయం)

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : అధ్యక్షా, గతంలో 2 లక్షల వరకు సీట్లు ఉంటే, 56,000 సీట్లకు తగ్గించారని వారు చెప్పారు. ఆ విధంగా జరగలేదు. ఎవరికి వారు కాలేజీలు కట్టించుకున్న క్రమంలో 315 కాలేజీలు ఉంటే, 240 కాలేజీలకు గత సంవత్సరం దరఖాస్తులు వచ్చాయి. 2 లక్షల వరకు సీట్లు అవైలబిలిటీ ఉన్నాయి. గత మూడు సంవత్సరాలలో కూడా లక్ష మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు జాయిన్ అయ్యారు. విద్యార్థుల సంఖ్య ఎక్కడా తగ్గడం లేదు. సీట్లు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి కాలేజి యాజమాన్యాలు అవి తగ్గించుకుంటున్నాయి. నేను కూడా కాలేజి నడిపిస్తున్నాను కాబట్టి దానికి సంబంధించిన కరెక్ట్ సమాచారం వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మైనారిటీల కోసం మన ప్రభుత్వం 2014-2015 సంవత్సరంలో రూ.1,030 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. కానీ ఖర్చు చేసింది మాత్రం రూ.438 కోట్లు. 2015-2016 సంవత్సరంలో రూ.1,150 కోట్లు కేటాయించారు. కానీ రూ.498 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. అలాగే 2016-2017 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు రూ.1,204 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మైనారిటీల కోసం రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు కోసం అదనపు బడ్జెట్ కేటాయిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు 60 శాతం వరకే ఖర్చు పెట్టడం జరిగింది.

అంతకు ముందు ఇదే సభలో గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ, హౌస్‌లోనే ఒక మీటింగ్ ఏర్పాటు చేసి, ఉర్దూ అకాడమీలో ఉన్న ఇబ్బందుల గురించి, మూతపడ్డ ఉర్దూ కంప్యూటర్ల గురించి తగిన చర్యలు తీసుకుంటానని, హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆ విషయాన్ని వారికి గుర్తు చేస్తున్నాను. దాదాపు మూడు సంవత్సరాల నుండి 74 ఉర్దూ కంప్యూటర్లను మూసి వేశారు, 34 ఉర్దూ లైబ్రరీలను మూసి వేశారు, మక్కా మసీదులో ఉన్న సిబ్బందికి ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదు, బయటి దేశాలకు చదువు కోసం వెళ్లిన ముస్లిం విద్యార్థులకు ప్రభుత్వం యొక్క నిధులు విడుదల కాక, అక్కడ వారు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు తెలంగాణలో పది జిల్లాలు ఉంటే, తొమ్మిది జిల్లాలో ఉర్దూ అఫీషియల్ ల్యాంగ్వేజీగా ఉండేది.

شمیم سے بہت کرنا دوں بھائی ۔ یہاں تمام اضلاع میں اردو دوسری سرکاری زبان تھی ۔ لیکن 34 ضلعے ہو گئے ۔ ایک ضلع کو بھی نہیں
بڑھایا گیا ۔ پرانے 10 اضلاع کی بات بول رہا ہوں ۔ اب تو 31 اضلاع ہو گئے ۔ اس سال فوری Notification جاری کیجئے ۔ تلنگانہ کے
پورے 31 اضلاع میں اردو کو دوسری سرکاری زبان کے طور پر اعلان کیجئے ۔

అలాగే విద్యుత్ విషయంలో చూసినట్లయితే, యాదాద్రిలో 1,800 మెగావాట్లను రెండు సంవత్సరాలలో తీసుకొస్తామని ప్రభుత్వం అన్నప్పుడు విద్యుత్ మంత్రిగా నాకున్న అనుభవం ప్రకారం 36 నెలల్లో ఏ థర్మల్ స్టేషన్ నిర్మించలేరని అంటే, కాదు, కాదు మా దగ్గర రెడీమేడ్ టర్బైన్స్ ఉన్నాయి తీసుకువస్తామని చెప్పారు. 36 నెలలు అయినా ఇంకా ప్రారంభించలేదు. భద్రాచలం, మునుగోడులో 4,400 మెగావాట్లు ఉత్పత్తి చేస్తామన్నారు. జెన్‌కో ద్వారా ఒక్క మెగావాట్ కూడా పెరగలేదు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. వారు బయటి నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నారు.

بجلی پیداوار کی طرح ہی قرضہ کر بیٹھا ہوا ہے ۔ آپ کے پاس اس کو کیا کریں گے ؟ کتنے کروڑ روپے کا آپ اس کا انتظار کریں گے ؟ اس کے
بارے میں clarity دیں ۔

అంతకు ముందు శ్రీమతి సోనియా గాంధీ గారు రాష్ట్ర విభజన సమయంలో ఆలోచన చేసి, తెలంగాణలో విద్యుత్ కొరత ఉందని, రైతులు బోర్లు, బావుల మీద వ్యవసాయం చేస్తారు కాబట్టి విద్యుత్ కొరత ఉండకూడదని 4,000 మెగావాట్లతో ఒక ఎన్‌టిపిసి ప్రాజెక్టు ఇవ్వాలని యాక్టులోనే పొందుపరిచారు. అందులో భాగంగా 800 మెగావాట్లతో ఒక్క యూనిట్‌ని మాత్రమే ప్రారంభించారు మిగతా నాలుగు యూనిట్లని ప్రారంభించలేదు.

అలాగే ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇంత వరకు ఏ ఆసుపత్రి పూర్తి కాలేదు. మెడికల్ కాలేజీలో సీట్లు తగ్గిపోతున్నాయి. పూర్తిగా మన ప్రభుత్వం ఆరోగ్య రంగంలో విఫలమయింది. ఈ హెల్త్ విషయంలో ఎన్నో వందల మంది చనిపోతున్నారు. ఖమ్మంలోని ట్రైబల్ ఏరియాలలో విషజ్వరాల వల్ల చాలా మంది చనిపోతున్నారు. వారిని ఆదుకోమని మేము ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు చెప్పడం జరిగింది. అక్కడ డాక్టర్లు ఎక్కువ మంది లేరు. పారా మెడికల్‌లో సిబ్బంది ఎక్కువగా లేదు. కాబట్టి పెద్ద ఎత్తున వారిని రిక్రూట్ చేయండి. ఇదిగో చేస్తాం, అదిగో చేస్తామని అంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చి, ఇప్పటికే మూడు సంవత్సరాలైంది. ఏమన్నా అంటే, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అని చెబుతుంటారు.

تین سال ہو گئے۔ کچھ نہیں کر سکے تو کہتے ہیں کہ پچھلی حکومت کی وجہ سے ایسا ہوا۔ ابھی کب تک پچھلی حکومت کے بارے میں کہیں گے بھائی؟ تین سال ہو گئے۔ ابھی آپ کو آپ کا جواب دینا ہے۔ سدھاکر صاحب! آج آپ ٹیچر بنے تو ہماری وجہ سے بنے۔ آپ ایم ایل سی بنے تو ہماری وجہ سے بنے۔ آج ہماری وجہ سے آپ یہاں ایم ایل سی بن کر بات کر رہے ہیں۔ یہی کانگریس آج کونسل نہیں لاتی تو آپ ایم ایل سی نہیں بن سکتے تھے۔ اس سے بڑھ کر آپ کو اور کیا انعام ہونا؟ کانگریس کا تحفہ ہے آپ کے لئے۔

లేకుంటే శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారిని ఎవరు గుర్తుపట్టేది? టీచర్లు మాత్రమే గుర్తు పడుతుండే వారు. ఈరోజు ప్రతి ఒక్కరు వారిని చీఫ్ విప్ అని పిలుస్తున్నారంటే, ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ శాసన పరిషత్తు ఏర్పాటు చేయడం వల్లనే ఈరోజు వారందరూ ప్రజలకు సేవ చేసే అవకాశం కలిగింది. ఈరోజు ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.2,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. కానీ, అందులో రూ.3,500 కోట్లు బకాయిలున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎవరికోసం అధ్యక్షా?

آپ کے بچوں کو میرے بچوں کو ضرورت نہیں ہے، لیکن غریب کا بچہ، دلت کا بچہ، tribal کا بچہ، اقلیتوں کا بچہ، پی بیز کا بچہ، اس کو ضرورت ہے،

ఇవ్వాళ ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల కోసం అధ్యక్షా.

جناب پاتوری سدھاکر ریڈی (Paturi Sudhakar Reddy): کسی بچے کو کہیں پر شکایت ہو رہی ہے کیا؟ کیا کہیں پر کسی بچے کو fees reimbursement نہیں آیا کیا؟ امتحان لکھنے نہیں دیں گے بول کر کیا کسی management نے کہا؟ یہ غلط بات ہے۔ آپ بہت دن تک منسٹر کا کام کئے ہوئے ہیں۔ ایسی بات نہیں کرنا۔ ہم پورے managements کو پیسہ دے رہے۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): آپ یہ نہیں دیکھے کیا؟ پچھلے سال کئی اسکولس بند ہو گئے۔ ہمارے چیف وہپ صاحب، کیونکہ ٹیچرس بچوں کو نہیں پڑھا رہے ہیں اور وہاں پر بچے نہیں ہیں۔

جناب پاتوری سدھاکر ریڈی (Paturi Sudhakar Reddy): نہیں پڑھا رہے ہیں بول کر کوئی بھی نہیں کہہ سکتا۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): وہاں پر بچے کیوں نہیں آ رہے ہیں؟

جناب پاتوری سدھاکر ریڈی (Paturi Sudhakar Reddy): اس سال میں دیکھو کتنا improvement آیا۔

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): اچھا ہے۔ خوشی کی بات ہے۔ اور کرو، ہم بھی آپ کا ساتھ دیں گے۔ ہم کہہ رہے ہیں کہ سرکاری مدارس چلیں۔ ہم سرکاری اسکولس میں بچوں کو لانے کے لئے کہہ رہے ہیں۔ ہمارے منسٹر صاحب یہاں پر ہیں۔ ان کا جواب وہ دے دیں گے۔

جناب پاتوری سدھاکر ریڈی (Paturi Sudhakar Reddy): جواب نہیں دے رہے ہیں ہم۔ آپ جو بول رہے ہیں، اس کو چیلنج کر رہے ہیں۔ آپ ایسی بات نہیں کرنا۔

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: సార్, వారు ఇట్లా డిస్టర్బ్ చేస్తున్నారు. నేను మాట్లాడితే తమరు బెల్ కొడుతున్నారు. అయ్యా, చీఫ్ విప్‌గారూ! గౌరవ మంత్రి ఇక్కడ ఉన్నారు, వారు సమాధానం చెబుతారు. మీరు అంత బరువు మోయకండీ. బరువు మోసే వాళ్లు ఉన్నారు. వారు మోస్తారు. ఎవరి డ్యూటీ వాళ్లు చేస్తారు.

మిస్టర్ ఛైర్మన్: షబ్బీర్ అలీ గారు తొందరగా ముగించండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్: అధ్యక్షా, యూనివర్శిటీలలో కూడా రిక్రూట్ మెంట్ లేదు. గత కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో మహాత్మాగాంధీ యూనివర్శిటీ, ఉస్మానియా యూనివర్సిటీ కలిపి మొత్తంగా 11 యూనివర్శిటీలు ఉన్నాయి. అందులో ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్టులను రిక్రూట్‌మెంట్ చేయండి. ఈ మధ్యనే గురుకుల పాఠశాలలను పెద్ద ఎత్తున ఓపెన్ చేస్తున్నామని వారు అన్నారు. చాలా సంతోషం. కానీ, దానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. టీచర్ జాబ్‌లకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. డిఎస్‌సి పెట్టి, ఇప్పుడేమో గుంజుకున్నారు. గురుకుల పాఠశాలలో ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ వేశారు. ఇవ్వాళ ఆ నోటిఫికేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు.

کھانا بچوں کے سامنے لا رہے ہیں، کھینچ لے رہے ہیں۔

یہ کیسی حکومت ہے صاحب! دینا، واپس لے لینا۔ Rat and cat کا game کھیل رہے ہیں آپ لوگ۔ چوہا اور بلی کا۔ ادھر دے رہے ہیں بچوں کو، ادھر سے کھینچ لے رہے ہیں۔

అలా చేయడం మంచిది కాదు. ఈ ర్యాట్ అండ్ క్యాట్ గేమ్ బాగోలేదు. దయచేసి తక్షణమే క్యాన్సిల్ చేసిన నోటిఫికేషన్‌ను మాడిఫై చేసి, గురుకుల పాఠశాలలో ఉన్న ఖాళీలను కొత్తగా నోటిఫికేషన్ వేసి, టీచర్లను అపాయింట్ చేయండి. డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి, తక్షణమే రిక్రూట్ చేయండి.

ہو گیا صاحب۔ دو تین منٹ میں ختم کر دے رہا ہوں۔ ان بچوں کا age bar ہو جا رہا ہے۔ آپ خود یونیورسٹی میں پڑھ کر آئے۔

మా కంటే ఎక్కువ అనుభవం వారికి ఉంది. మా కామారెడ్డి జిల్లాలో ఉన్న ముదిరాజ్‌వాళ్లు చెబుతుంటారు. మా ఈటల రాజన్న ఉన్నాడు, మాకు న్యాయం జరుగుతది, మా మీద ఉన్న కేసులను కొట్టి వేయిస్తారని చెబుతుంటారు. నేను మొన్న రమేష్ అనే వ్యక్తిని అడిగితే.... అన్నా! 240 కేసులలో ఇంకా, 200 కేసులు ఉన్నాయని చెప్పడం జరిగింది. ఆ అబ్బాయి వారికి కూడా దగ్గర పిల్లవాడు. రేపు నేను ఎగ్జామ్ రాసిన తర్వాత ఉద్యోగం వచ్చినప్పుడు, పోలీస్ ఎంక్వైరీ జరిగితే నాకు ఉద్యోగం వస్తుందో, రాదో అని ఆ అబ్బాయి భయాందోళనలో ఉన్నాడు.

(అంతరాయం)

ఈరోజు విద్యార్థులు ఒక మీటింగ్ కూడా పెట్టడం లేదు. వారు ధర్నా చౌక్ పెడితే ప్రభుత్వం తీసేస్తున్నది. అలాగే 2014వ సంవత్సరం నుండి 2017వ సంవత్సరం వరకు చూసినట్లయితే వ్యవసాయ రంగంలో మనం మైనస్‌లో ఉన్నాం అధ్యక్షా. ఈ సంవత్సరంలో పంటలు మంచిగా పండటం జరిగింది. కానీ సోయా, మిర్చి, కందిపప్పులకు సరైన ధరలు లేవు.

5.00 సా. తెలంగాణ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటింది. గత ప్రభుత్వాల కాలంలో హాస్టల్స్‌కు సరఫరా చేసిన దొడ్డుబియ్యం, ముక్కి అన్నం, రాళ్ల అన్నం, పురుగుల అన్నం గురించి మాట్లాడకుండా, ఇప్పుడు మీరు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడండి.

ابھی تین سال ہو گئے ، باریک چاول چھوڑ کر آپ further development کے بارے میں کچھ suggestion دو۔ نیا تلنگانہ، سماجی تلنگانہ کیسے بنائیں گے؟ ہمارے یونیورسٹیز standard کیسے بنیں گے؟ ہمارے دواخانے کیسے standard بنیں گے، آپ اس کی طرف زیادہ توجہ دو، مگر ابھی باریک چاول۔۔۔

నేను అడిగిన ప్రశ్నలకు ఆర్థిక శాఖ మంత్రిగారు సమాధానాలు ఇవ్వాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: 2017-2018 సంవత్సరానికి బడ్జెట్ పై జరిగిన సాధారణ చర్చకు ఆర్థిక శాఖ మంత్రిగారిని రిప్లై ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

## 2. REPLY BY THE MINISTER FOR FINANCE TO THE GENERAL DISCUSSION ON BUDGEST FOR 2017-2018

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, 2017-2018 సంవత్సరానికి బడ్జెట్‌పై 17మంది గౌరవ సభ్యులు చర్చలో పాల్గొన్నారు. వారు సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, పురాణం సతీష్ కుమార్, కర్నె ప్రభాకర్, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, ఎన్. రామచంద్రరావు, సబావత్ రాములు నాయక్, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, టి. భానుప్రసాద రావు, నారదాసు లక్ష్మణ్‌రావు, వి. భూపాల్ రెడ్డి, ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్, ఫారుక్ హుస్సేన్, ఎం.ఎస్. ప్రభాకర్ రావు, డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, డి. రాజేశ్వర రావు, బోడకుంటి వెంకటేశ్వర్లు, మహమ్మద్ అలీ షబ్బీర్‌గార్లు వీరందరూ బడ్జెట్‌పై తమ తమ అభిప్రాయాలను, సూచనలను, సలహాలను తెలియజేసారు. వారందరికీ మా తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈసారి సన్న బియ్యం, దొడ్డుబియ్యం గురించి మాట్లాడను. కానీ బాధనిపించే విషయం ఏమిటంటే షబ్బీర్ అలీగారు మామూలుగానే మాట్లాడారు కానీ ప్రజలకు ఏమీ కావాలో, ఎలా చెబితే ప్రజలకు హత్తుకుంటుందో అలా చెప్పే ప్రయత్నం చేశారు. ప్రతీ మాటలో ప్రజలను నమ్మించే ప్రయత్నం, నిజమని చెప్పే ప్రయత్నం చేశారు. ప్రజలు చాలా తెలివిగలవారు. ఎవరు ఏం చేసారో అనుభవంలో ఉంటుంది కాబట్టి బెస్ట్ జడ్జీలు ప్రజలేనని మనవి చేస్తున్నాను. Judge by practices not by promises. ప్రామిస్ చేసిన వారు ఎవరో, సమస్యలను పరిష్కరించిన వారు ఎవరో ప్రజలకు తెలుసు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం 40 సంవత్సరాలు, తెలుగుదేశం ప్రభుత్వం 17సంవత్సరాలు పరిపాలించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇంకా మూడు సంవత్సరాలు కూడా పూర్తి కాలేదు. రాజకీయ నాయకుడిని నేను గొప్ప సోషల్ సైంటిస్ట్‌గా చూస్తాను. ప్రపంచవ్యాప్తంగా అనేక పరిణామాలు, మార్పులు చోటు చేసుకుంటున్న ఈ కాలంలో, అన్నీ దేశాలు, రాష్ట్రాలు అనేక సమస్యలతో సతమతమవుతున్న సందర్భంలో సోషల్ సైంటిస్ట్‌ల ఒరవడి మారకపోతే, వారి ఆలోచనలు, ఆచరణలలో తేడా రాకపోతే దేశాలకు, రాష్ట్రాలకు మరింత ప్రమాదం పొంచి ఉందనే విషయాన్ని మరచిపోవద్దని నేను చిన్న వాడినైనా తెలియజేస్తున్నాను. నిన్న మొన్నటివరకు భూతల స్వర్గమని భావించిన అమెరికా, బయటివారు వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారని ఆ దేశస్థులు ఆందోళన చేస్తున్న పరిస్థితి

వచ్చిందంటే ప్రపంచం ఎటువైపు వెళుతుందో అర్థం చేసుకోవాలి. దీనికి కారణం సోషల్ సైంటిస్ట్‌ల వైఫల్యమని తెలియజేస్తున్నాను.

If an Engineer fails బ్రిడ్జీ కూలిపోతుంది. If a Doctor fails ఒక మనిషి చనిపోవడం జరుగుతుంది. but when a social-scientist fails సొసైటీయే కుప్పకూలిపోయే ప్రమాదం ఉంటుందని బహిరంగ సభలలో నేను చెబుతూ ఉంటాను. ఈనాడు రాజకీయాలంటే అధికార పక్షం వారు అధికారాన్ని సపోర్టు చేసుకుంటారని, ప్రతిపక్షం వారు విమర్శించాలనేటువంటి సంకుచితమైన కోణంలో కాకుండా ప్రతిపక్షమైనా, అధికార పక్షమైనా, ఈ సమాజాన్ని బాగుచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఒక విశ్వాసాన్ని, భరోసాను ప్రజలకు కల్పించే విధంగా ఉండాలని, ఆ ఆలోచన గనుక పార్టీలకు రాకపోతే మరింత ప్రమాదం ఏర్పడుతుందని భావిస్తున్నాను. ఇప్పటికే ఈ సమాజంలో ఉన్న అనేక వర్గాల ప్రజలకు పాలకుల మీద విశ్వాసం సన్నగిల్లుతుంది. ఈ శాసనసభలు గానీ, ఈ వ్యవస్థలుగానీ ఉన్న వాళ్ల చుట్టమని, గరీబోళ్లకు అండగా ఉండదని, వారి బ్రతులను ఎవరూ మార్చరని, వారి జీవితాలలో వెలుగులు రావని ఒక అపనమ్మకాన్ని ఏర్పరచిన సందర్భంలో ప్రతిపక్షమైనా, అధికార పక్షమైనా, సభలు, వ్యవస్థలు, చట్టాలు, వారికోసమే ఉన్నాయన్న విశ్వాసాన్ని కల్పించే కనీస కర్తవ్యం భుజాల మీద వేసుకోవలసిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలకు, పక్షాలకు ఉందని నేను వినమ్రంగా తెలియజేస్తున్నాను.

మా ముఖ్యమంత్రిగారు, మేము అంతా నేర్చుకున్నది Optimistic philosophy. Pessimism గురించి ఎప్పుడూ ఆలోచన చేయము. win-win situationలో ఉండాలని కోరుకుంటాము. గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి మొదటి నుండి చెబుతూ వస్తున్నాము. మనది కొత్త రాష్ట్రం, విన్ విన్ ఛాన్సెస్‌లో ఉండాలని, Optimisticగా ఉండాలని, pessimistic గా ఉండవద్దు అని చెబుతూ వస్తున్నాను. తెలంగాణ గురించి ఎన్ని సార్లు ఉద్యమాలు చేసినా, కొట్లాడినా కూడా ఒక్కనాడు కూడా గెలిచినట్లుగా, ఆత్మగౌరవంతో జీవించినట్లు లేదు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడినప్పుడు మాత్రమే తెలంగాణ ఆత్మగౌరవం నిలబడిందని తెలియజేస్తున్నాను. గెలిచిన తెలంగాణ దేశ చిత్ర పటం మీద గొప్ప రాష్ట్రంగా అవతరించాలనే భావనను వ్యక్తం చేయడం జరిగింది.. మీరు కేవలం అంకెలు పట్టుకొని ఆర్గ్యుమెంట్ చేయకండి, ఆచరణలో మంచిగా ఉన్నామా, లేదా, దానిని మాత్రమే గీటురాయిగా తీసుకోమని చెబుతున్నాను. ఆనాడు మీరు మమ్మల్ని... మీకు చదువు వచ్చా, రాజకీయ అనుభవం ఉందా, తెలంగాణకు సముద్ర మార్గం ఉందా, తెలంగాణ వస్తే కరెంట్ వస్తుందా, తెలంగాణ వస్తే మీ ముఖాలకు పరిపాలించుకునే నైపుణ్యం ఉందా అనే మాటలు మాట్లాడారు.

కానీ మేము సన్న బియ్యం పంపిణీ చేయడం, రూ. 1000 పింఛన్లు ఇవ్వడం వంటి వాటిని విజయంగా భావించడం లేదు. విజయంగా భావిస్తున్నది తెలంగాణ మూడు సంవత్సరాల కాలంలో ఈ దేశ చిత్ర పటం మీద గొప్ప రాష్ట్రంగా అవతరించబోతున్నదని ప్రజలకు విశ్వాసం కలిగించడమే మనం సాధించిన గొప్ప విజయంగా భావించాలని, గౌరవసభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌గారికి విన్నవిస్తున్నాను. అవును, మేము లక్ష కోట్ల బడ్జెట్ పెట్టుకున్నాము. Optimistic గా పెట్టుకున్నాము. ఎప్పుడూ కూడా ప్రభుత్వ బడ్జెట్‌కి ప్రైవేటు బడ్జెట్‌కి తేడా ఉంటుందని, మీరు కూడా మంత్రిగా పనిచేశారు కాబట్టి ఆ విషయం మీకు కూడా తెలుసు. ప్రైవేటు బడ్జెట్‌లో నీ ఖజానాలో, బ్యాంకులో వంద రూపాయలు ఉంటే, దానిని బట్టి ప్రణాళిక వేసుకుంటావు. కానీ ప్రభుత్వం ఈ సంవత్సరం ఉన్న ఆదాయ, వ్యయాలను బట్టి, ఉన్న పరిస్థితులను బట్టి వచ్చే సంవత్సరంలో ఉండబోతున్న ఆదాయ, వ్యయాలను బట్టి అంచనాలు వేసుకోవడం తప్ప accurate గా బడ్జెట్ ఉండే ఆస్కారం లేదని చెబుతున్నాను. ఇది ఒక్క తెలంగాణ రాష్ట్రానికే కాదు, ఈ దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది.

2015—16వ సంవత్సరం బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు నేను శాసనసభలో, శాసన పరిషత్తులో పదే పదే లెక్కలు వల్లేవేసే ప్రయత్నం చేశారు. లెక్కలలో తేడాలు చూపిస్తున్నారు తప్ప, తెలంగాణ ప్రజానీకానికి ప్రభుత్వం మీద ఎట్లా విశ్వాసం కలిగి ఉంది అనే విషయాన్ని వారు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఎన్నిసార్లు ఎన్నికలు జరిగినా కూడా ప్రజలు తెలంగాణ రాష్ట్ర సమితికే పట్టం కట్టి, పాలించండి బిడ్డా! మీ వెనుక మేమున్నామనే ఆశీర్వాదం ఏదైతే ఉందో అది గీటురాయి కాదా! అని అడుగుతున్నాను.

ఏ సోషల్ సైంటిస్ట్ అయితే ప్రజల సమస్యలను అర్థం చేసుకుంటాడో, ఆ సమస్యలకు పరిష్కారం చూపవలసిన అవసరం కూడా ఉందని తెలియజేస్తున్నాను. ఈనాడు ఈ రాష్ట్రంలో 350 జీ.ఓ.లు ఇచ్చి, 350 నిర్ణయాలు ప్రకటించి అమలుచేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. కావాలంటే ఆ పుస్తకాన్ని మీకు పంపిస్తానని మనవి చేసుకుంటున్నాను.

(గౌరవ ఛైర్మన్‌గారికి ఆ పుస్తకాన్ని ఇవ్వడం జరిగింది.)

ఇందులో ఉన్న ఏ ఒక్క సమస్య పరిష్కారం కాకపోయినా దానికి సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

2004వ సంవత్సరంలో షబ్బీర్‌అలీగారు మంత్రిగా ఉన్నారు. నా సొంత అనుభవాన్ని చెబుతున్నాను. నేను ఎంఎల్‌ఏగా ఉన్నప్పుడు కరీంనగర్‌లో భారీవర్షాలు పడ్డాయి. ఆ సమయంలో ముగ్గురు మనుషులు కొట్టుకుపోయారు. అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారి దగ్గరకు వెళ్లి..... అయ్యా! ముగ్గురు మనుషులు కొట్టుకుపోయి చనిపోయారు. ఆ కుటుంబాలు రోడ్ల మీద పడే ప్రమాదం ఉంది. వారికి సాయం చేయమని అడిగితే, "ప్రొవిజన్ లేకపోయినా సరే, జీ.ఓ.లను దేవుడు రాయడు, అవసరాన్ని బట్టి సందర్భాన్ని బట్టి మారుతూ ఉంటాయి దీనికి జీ.ఓ. ఎందుకు, ఆర్డర్ ఎందుకని" ఆయన రూ.1.50 లక్షలను సాయం చేశారు. మా నియోజక వర్గంలో అంబాని అనే గ్రామంలో ముగ్గురు వ్యక్తులు మేకలను గుట్ట మీదకి తీసుకెళ్లినప్పుడు పిడుగు పడి చనిపోయారు. అప్పుడు జీవన్‌రెడ్డిగారు మా జిల్లా మంత్రిగా ఉన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు సాయం చేయమని వెళ్లి అడిగితే, వారు జీ.ఓ. లేదు, ప్రొవిజన్ లేదు అన్నారు. అదే సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారికి అప్పీలు చేశాను. అప్పుడు వారు ఒక్కొక్క కుటుంబానికి రూ.1.50లక్షలను సాయం చేయడం జరిగింది. ఇది నేను ఎందుకు చెబుతున్నానంటే ఆనాడు నేను బాధను అనుభవించాను. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఏ కుటుంబం కూడా నాకు దిక్కు లేదు అనుకోవద్దని, నీళ్లలో కొట్టుకుపోయినా, పిడుగులు పడి చనిపోయినా అటువంటి కుటుంబాలు రోడ్డున పడకూడదని, ఆ కుటుంబాలకు రూ.5.00లక్షలు ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

గతంలో చనిపోయిన రైతులకు రూ.1.50 లక్షలు మాత్రమే ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. కానీ మా ప్రభుత్వం వచ్చిన తరువాత అలాంటి కుటుంబాలు రోడ్డున పడకూడదని రూ. 6.00 లక్షలు ఇచ్చిన ప్రభుత్వం మా ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల వర్గాల వారికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 2014 వరకు ఎన్ని పాఠశాలలను అయితే వారు స్థాపించారో, అంతకంటే ఎక్కువగా రెండు వందల పాఠశాలలను స్థాపించిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది కాదా, అని గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్‌గారిని అడుగుతున్నాను. వారు డబ్బుల గురించి, లెక్కల గురించి అడుగుతున్నారు. వారు చాలా గొప్ప అనుభవజ్ఞులు. భవనాల నిర్మాణంలో కూలీలు చనిపోతే, వారి కుటుంబాల వారు సాయం చేయమని ఆ శవాన్ని వేసుకొని ధర్నాలు చేస్తూ ఉంటారు. అలాగే ఒక వ్యక్తి ఎలక్ట్రిక్ షాక్ కొట్టి చనిపోతే, ఆ కుటుంబాల వారు సాయం చేయమని ధర్నాలు చేస్తారు.

యాక్సిడెంట్ల కారణంతో చనిపోతే ఆ కుటుంబాల వారు పడే బాధ వర్ణనాతీతం. అలాంటి పరిస్థితులలో ఆ శవాన్ని వేసుకొని ధర్నాలు చేసే దిక్కుమాలిన పరిస్థితులు గత ప్రభుత్వాల హయాంలో ఉండేవి. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రూ. 6.00 లక్షల చొప్పున ఇవ్వాలని, జీ.ఓ. తెచ్చిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కాదా! అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి జీ.ఓ.ల కంటే, నిర్ణయాల కంటే కూడా మానవత్వం మీద, మానవీయ కోణం మీద, ప్రజల మీద విశ్వాసం ఉందని, మరీ ముఖ్యంగా అణగారిన వర్గాల మీద విశ్వాసం ఉందని తెలియజేస్తున్నాను. ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వాన్ని పట్టుకొని ఏం చేయడం లేదనడం భావ్యం కాదు.

నాకు ఈ లెక్కలు చెప్పడం ఇష్టం లేదు. కానీ చెబుతాను. 2015 — 16వ సంవత్సరంలో బడ్జెట్ అంచనాలలో 85 శాతం, 2016 — 17వ సంవత్సరంలో 86 శాతం ఖర్చు పెట్టబడింది. ఛత్తీస్‌ఘడ్ 79.7 శాతం, హర్యానా 78.43 శాతం, కేరళ 82.60 శాతం, పశ్చిమ బెంగాల్ 84.01 శాతం, మధ్యప్రదేశ్ 89.04 శాతం వరకు ఖర్చు పెట్టడం జరిగింది. ఏ రాష్ట్రమైనా సుమారు 85 శాతం ఖర్చు పెడుతుంది తప్ప, దానిని పట్టుకొని పదే పదే ప్రస్తావించాల్సిన అవసరం లేదు. మీరు ఎప్పుడు మాట్లాడాలంటే, పేదవారికి అన్యాయం జరిగినప్పుడు, ఈ చట్టం ఉన్న వారి చుట్టమైనప్పుడు, పేదవారికి వైద్యం, విద్య అందనప్పుడు, వారికి ఆర్థిక పరిపుష్టి కావాలన్నప్పుడు మాట్లాడే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇలాంటి లెక్కలను పట్టుకొని మాట్లాడితే ప్రజలు నమ్మరని తెలియజేస్తున్నాను.

**5.00 సా.** గతంలో ఎన్నడూ లేని విధంగా, యావత్తు తెలంగాణ, జాతికి జాతి, క్రికెట్ నాడు ఏ విధంగానైతే టి.వి.ల ముందు కూర్చుని వీక్షిస్తారో, అదే ఆసక్తితో, అంతే ఉత్కంఠతో తెలంగాణ బడ్జెట్‌ను చూశారు. ఇందులో మా బతుకుంది, మా బాధ ఉందనే భావనతో వారు ఈ బడ్జెటును విశ్వసిస్తున్నారు. కొందరు సభ్యులు కులాల గురించి వ్యంగ్యంగా మాట్లాడుతుంటే నాకు కొంచెం బాధ అనిపిస్తున్నది. పందుల గురించి తక్కువగా చేసి మాట్లాడారు. తప్పేంటి. అది నా ఆస్తి. అది నా వృత్తి. కులవృత్తులు తప్పుకాదు. ఈ సందర్భంగా మీకొక చిన్న ఉదాహరణ చెబుతాను.

Mr.B.V. Rao, a great personality. Who is he? మాదన్నపేటలో, పేదరికంలో పుట్టిన ఒక యాదవుల బిడ్డ. అగ్రికల్చర్

యూనివర్సిటీలో అతనొక అటెండర్. 1963-64 ప్రాంతంలో ఆ కాలేజీకి అమెరికన్స్ వచ్చారు. అతని కమిట్‌మెంట్ చూసి, ముగ్దులై, మీరు అమెరికాకు రండి, మా దగ్గర పౌల్ట్రీ పరిశ్రమ బాగుంది, మీకు మేము సాయం చేస్తామని చెబితే, ఆ అటెండర్ అక్కడికి వెళ్లాడు. అక్కడ అంతా నేర్చుకుని మన దేశానికి వచ్చాడు. ఈ రోజు మనదేశంలో పౌల్ట్రీ రంగ పితామహుడు అతనే.. శ్రీ B.V. Rao. నేను కూడా 1987లో కోళ్లఫారం పెట్టాను. మా వాళ్లు ఏమనుకున్నారంటే వీడు ఇంత చదువు చదివి, పెద్ద వ్యాపారం చేస్తాడనుకుంటే, లేదా పెద్ద ఉద్యోగం చేస్తాడనుకుంటే, ఈ మురికిలో పడ్డాడేంటి అనుకున్నారు. మా ఇంటికి వచ్చిన ఒక చుట్టపాయన ఆ ఈగలు చూసి, ఆ వాసన చూసి, ముక్కుమూసుకుని, నన్ను అవమానపరచి వెళ్లాడు. నేను చెప్పాను మీరు ముక్కుమూసుకుని రాకండి, నా బతుకు ఇదే, నా బతుకు ఈ కోడే అని. ఈ రోజు గౌరవ సభ్యులు పందులు నాలుగు అని చెప్పి, వ్యంగ్యంగా మాట్లాడుతూ ఉండొచ్చుగాక. కానీ, ఆ ఎరుకలాయనకు ఆ పందులే అన్నం పెడుతున్నాయనే విషయం గ్రహించవలసి ఉంది.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, నేను మీ ద్వారా మంత్రిగారికి చెప్పేది ఏమంటే నేను ఎక్కడా వ్యంగ్యంగా మాట్లాడలేదు. నేను చెప్పింది ఏమిటంటే పందుల పెంపకం గురించి ఈ రోజు అన్ని మున్సిపాలిటీలలో ban పెడుతున్నారు. అవి ఇళ్లముందు తిరుగుతుంటే ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఎరుకలవారు మంచి బతుకు బతికే విధంగా చూడమని చెప్పాను. పౌల్ట్రీ ఫార్మ్ తరహాలో పందుల ఫార్మ్ పెట్టించి, సొసైటీని ఏర్పాటు చేసి, వాళ్లను పెద్ద ఎత్తున ప్రోత్సహించమని చెప్పాను. మంత్రిగారు రెండు ఫెడరేషన్లు గురించి మాత్రమే చెప్పినారు తప్ప, మిగిలిన వాటి గురించి చెప్పలేదని అన్నాను. అర్హులైన వారికి సహాయం చేసి, ముందుకు తీసుకుపోతుంటే, I will appreciate the Government. వారికి సాయం చేయమని సలహా ఇచ్చాను.

శ్రీ ఈటల రాజేందర్ : షబ్బీర్ అలీ సాబ్, today is the era of genome. Today is the era of Science. తెలంగాణ ప్రభుత్వం అంత ఔట్‌డేటెడ్‌గా లేదు. తెలంగాణ ప్రభుత్వం ఆ టెక్నాలజీని అనుసంధానం చేసుకుని ముందుకు వెళుతుందే తప్ప, ఇంకా outdatedగా ఉంటుందా చెప్పండి? మేము అంత backward ఉన్నామా? మీరు ఎందుకలా అనుకుంటున్నారు. ఈ రోజు కులవృత్తులనగానే అపోహలు సృష్టిస్తున్నారు. కొంతమంది ఫేస్‌బుక్‌లో పెడుతున్నారు... మీరు బట్టలే ఉతకండి, మేము రాజ్యం ఏలుతాము.. మీరు కటింగే చేయండి, మేము రాజ్యమేలుతాము అని పెడుతున్నారు. మాకు పందులు, మీకు సీట్లు ఇదా మాట్లాడేది? అవమానం కాదా, బాధ కాదా? కాని నేను గర్వంగా చెబుతున్నా. ఒక వాసనలో, కోళ్లఫారం పెట్టిన నేను ఈ రోజు ఇక్కడిదాకా వచ్చి, ఫైనాన్స్ మినిస్టర్‌నయ్యాను. గతం నాకు గర్వకారణం. అది నాకు అన్నం పెట్టింది. 2014లో ఉద్యమం ముగిసింది. తెలంగాణ సాధించుకున్నాము. అప్పుడు మళ్లీ బతుకుతెరువు మొదలుపెట్టాము. ఉడిపి, మహారాష్ట్ర, పూనా.. అన్ని ప్రదేశాలు తిరిగాము. వ్యవసాయం, గొర్రెలు వీటి గురించే ఆలోచించేవాళ్లం. రాయలసీమలో ఒక రెడ్డిగారు కలిసారు. ఆయన ఒక ఆధునిక గొర్రెల ఫామ్ పెట్టాడు. మీ ఆదాయం ఎంత అని అడిగితే, ఈ సంవత్సరం రూ.78 లక్షలు వచ్చాయని చెప్పాడు. యాభై కోట్ల టర్నోవర్ ఉన్న వ్యవసాయదారులు కూడా ఈ రోజు ఉన్నారు. వెనకటిలాగా రోజులు లేవు. సమాజం గొప్పగా ఎదుగుతున్నది. దాన్ని మనం ఇంకా అడాప్ట్ చేసుకోవడం లేదు, ప్రజలకు అందించడం లేదు అని మనవి చేసుకుంటున్నాను. ఆ విషయంలో మనం వైఫల్యం చెందామని ఒప్పుకోకతప్పదు.

తెలంగాణ ప్రభుత్వం మూడు అంశాలను రూపొందించుకుని ముందుకు వెళుతున్నది. ఒకటి మానవ వనరులు. ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నది. అభివృద్ధికి విద్య మాత్రమే కీలకమైనది. అందుకొరకే ఎక్కువ సంఖ్యలో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నది. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఒక్కొక్క విద్యార్థిపైన లక్షరూపాయల కంటే తక్కువ ఖర్చు పెడుతున్నామా అని అడుగుతున్నాను. ఒక కూలి చేసుకునే తల్లి, మామూలు వ్యాపారం చేసుకునే ఒక తండ్రి తమ బిడ్డలను చదివించుకోవడానికి నలభై వేలు, యాభైవేల రూపాయల చొప్పున ఖర్చుపెడుతూ, క్రమంగా అప్పుల ఊబిలో కూరుకుపోయి, ఆ ఊబిలో నుండి బయటకు రాలేక, తల్లడిల్లిపోతుంటే, ఆ పరిస్థితి తెలుసుకున్న తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అటువంటి తల్లులు, అటువంటి తండ్రులను ఆదుకోవడానికి 200 రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు పూనుకుంది. బీసిల కొరకు 119 రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభించిన చరిత్ర ఇంతకుముందు ఎప్పుడైనా ఈ దేశంలో జరిగిందా చెప్పండి. జరిగితే నేను ముక్కు నేలకు రాస్తాను. తెలంగాణ ప్రభుత్వం డా. కొఠారి, డా. అంబేద్కర్‌ల మార్గాన్ని అనుసరిస్తుంది. డా. అబ్దుల్ కలాం, సావిత్రీబాయి పూలేలను ఆదర్శంగా తీసుకుంటుంది. మా అణగారిన ప్రజానీకానికి కావలసింది విద్య మాత్రమే. ఆ విద్య అందిన నాడు, ఆ విజ్ఞానం లభించిన నాడు అతను ఏదైనా సాధిస్తాడు. ఒక ఎమ్మెల్యే

కాగలుగుతాడు, ఒక పారిశ్రామికవేత్త కాగలుగుతాడు, సమాజంలో గౌరవంగా బతకగలుగుతాడు. అందుకనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య మీద ఎక్కువగా దృష్టిపెట్టింది. పేద పిల్లలకు రూపాయి ఖర్చు లేకుండా విద్యను అందించే ఎజెండా నిర్విరామంగా కొనసాగుతుందని ఈ సభా సాక్షిగా ప్రజలకు హామీ ఇస్తున్నాను.

ఇక రెండవ అంశం ఆకలిగా ఉన్నవాడికి అన్నం పెట్టడం. ఆ సమస్య కూడా తీర్చాము. శ్రమ పడకుండా, ప్లానింగు లేకుండా ఏదీ ఊరికే రాదు. అన్నం ఉడికిందా, లేదా అని తెలుసుకోవడానికి ఒక్క మెతుకు ముట్టుకుంటే చాలు. ఇందుకు ఉదాహరణ కరెంటు ఇచ్చిన విషయం. కరెంటు కోసం పారిశ్రామికవేత్తలు ఇందిరాపార్కు దగ్గర ధర్నాలు చేసిన చరిత్ర ఎప్పుడు, ఎవరి కాలంలో జరిగింది? తెలంగాణ వస్తే కరెంటు ఉండదు, చీకటి ఏర్పడుతుందని ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఛార్టులు వేసి, వివరించి చెప్పేవారు. విద్యుత్‌సౌధ దగ్గర ఆనాడు మేము ధర్నా చేసిన సందర్భం మీకు గుర్తులేదా? ఇద్దరు ఎమ్మెల్యేలు తలుపులు వేసుకుని, ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించిన విషయం మరిచిపోయారా? ఆనాడు సిఎండి అజయ్‌జైన్‌గారిని చేతులు జోడించి వేడుకున్నాను– మోటర్లు కాలిపోతున్నాయి, మాకు ఒక 500 మెగావాట్లు కేటాయించండని రిక్వెస్ట్ చేశాను. వారు అప్పుడు చెప్పిన మాట ఏమిటంటే NPDCL క్రింద రెవెన్యూ రాదు, రెవెన్యూ వచ్చేదే SPDCL క్రింద. కరెంటు ఇవ్వము అని చెప్పారు. షబ్బీర్ అలీగారు నేను ఒక విషయం అడుగుతున్నా. ఈ రోజు మోటర్లు కాలిపోతున్నాయా? ముక్కు నేలకు రాస్తా అలా ఎక్కడైనా జరుగుతుంటే. టెయిల్ ఎండ్ ప్రాంతాలకు కరెంటు రావడం లేదు, మోటర్లు కాలిపోతున్నాయని చెబితే, నేను ముక్కు నేలకు రాస్తాను. మేము అధికారంలోకి వచ్చిన తరువాత, ఆరునెలలు కాకముందే మీరు లొల్లిపెట్టి, ధర్నాలు చేసినప్పుడు, కెసిఆర్‌గారు చెప్పారు మూడేళ్ల కాలం పడుతుంది సమస్య పరిష్కారం కావాలంటే. మీరు అప్పటివరకు గొడవచెయ్యకండని. కాని మాకు అదృష్టం కలిసొచ్చి, ఆరు నెలల కాలంలోనే యావత్ తెలంగాణ రైతాంగానికి నాణ్యమైన, తొమ్మిదిగంటల కరెంటు సరఫరా చేయగలిగాము. పారిశ్రామిక రంగానికి నిరంతర కరెంటు.

గృహావసరాలకు 24 గంటల కరెంటు ఇచ్చిన చరిత్ర తెలంగాణ రాష్ట్రప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను. ఇంతకంటే ఏం కావాలి నిదర్శనం? ఇది పనిచేసే ప్రభుత్వమా, కాదా, ఆలోచించే ప్రభుత్వమా, కాదా, ప్లానింగ్ ఉన్న ప్రభుత్వమా, కాదా, కమిట్‌మెంట్ ఉన్న ప్రభుత్వమా, కాదా అని చెప్పడానికి ఈ ఒక్క కరెంటు విషయం చాలు. కాబట్టి మమ్మల్ని గుచ్చే ప్రయత్నం చెయ్యకండి. రెచ్చగొట్టే ప్రయత్నం చెయ్యకండి. కాబట్టి అనవసరంగా రాజకీయం చెయ్యకండి. అవసరమైన చోట ప్రశ్నించండి. ప్రజలు కూడా హర్షిస్తారు. మేము తప్పుచేసిననాడు ప్రజలు మీకు బ్రహ్మరథం పట్టే ప్రయత్నం చేస్తారు. అధికారం ఎన్నడూ శాశ్వతం కాదు. ఇందిరాగాంధీ లాంటి వారు ఓడిపోయిన చరిత్రను మనం చూశాము. ధర్మం శాశ్వతం, న్యాయం శాశ్వతం. పనిచేసి, ప్రజల హృదయాలను దోచుకుంటే ఏ పార్టీ అయినా శాశ్వతంగా ఉంటుంది తప్ప, వేరే రకంగా ఎవరూ శాశ్వతంగా ఉండరు. కాబట్టి దయచేసి పదేపదే లేనిపోని విమర్శలకు దిగవద్దని కోరుతున్నాను.

ఇక మూడవ అంశం గాంధీ మార్గం. మీరు తరచు ఆయన పేరు జపం చేస్తుంటారు. గాంధీగారు కలలుగన్న గ్రామ స్వరాజ్యం కావాలి. తెలంగాణలో అర్బనైజేషన్ ఎక్కువగా ఉందని కొందరు చంకలు గుద్దుకుంటున్నారు. అది progressive విషయం కాదు. నేను దీనిని తిరోగమనంగా భావిస్తున్నాను. ఎందుకివ్వాళ హైదరాబాద్‌లో జనాభా పెరుగుతున్నది, ఎందుకిన్ని ఫ్లై ఓవర్లు కట్టుకుంటున్నాము, ఎందుకు గంటలుగంటలు ట్రాఫిక్ జాంలు ఏర్పడుతున్నాయి? is it a positive migration? No. ఇది నెగెటివ్ అంశం. పొట్ట చేతబట్టుకుని, గ్రామీణ ప్రాంతాలనుండి ఉపాధిని వెదుక్కుంటూ వస్తున్నారు. రిక్షా తొక్కుకుందామనో, ఆటో నడుపుకుందామనో లేక ఏ బంగ్లాలోనో వాచ్‌మెన్‌గా పనిచెయ్యాలనో వస్తున్నారు తప్ప, పెద్దపెద్ద ఉద్యోగాల కోసం రావడం లేదు. ఆ మాత్రం భరోసా కూడా వారికి గ్రామాలలో దొరకడం లేదు.

ఈ రోజు మన రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చాలంటే, గాంధీగారు కలలుగన్న గ్రామ స్వరాజ్యం రాకుండా సాధ్యం కాదన్నదే మా భావన. ఈ రోజు చదువంటే ఉద్యోగమే అనుకుంటున్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో మేము 43,000 ఉద్యోగాలు ఇవ్వగలిగాము. ఇంకా ఇస్తే, గిస్తే ఇంకో 60,000 మందికి ఇవ్వొచ్చు. కాని చదువుకున్న వాళ్లు లక్షల మంది ఉన్నారు. ఈ రోజు అమెరికా రానివ్వడం లేదు. వీసాలు నిలిపివేసింది. దుబాయ్‌లో పనులు దొరకడం లేదు. గల్ఫ్ దేశాల్లో ఉపాధి లేదు. వెస్ట్రన్ కంట్రీస్‌లో అవకాశాలు లేవు. ఈ రోజు చదువుకున్న పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు లేవు. ప్రైవేటు రంగంలో కూడా వారికి అంతంత మాత్రంగానే అవకాశాలు ఉన్నాయి. మ్యాన్‌పవర్ తగ్గించాలని, సంస్థలను మూసివేయాలని, నియామకాలు నిలిపివేయాలనే ఆలోచిస్తున్నారు. ప్రజలకు ఉపాధి కల్పించాలని ఎవరూ అనుకోవడం లేదు. ఇంతకన్నా దురదృష్టం ఏముంది అధ్యక్షా? పెట్టుబడిదారులకు,

సంపన్నవర్గాలకు విస్తరణమీద, డబ్బు పెంచుకోవాలనే కాంక్ష తప్ప, నా దేశంలో చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలన్న కాన్సెప్ట్ మాయమైంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను పరిపుష్టం చేస్తూ, కులవృత్తులను modernisation చేసి, వారికి ప్రోత్సాహన్ని అందిస్తున్నది.

చెబితే మీరు ఆశ్చర్యపోతారు. హైదరాబాద్‌లో బట్టలు ఉతికే మోడర్న్ టెక్నాలజీ ఉంది. ఆరువందల బట్టలు వేస్తే, ఒకేసారి ఉతికివేసే మిషన్లు వచ్చాయి. ఇటువంటివి మొత్తం అరవై మిషన్లు ఉంటే, రెండు మాత్రమే రజకులకు ఉన్నాయి. యాభై ఎనిమిది మంది చౌదరీలు, రెడ్డీలు తమ చేతిలో పెట్టుకున్నారు. రైల్వే కాంట్రాక్టర్లు, కార్పొరేట్ ఆసుపత్రులు, రెసిడెన్షియల్ స్కూళ్లలో ఆ బట్టలన్నీ తీసుకుపోయేది రజకులు, మిషన్లలో బట్టలు శుభ్రమయినాక, లాభం పొందేది మాత్రం ఆ కాంట్రాక్టర్లు. సెలూన్ల విషయానికి వస్తే అమెరికా, జర్మనీ దేశాలలోనైనా కటింగులు, గడ్డాలు చేసుకోవలసిందే. నా కటింగు నేను చేసుకోగలనా? మానవజీవితం ఉన్నంతవరకు క్షురకుల అవసరం ఉంటుంది. అందుకే మేము వృత్తులను రెండు రకాలుగా విభజించుకున్నాము.

ఒకటేమో సర్వీస్ ఓరియంటెడ్ వృత్తులు. రెండవది Asset creating profession. సర్వీస్ ఓరియంటెడ్ వృత్తులలో నాయి బ్రాహ్మణుల వృత్తి కావచ్చు, రజక వృత్తి కావచ్చు. గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం, బర్రెల పెంపకంగాని వీటిన్నిటినీ Asset create చేసే వాటిగా గుర్తించి, వాటి గురించి మేము స్టడీ చేస్తున్నాము. మేము ఏదీ అనాలోచితంగా చేయడం లేదు. షబ్బీర్ అలీగారు అడుగుతున్నారు మీకు గడ్డి ఎక్కడినుంచి వస్తుంది, భూమి ఎక్కడనుంచి వస్తుందని. అంత ఆలోచించకుండా ఉన్నామా అధ్యక్షా? పౌల్ట్రీ ఫామ్‌లు ఈ రోజు ఏ విధంగానైతే ఫీడింగ్‌తో నడుస్తున్నాయో, కోళ్ల ఫాములు, మేకల ఫాములు కూడా ఆ విధంగా వచ్చాయి. ఆవులు, బర్రెలు, చేపలకు కూడా ఆ విధంగా ఫీడింగ్ ఉన్నది. రొయ్యలకు కూడా ఫీడింగ్ ఉంది. ఆవులు, బర్రెల కొరకు ఏసి ఫాములు ఉన్నాయి. ఆదాయం వచ్చినప్పుడు ఫామ్‌లు కూడా ఆ విధంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. మాంసం ధర పెరుగుతున్నది. మటన్ ధర తగ్గడం ఎప్పుడైనా చూశామా? పొట్టేలు మాంసం కొరకు లైన్ కడుతున్నారు.

ఈ రోజు తెలంగాణ రాష్ట్రానికి కొన్ని వందల లారీల్లో రాజస్థాన్ వంటి రాష్ట్రాల నుండి లక్షల గొర్రెలు రావడం మేము తెలుసుకుని, ఏ విధంగా నైతే కోళ్లఫారాలు పెట్టామో, అదే విధంగా మోడర్న్ గొర్రెల ఫారాలు పెట్టుకోవాలి, మేకల ఫారాలు, చేపల ఫారాలు పెట్టుకోవాలని అన్ని రకాలుగా సంవత్సర కాలంగా ఆలోచన చేసి, ఈ కుల వృత్తులకు ప్రోత్సాహన్ని కల్పిస్తున్నాము. నాయి బ్రాహ్మణులకు కావచ్చు, రజకులకు కావచ్చు, యాదవులకు కావచ్చు, ముదిరాజులు, గంగపుత్రులు ఎవరైనా కావచ్చు, పెద్ద ఎత్తున బడ్జెటులో నిధులు కేటాయించుకున్నాము. ఏ ఒక్క వర్గాన్ని ఉపేక్షించడం జరగలేదు. ఎల్ఓపిగారు చెప్పారు రెండే ఫెడరేషన్ల గురించి చెప్పారు, మిగిలిన వాటి గురించి ఏమిటని అడిగారు. అన్ని ఫెడరేషన్లూ ఉన్నాయి. రజక ఫెడరేషన్, సగర ఫెడరేషన్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్, విశ్వ బ్రాహ్మణుల ఫెడరేషన్, ఫిషర్‌మెన్ ఫెడరేషన్, మేదర ఫెడరేషన్, వడ్డెర ఫెడరేషన్, కుమ్మరి ఫెడరేషన్, భట్రాజుల ఫెడరేషన్, క్రిష్ణ బలిజ ఫెడరేషన్ అదే విధంగా వాల్మీకి బోయ ఫెడరేషన్, కల్లుగీత కార్మిక ఫెడరేషన్ ఇవన్నీ కూడా తప్పకుండా బడ్జెట్‌కేటాయింపుల్లో ఉన్నాయి. మీకెవరికీ ఎలాంటి అనుమానం అవసరం లేదని మనవి చేస్తున్నాను.

మీరు చేయవలసిన సాయం ఏమిటంటే, మీ అనుభవాన్ని మాకు అందించే ప్రయత్నం చేయండి. మీకు తెలుసో, తెలియదో కాని, మేము అన్ని కులాల వారిని పిలిచి, ఒక సంవత్సర కాలం పాటు చర్చలు జరిపాము. వారి అవసరాలు, సాధకబాధకాలు తెలుసుకుని, ఒకటే మాట వారితో చెప్పాము–ఏం చేస్తే మీకు ఉపయోగపడుతుంది. మాకు సూచన చెయ్యండి, తప్పకుండా మేము చేస్తామని చెప్పాము. ప్రతిపక్ష సభ్యులు అంటున్నారు.. నాలుగువేల కోట్ల రూపాయల గొర్రెలు ఇస్తామంటున్నారు, వెయ్యి కోట్ల రూపాయల చేపలు ఇస్తామంటున్నారు మీరు, రజక ఫెడరేషన్‌కు ఇంతిస్తామన్నారు, నాయి బ్రాహ్మణులకు ఇంతిస్తామన్నారు. నిధులు ఖర్చు కాకపోతే చివరికి అది కూడా అడుగుతారు. కానీ, మా ముఖ్యమంత్రిగారు చెబుతుంటారు.... వెయ్యి కిలోమీటర్ల ప్రయాణమైనా ఒక అడుగుతో మొదలవుతుందని. వందకు వంద శాతం చెప్పినట్లుగా మేము సాధించలేకపోవచ్చు. కాని పునాది మాత్రం వేసుకుంటాము. కాని రాబోయే కాలంలో ఇక్కడ ఎవరున్నా కాని ఈ వర్గాలకు సాయం చేయకుండా, ఈ వృత్తులను పట్టించుకోకుండా ఎవరూ ఉండలేరని మనవి చేస్తున్నాను.

**5.40 సా.** ఈ కులాలకు చాలా పెద్ద ఎత్తున ఇస్తున్నటువంటి సందర్భంలో మీరు కూడా అభినందించే ప్రయత్నం చేయాలి. షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ, ఆర్‌టియఫ్ సంగతేమిటన్నారు. బాజాప్తు ఈ బడ్జెటులో రూ.3100కోట్లు పెట్టాం, ఈ మూడు సంవత్సరాల కాలంలో ఇప్పటికే రూ.5వేల కోట్ల పైచిలుకు ఇచ్చాం. ఈ సంవత్సరానికి సంబంధించిన మొత్తం వచ్చే సంవత్సరం చెల్లించవలసి ఉంటుంది. ఫీజు రీయింబర్స్‌మెంటు సిస్టం వచ్చినప్పటి

నుంచి అదే పద్ధతి ఉంది కాబట్టి దానికి ఢోకా ఏమీ లేదు. కొంత ఇబ్బంది ఉంటుంది, కొత్త సంసారం, కొత్త పద్ధతి, అంతే గానీ ఇంటెన్షనల్‌గా ఇబ్బంది పెట్టాలనే కాన్సెప్ట్ లేదు. తప్పకుండా పే చేస్తాం.

ఎస్సీల డెవలప్‌మెంటుకి తక్కువ నిధులు కేటాయించారన్నారు, అది తప్పు. 2013 -14 సంవత్సరంలో సమైక్య రాష్ట్రంలో మొత్తం రూ.2042కోట్లు ఖర్చయితే, 2014-15లో మొత్తం అన్నీ కలిపి రూ.4225కోట్లు ఖర్చు చేశాం. ఎంత మార్పు వచ్చిందో చూడండి. తెలంగాణ వస్తే ఏమొస్తదంటే... మీ డబ్బులు మీకోసం ఖర్చు పెట్టుకునే అవకాశం వస్తుందని చెప్పడానికి ఇది సజీవ సాక్ష్యం. 2015-16లో రూ.6178కోట్లు ఎస్సీ డెవలప్‌మెంటు క్రింద ఖర్చయిందని తెలియజేస్తున్నాను.

ఎస్టీ డెవలప్‌మెంటు కోసం 2012-13లో రూ.1023కోట్లు, 2013-14లో, అది ఉద్యమాల టైము కాబట్టి రూ.2033కోట్లు ఖర్చు పెట్టారు. 2014-16లో రూ.4133కోట్లు ఖర్చు పెట్టాం. అంటే 400 టైమ్స్ పెరిగింది. ఏదో దాటవేస్తున్నామనే భావన లేదు.

మైనారిటీ వెల్ఫేర్‌కి రూ.2015-16లో రూ.556కోట్లు ఖర్చు పెట్టాం. 2014-15లో రూ.332కోట్లు ఖర్చు చేశాం. అంతకుముందు సమైక్య రాష్ట్రంలో 2013-14లో మాత్రం రూ.500కోట్లు ఖర్చు పెట్టారు. రూ.2012-13లో రూ.350కోట్లు ఖర్చు పెట్టారు. కేటాయింపులున్నాయా లేదా అనే విషయం ప్రక్కన పెడితే, 200 స్కూల్స్ ఈ సంవత్సరం ఓపెన్ అయితే ఈ బడ్జెటు సరిపోదు, మళ్లీ అడిషనల్ బడ్జెటు పెట్టే ఆస్కారం ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న సభలో చెప్పారు, రూ.1250కోట్లు మాత్రమే పెట్టారు, సరిపోదని అడిగితే, అవసరమైతే ఇంకొక రూ.200కోట్లు ఎక్కువ పెట్టి మైనారిటీలకు ఇబ్బంది కలగకుండా చూడాలనే పయత్నం చేస్తున్నాం.

ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనారిటీల కోసం ఓవర్‌సీస్ ఎడ్యుకేషన్ పథకాన్ని ప్రవేశపెట్టాం. మామూలు కూలీ చేసుకునే వ్యక్తి కొడుకు ఇంటెలిజెంట్ అయితే, ఉన్నత విద్య కోసం అమెరికాకో లేకపోతే బ్రిటన్‌కో పంపాలంటే ఆవ్యక్తికి సాధ్యమయ్యేది కాదు. కానీ నేడు ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ క్రింద ప్రతి విద్యార్థికి రూ.20లక్షలు ఇస్తున్నాం. పెట్టుకున్న టార్గెట్ ప్రకారం డబ్బులకు ఇబ్బంది లేకుండా వాళ్లందరికీ ఇస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

వికలాంగులు పెళ్లి చేసుకుంటే ప్రభుత్వపరంగా వారికిచ్చే మొత్తం రూ.50వేలు మాత్రమే ఉందన్నారు. కళ్యాణ లక్ష్మీ క్రింద ఏదైతే రూ.75116లు ఇచ్చే స్కీముందో, ఆ స్కీమును ఈ వికలాంగులకు కూడా వర్తింపజేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

పైన చెప్పిన వర్గాలకు మేము కొంత సపోర్టు చేస్తున్నాం, ఈ వికలాంగులకు సంబంధించి కొంత స్టడీ చేసి అవసరమైతే ఎక్స్‌టెండ్ చేసే ప్రయత్నం చేస్తాం.

అధ్యక్షా, షబ్బీర్ అలీ గారు యల్ఓపి గా మాట్లాడుతున్నారే కానీ అంతరాత్మ సాక్షిగా మాట్లాడడం లేదు. 99 అంశాల విషయాన్ని ఈసభలో మేము ఛాలెంజ్ చేసి చెప్పాం. వాటర్ గ్రిడ్ పూర్తి చేసి నీళ్లు ఇవ్వకపోతే ఓట్లు అడగమని చెప్పాం. నిజంగానే ఓట్లు అడగం. 2018 డిసెంబర్ కల్లా పూర్తి చేస్తామని చెప్పాం, కానీ 2018 జూన్ కల్లా మేము నీరు ఇవ్వకపోతే ఓట్లు అడగమని మళ్లీ కమిట్ అవుతున్నాం. షబ్బీర్ అలీగారూ, మీ నియోజకవర్గంలో కూడా జూన్ కల్లా నీళ్లు వస్తాయని తెలియజేస్తున్నాను.

డబుల్ బెడ్రూం పథకం విషయంలో మేము ఫెయిల్ అవుతామని మీరు కాచుకొని కూర్చున్నారు. ఫెయిల్ కాము, మేము జిద్దుగాళ్లం. నాట్ పాజిబుల్ అనేది మన డిక్షనరీలో ఉండకూడదని మా కెసిఆర్ గారు చెబుతారు. ఆయన చెప్పిన బాటలో నడిచే వాళ్లం మేము. మీ అంత పాలనా అనుభవం మాకు లేకుండొచ్చు, కానీ ఒకటి మాత్రం మాకుంది. ప్రజలకు ఏదైనా మాట ఇస్తే అది అమలు చేసే సెన్సిటివిటీ మాత్రం ఉంది. డబుల్ బెడ్రూం విషయం గురించి ముఖ్యమంత్రిగారు నిన్న సభలో చెప్పారు. నేను కూడా సభలో హామీ ఇస్తున్నాను. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రెండు లక్షల ఇళ్లు కట్టకపోతే ఓట్లు అడగమని చెబుతున్నాం. ఆ స్కీము సక్సెస్ కాదని మీరు ఎదురు చూస్తున్నారు. కానీ అవి కట్టించి ప్రజల ఆశీర్వాదం పొంది మీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేసే బాధ్యత తప్పకుండా తీసుకుంటామని విన్నవిస్తున్నాను.

మూడెకరాల భూమి గురించి మాట్లాడారు. భూమి అన్నది గ్రామంలో సోషల్ స్టేటస్‌కి సింబల్. అది ఆత్మ గౌరవానికి ప్రతీక. ఎకరం ఉంటే చాలు, నాకు ఎకరం భూమి ఉందని గొప్పగా చెప్పుకుంటారు. మేము ఎన్నికల టైములో గ్రామాలకు వెళుతుంటాం కదా, మేము ప్రాక్టికల్‌గా చూస్తుంటాం. ఒక పదెకరాల ఆసామి ఉంటే, ఆ ఆసామి మంచిగా కుర్చీలో కూర్చొని ఉంటాడు. బయటకి రాడు. అన్నా, ఆయన పెద్ద భూస్వామి, మనమే వెళ్లి ఓట్లు అడగాలని మావాళ్లు చెబితే, మేము చక్కగా లోపలికి వెళ్లి దండం పెట్టి ఓటు వేయమని అడుగుతాం. మంచిది బిడ్డా అంటాడు. బంజారాహిల్స్‌లో ఒక ఇళ్లుంటే అది రు.100కోట్ల విలువ చేస్తుంది. అదే గ్రామంలో పదెకరాలుంటే పది లక్షలు లేదా ఇరవై లక్షల విలువ చేస్తుంది. పది లక్షల విలువ చేసే భూమి ఉన్నా, బంజారాహిల్స్‌లో రూ.100కోట్ల విలువ చేసే ఇళ్లున్న ఆసామి కన్నా గొప్పగా ఫీల్

అవుతారు. అంటే భూమి అన్నది సోషల్ స్టేటస్‌కి సింబల్‌గా భావిస్తారు. ఈరోజు ఆభూములు గవర్నమెంటు దగ్గర లేవు. ఆ భూములు భూస్వాముల దగ్గర లేవు. పేదలు కష్టపడి, చెమటోడ్చి, రెండు మూడు ఎకరాలు సంపాదించుకున్నపుడు ఆ భూములను అంత ఈజీగా వాళ్ల అమ్మే పరిస్థితి లేదు. ఏనాడైనా మీ హయాములో ఒక కుటుంబానికి రూ.5లక్షల లబ్ది చేకూర్చిన చరిత్ర ఉన్నదా? ఉంటే నేను రాజీనామా చేస్తాను. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి, 2014లో మాకు అధికారం కట్టబెట్టేంత వరకు మీరు తెలంగాణలో ఎస్సీ డెవలప్‌మెంటు కోసం భూమి కొనుగోలుకు మీరు పెట్టిన ఖర్చు కేవలం రూ.76కోట్లు మాత్రమే. అదే తెలంగాణ ప్రభుత్వం ఈ మూడు సంవత్సరాల కాలంలో ఖర్చు పెట్టింది రూ.406కోట్లు. రూ.5లక్షలుకు ఒక ఎకరం అనుకున్నా, మూడెకరాలు కొనుగోలు చేస్తే రూ.15 లక్షల నుంచి రూ.20లక్షల వరకు ఒక కుటుంబానికి సాయం చేసిన చరిత్ర ఈదేశంలో ఎక్కడైనా ఉందా? అది ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే జరిగింది. ఇంత గొప్పగా కన్సర్న్‌తో పని చేస్తుంటే, ఇది చేయడం లేదు, అది చేయడం లేదని విమర్శిస్తున్నారు.

యావత్ తెలంగాణ ఒకటి అనుకుంటోంది. ఈ ప్రభుత్వం మాకోసం ఉంది, ఈ ప్రభుత్వం కమిట్‌మెంటుతో ఉంది, ఈ ప్రభుత్వం పేదలకు సాయం చేస్తుందనే భావనతో ఉంది కాబట్టి మాకు ఇబ్బంది లేదు. ఆనాడు ఉద్యమంలో కూడా మీరన్నారు, మీతో అయ్యేదేమిటి, పోయేదేమిటి, ఈ తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని మీరంటే – మేము పట్టు విడవకుండా ఉన్నాం కాబట్టే తెలంగాణ వచ్చింది. తర్వాత – పరిపాలించే అనుభవం టిఆర్‌యస్ పార్టీకి ఎక్కడుందన్నారు. ఈరోజు మాకు పరిపాలించే అనుభవం ఉండడమే కాదు, పదేళ్ల దాకా మీకు రాజకీయ భవిష్యత్తు లేకుండా మేము చేయగలమని ప్రజలు భావిస్తున్నారు. కాబట్టి నిర్మాణాత్మకంగా , కాంక్రీట్‌గా మంచి ప్రతిపక్ష పాత్ర పోషించే ప్రయత్నం చేయండి. కులాలను కాని, కుల వృత్తులను కానీ కించపరచకండి. ప్రజల మనోభావాలను దెబ్బతీయకండి. మంచిని గుర్తించండి, గౌరవించండి. మంచిగా అండగా ఉండండి, చెడును తప్పుకుండా చీల్చి చెండాడుమని కోరుతూ, ఈ బడ్జెటును ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, మహిళా గ్రూపుల పావలా వడ్డీకి సంబంధించి 2015-16 లో రూ.433కోట్లు, 2016-17లో రూ.452కోట్లు, మొత్తం దాదాపు రూ.1017కోట్లు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కట్టలేదు. మొత్తం 3.63లక్షల మహిళా గ్రూపులున్నాయి. ఆ గ్రూపులకు వడ్డీ మొత్తాన్ని కట్టనందుకు అదనంగా లోను కానీ రెన్యూవల్‌కానీ కావడం లేదు. కావున తక్షణమే ఈ ఫండ్స్ రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

ఇన్‌టైములో లోను కట్టిన వారికి 4శాతం రిబేటు వస్తుంది. నిజామాబాదు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకి రూ.94కోట్ల రిబేటు రాలేదు. తక్షణమే ఆ రిబేటు మొత్తాన్ని ఆ రైతులకు రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

మంత్రిగారు బడ్జెటు మీద మాట్లాడకుండా చాలా వరకు రాజకీయ ఉపన్యాసం చేశారు. పదేళ్లవరకు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాదన్నారు.

بلی کے خواب میں چھچھڑے ہی چھچھڑے۔ ویسا ہی آپ کے خواب میں ہے۔ آپ دیکھ لو، ہمیں کوئی اعتراض نہیں ہے۔

తెలంగాణ వచ్చింది, ఇది మన తెలంగాణ. విద్యార్థులు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీలు అందరూ కష్టపడి, కృషిచేసి, త్యాగాలు చేస్తేనే తెలంగాణ వచ్చింది. 545 మంది ఎంపీలలో మెజారిటీ ఎంపీలు ఒప్పుకుంటేనే తెలంగాణ వచ్చింది, అంతే కానీ ఇద్దరు ఎంపీలున్న పార్టీతో కాదనే విషయం మీకు కూడా తెలుసు. ఆంధ్రా పాలకులు అన్యాయం చేశారు కాబట్టే 1969లో కూడా ఉద్యమం జరిగింది, ఇప్పుడూ జరిగింది. కాబట్టి గత ప్రభుత్వం, గత ప్రభుత్వమని అనకండి. ఆ రెండు ఊత పదాలు మార్చండి. మీరొచ్చి 34 నెలలైంది, ఇక 24 నెలలు మాత్రమే మిగిలి ఉంది, 50శాతం అయిపోయింది. ఇప్పుడు ప్రజలు మీ పనితీరును మాత్రమే చూస్తారు, గతం గురించి చెప్పినా ప్రజలు నమ్మరు.

ہو گیا۔ ارے وہ ٹھیک ہے، وہ کئے یا نہیں، تم کیا کئے وہ بتاؤ۔

మీరు ఏమి చేస్తారో అది చెప్పండి. నేను అడిగిన క్లారిఫికేషన్స్‌కి రిప్లై ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ యన్.రామచంద్రరావు : అధ్యక్షా, మీద్వారా మంత్రిగారిని మూడు క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. ఒకటి – ప్రభుత్వోద్యోగులకు 43శాతం ఫిట్‌మెంటు ఇచ్చారు. కానీ పిఆర్‌సి బకాయిలు రాలేదని చాలా ఉద్యోగ సంఘాలు ఫిర్యాదు చేస్తున్నాయి. దాని విషయంలో ఎటువంటి రెఫరెన్స్ లేదు కాబట్టి ఆవిషయం గురించి చెప్పాలని కోరుతున్నాను.

రెండు – నల్సార్ యూనివర్శిటీకి ప్రతి సంవత్సరమూ స్టేటు గవర్నమెంటు నుంచి కొంత ఎమౌంటు ఇస్తున్నారు. రూ.10కోట్లు

ఇస్తామని గత సంవత్సరం ఒప్పుకున్నారు. ఈ సంవత్సరం రూ.5కోట్లు మాత్రమే ఇస్తామన్నారట. ప్రతి సంవత్సరమూ రాష్ట్రప్రభుత్వం నుంచి ఆ యూనివర్శిటీకి కొంత ఫైనాన్షియల్ సపోర్టు ఉంటుంది. అది ప్రతిష్ఠాత్మకమైన యూనివర్శిటీ, అందులో 20శాతం తెలంగాణ విద్యార్థులకు అడ్మిషన్స్ వస్తాయి. నేను గవర్నింగ్ బాడీలో మెంబర్‌ని. ఫైనాన్స్ సెక్రటరీ, లా సెక్రటరీతో మాట్లాడినపుడు రూ.10కోట్ల వరకు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇస్తామని గత సంవత్సరం ఒప్పుకోవడం జరిగింది. కాబట్టి ఆ విషయం గురించి చెప్పాలని కోరుతున్నాను.

మూడు – ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి ప్రాధాన్యతనిస్తూ గురుకుల పాఠశాలల్లో టీచర్ల పోస్టులను భర్తీ చేస్తున్నారు. యూనివర్సిటీలలో హైయర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి 75శాతం ఖాళీలున్నాయి. ఆ పోస్టులు భర్తీ చేస్తే న్యాక్ గుర్తింపుకి ఇబ్బంది ఉండదని అంటున్నారు. కాబట్టి హైయర్ ఎడ్యుకేషన్‌కి కూడా ప్రాధాన్యతనిచ్చి యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను.

SRI SYED AMINUL HASAN JAFRI (Local Bodies-Hyderabad) :

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): اس سال اقلیتوں کے بجٹ میں 1204 کروڑ allocate کیا گیا تھا، جس میں سے اب تک 1,037 کروڑ کے BROs and green channel سے جو release ہوئے ہیں، اس حساب سے Treasury Department کے پاس 257 کروڑ کے بلس اقلیتی بہبود کے pending ہیں۔ تو میں فینانس منسٹر صاحب سے یہ گزارش کرنا چاہوں گا کہ آپ جو BROs issue کر رہے ہیں اور green channel سے releases کر رہے ہیں، مگر actually اقلیتی بہبود کے جو pending bills ہیں، ان کو clear کیجئے۔ اس سے یہ ہوگا کہ RTF and MTF, fees reimbursement and Post Matric Scholarship کے جو بقایہ جات ہیں وہ اقلیتی طلباء کو دے دیے جا سکتے ہیں۔ اس کے ساتھ ساتھ bankable subsidy کے جو applications ہیں، ابھی تک وہ clear نہیں کیے گئے ہیں۔ اس کو clear کرنے کے لئے early action لینا چاہئے۔ 15 دن کے اندر آپ کا financial year ختم ہو رہا ہے۔ دوسری چیز، subsidy and scholarships سے ہٹ کر شادی مبارک کے بھی جو applications pending ہیں، جو approved ہو گئے ہیں، جس کو revenue authorities انکوائری کر کے clear کر دیے ہیں، MLAs کے through جس کا clearance and approval ہو گیا، آپ اس کا بھی disbursement کر دیجئے۔ تو fees reimbursement, subsidy and Shadi Mubarak کا جتنا بھی pending ہے، آپ ان 15 دنوں میں disbursement کروا دیجئے۔ شکریہ۔

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గౌరవనీయులు షబ్బీర్ అలీగారు చెప్పినట్లుగా మహిళా గ్రూపులకు సంబంధించిన పావలా వడ్డీ విషయం కొంత పెండింగుంది. అది చేయవలసిన అవసరం ఉంది. రైతులకు సంబంధించి కూడా పావలా వడ్డీ విషయం పెండింగులో ఉంది. తప్పకుండా పరిశీలన చేస్తాం.

గౌరవనీయులు రామచంద్రరావు గారు చెప్పింది వాస్తవం. దేశ వ్యాప్తంగా ఆనాడు ప్రభుత్వ పాలనా విశ్వవిద్యాలయాలకు గొప్ప గౌరవం ఉండేది. ఈరోజు ప్రైవేటు డీమ్డ్ విశ్వవిద్యాలయాలు వచ్చిన తర్వాత ఎందుకో వాటి గ్లామర్ తగ్గిపోయింది, ప్రాధాన్యత తగ్గిపోయింది, వాటిని పట్టించుకున్న పాపాన పోలేదు. ఒక్క తెలంగాణాయేకాదు, దేశవ్యాప్తంగా అలానే ఉంది. తెలంగాణ ప్రభుత్వం విద్యకి ప్రాధాన్యతను ఇస్తోంది కాబట్టి విశ్వవిద్యాలయాలలో కనీస సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. అందుకే ఈసారి బడ్జెటులో ఉస్మానియా యూనివర్సిటీకి రూ.200కోట్లు కేటాయించడం జరిగింది. శాతవాహన, కాకతీయ, తెలంగాణ విశ్వవిద్యాలయాలకు కూడా కొంత చేస్తున్నాం. విశ్వవిద్యాలయాలు చల్లగా ఉంటేనే, బాగుంటేనే మన భవిష్యత్తు బాగుంటుందనే భావన ఉంది కాబట్టి తప్పకుండా చేస్తాం. నల్సార్ యూనివర్సిటీకి మరొక రూ.5 కోట్లు కావాలని అడుగుతున్నారు, తప్పకుండా అరేంజ్ చేసే ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

کلیان لکشمی اور شادی مبارک کے بارے میں ہمارے بھائی صاحب نے جو بتایا تھا، pending تو نہیں ہے، میں سمجھتا ہوں کہ وہ green channel میں ہے۔ اگر کچھ pending ہے تو فوری disburse کریں گے۔ BRO دے۔ کچھ pending ہے تو وہ sort out کر کے دلائیں گے۔ اقلیتوں کا بجٹ تھوڑا بڑھانے کے لئے بھی بتایا گیا تھا۔ ضرور بڑھائیں گے، کیونکہ 201 residential schools کے لئے ضرور پیسہ ہونا پڑتا۔ یہ پیسہ کم پڑتا، ضرور دے دیں گے۔

శ్రీ సబావత్ రాములు నాయక్ (నామినేటెడ్) : సార్, అనేకసార్లు మంత్రివర్యుల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం జరిగింది. పరిశ్రమలు స్థాపించిన ఎస్టీలకు 2013 నుంచి ఇప్పటి వరకు సబ్సిడీ ఎమౌంటు ఇవ్వలేదు. పది రోజుల్లో అది రిలీజ్ చేస్తే బాగుంటుంది. వాళ్లకు ఇచ్చే 35, 40శాతం సబ్సిడీ ఆ బ్యాంకు వడ్డీలు కట్టడానికే సరిపోతోంది. ప్రతి సంవత్సరమూ బడ్జెట్ సందర్భంలో గుర్తు చేస్తున్నాం. పది రోజుల్లో ఆ సబ్సిడీ మొత్తాన్ని రిలీజ్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు : సార్, జిహెచ్‌యంసికి ఈ బడ్జెటులో రూ.1000కోట్లు కేటాయించారు, చాలా సంతోషం. బడ్జెటులో మాత్రం in addition to Rs.1000crores, మూసీ ప్రాజెక్టుకి రూ.300కోట్లు ఇస్తున్నామన్నారు. కానీ జిహెచ్‌యంసి సంబంధించిన డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ పరిశీలిస్తే – రూ.300కోట్లు

కూడా రూ.1000కోట్లలోనే ఉందని చూపిస్తున్నారు. దయచేసి క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

**6.00 సా.** శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రాములు నాయక్ గారు చెప్పిన దాంట్లో కొంత సత్యం ఉంది. ఇక్కడ జరుగుతున్న వాస్తవం ఏమిటంటే, వాహనాలన్నీ కూడా ఎస్సీ/ఎస్టీల పేరుమీద ఉంటున్నాయి, నడిచేదంతా కూడా పెద్ద, పెద్ద వారి చేతుల్లో నడుస్తున్నాయి. దానిమీద కొంత లోతుగా పరిశీలిస్తే ప్రభుత్వం ఏ, ఏ వర్గాలకైతే ఇంత పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందో ఆ డబ్బులంతా కూడా ఉన్నవాళ్లు కాజేసే దౌర్భాగ్య పరిస్థితి వస్తుందని తెలిసింది. అందుకనే, గౌరవ సభ్యులు శ్రీ రాములు నాయక్, సభ్యులు శ్రీ డి. రాజేశ్వర్ రావు లాంటి వారు దానిని అరికట్టేటువంటి మెకానిజాన్ని చేయాలని కోరుతున్నాను. ఇచ్చినటువంటి వాహనాలు దాదాపు 60, 70శాతం ఇతరుల చేతుల్లో ఉన్నట్లు తేలింది. అందుకని రాబోయే కాలంలో కూడా ఇతరుల చేతుల్లో ఉండకుండా చూడాల్సిన బాధ్యత వారిదే. ప్రస్తుతం విజ్ఞాపనలు వచ్చినటువంటి వాటికి తప్పకుండా నిధులు కేటాయించేందుకు బాధ్యత తీసుకుంటానని మీద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

Moosi River విషయంలో రూ.500కోట్లు, రోడ్ల విషయంలో రూ.500కోట్లు out of the Budget కొంత ప్రయత్నం చేస్తున్నాము. మొత్తం హైదరాబాద్‌లో ఫ్లై ఓవర్ల గురించి, మూసీని బాగు చేసుకోడానికి గానీ, రోడ్లు వేసుకోవడానికి గానీ రూ.5000కోట్లు out of the Budget కొరకు ఆలోచిస్తున్నాము. హైదరాబాద్ తప్పకుండా ఈసంవత్సరం కొంత బాగుపడే ఆస్కారం ఉందని చెప్పి తమరిద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : 24 మార్చి, 2017 శుక్రవారం ఉ.10.00గం.లకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేస్తున్నాను.

(The House, then adjourned at 6.02p.m. to meet again at 10.00 a.m. on Friday, the 24th March, 2017)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**